అనుదినం... జనస్వరం

www.navatelangana.com

సంపుటి : 10 సంచిక : 332


నవతెలంగాణ

ఆదివారం 01-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు + వేదిక (సోపతి) వెల : 8.00



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

అభివృద్ధిని అడ్డుకోవద్దు

రైతుల అభివృద్ధి పేటెంట్ కాంగ్రెస్‌దే

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- ఏడాదిలో రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మాదే
- వ్యవసాయ రంగానికి 54,280 కోట్లు ఖర్చు
- నాలుగో విడత కింద రూ 2,747 కోట్ల రుణమాఫీ చెక్కుల పంపిణీ
- ఎవరేం చేశారో..చర్చిద్దాం రండి : మోడీ, కేసీఆర్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- కొడంగల్‌లో పారిశ్రామిక వాడ నిర్మించి తీరుతా
- ఐదేండ్లలో రూ. లక్ష కోట్లతో పాలమూరు అభివృద్ధి
- సభావేదిక నుంచి వర్చువల్ ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రైతు పండుగ ఉత్సవాల ముగింపు సభలో ముఖ్యమంత్రి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"అభివృద్ధిని అడ్డుకోకండి. మాయమాటలు నమ్మి మోసపోకండి. పాలమూరు అభివృద్ధి కోసం, ఇక్కడి యువత కోసం కొడంగల్‌లో పారిశ్రామికవాడ నిర్మించాలనుకుంటే.. లగచర్ల చిచ్చుపెట్టి అమాయక లంబాడాలను జైల్లో పెట్టించిండ్రు... వారి కుట్రలకు అమాయక గిరిజనులు జైలుకు పోయిండ్రు... ఒక్క కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. మా పారిశ్రామికవాడ కోసం 1,300 ఎకరాలు ఉండొద్దా? ఆనాడు అధికారులపై దాడులు చేసి ఉంటే నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన రైతు పండుగ ముగింపు సభలో సీఎం విపక్షాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్‌కు ఈ వేదికగా సవాల్ విసురుతున్నా. 25 రోజుల్లో రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉందా?. మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం.. రాష్ట్ర అభివృద్ధిపై మాట్లాడదాం.. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది మా ప్రభుత్వం. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బీమా, వరి పంటకు రూ.500 బోనస్ ఇచ్చి రైతు ఇంట్లో పండుగ తెచ్చినం.. రైతు సంక్షేమం కాంగ్రెస్ 'పేటెంట్" అని సీఎం పేర్కొన్నారు. ఏడాది కాలంలో రూ.54,280 కోట్లను వ్యవసాయం కోసం ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. .నవంబర్ 30, 2023కు దేశ రాజకీయాల్లోనే ఓ గొప్ప ప్రాధాన్యత ఉందన్నారు. పోలింగ్ బూత్‌లలో కాంగ్రెస్‌కి ఓటు వేసి అండగా నిలబడి ఇవాళ్టికి సరిగ్గా ఏడాది పూర్తయిందన్నారు. రైతు బిడ్డగా కొండారెడ్డి నుంచి బయలుదేరి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఇక్కడికి వచ్చాను. మీ ...5లో

కృష్ణా, గోదావరి నీటి వాటాల్లో

రాజీ లేదు

సీఎం రేవంత్ స్పష్టీకరణ

ట్రిబ్యునల్‌లో పక్కాగా వాదనలు వినిపించాలి

సన్నద్ధం కావాలంటూ అధికారులకు ఆదేశం

వివరాలు 6లో

317 జీవో ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా

స్పౌజ్, పరస్పర, వైద్య కారణాలున్న వారికే అవకాశం

31 నాటికి కసరత్తు పూర్తి

ఉత్తర్వులు విడుదల

వివరాలు 3లో



సంక్షోభంలో పెట్టుబడిదారీ విధానం

అమెరికాలో సోషలిజం కావాలంటున్న యువత

కష్టజీవుల పక్షానే ఎర్రజెండా

ఎన్‌వీ భాస్కర్‌రావుకు ఆశయ బలమెక్కువ

ఆ స్ఫూర్తి నేటి తరానికి అవసరం :

ఎన్‌వీబీ పుస్తకావిష్కరణలో బీవీ రాఘవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దోపిడీ ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందనీ, అది కష్టజీవుల పక్షాన పోరాడుతూనే ఉంటుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం గ్రేటర్ హైదరాబాద్ సీటీ సెంట్రల్ కమిటీ 23వ మహాసభలో పాల్గొన్న ఆయన 'హైదరాబాద్ కార్మికోద్యమ దశ, దిశ మార్చిన కామ్రేడ్ ఎన్‌వీ భాస్కర్‌రావు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. వర్గ రహిత సమాజం కోసం పోరాడాలంటే.. అందుకు తగిన ఆశయ బలం ఉండాలనీ, ప్రజల మీద నమ్మకం, సోషలిజం పట్ల విశ్వాసం ఉన్నప్పుడే అలాంటి సమాజం కోసం ప్రజలను సమాయత్తం చేయగలమని వ్యాఖ్యానించారు. ఆ ఆశయ బలం ఎన్‌వీ భాస్కర్‌రావుకు మెండుగా ఉందన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తన లక్ష్యాన్ని వీడలేదని గుర్తు చేశారు. నేటి తరం ఆ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత పెరిగిందని తెలిపారు. పెట్టుబడిదారీ విధానానికి నూకలు చెల్లాయని చెప్పారు. అది తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి 5.4 శాతానికి పడిపోయిందన్నారు. అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేక పోతోందని చెప్పారు. వంద సంవత్సరాల కన్నా ఎక్కువగా పేదరికం చాలా దేశాల్లో ఉందన్నారు. ఆ పెట్టుబడి దారీ విధానం ఏ సమస్యనూ పరిష్కరించలేనప్పుడు అది ఎందుకు అనే సమస్య సహజంగా వస్తుంది కదా? అన్నారు. అమెరికాలో ఎక్కువ మంది యువకులు సోషలిజం వైపు చూస్తున్నట్టు సర్వేలు తెలుపుతున్నాయన్నారు. ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యతిరేకత పెరుగుతోందని వివరించారు. అందుకే దానికి ప్రత్యామ్నాయాన్ని వెతుక్కుంటున్నారని చెప్పారు. ఆ కోవలోనే శ్రీలంక పరిణామాలను ...3లో

టీజీపీఎస్సీ చైర్మెన్‌గా బుర్రా వెంకటేశం



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం

రేపు బాధ్యతల స్వీకరణ

నేడు ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం

వివరాలు 13లో

ఆక్రమణల్లో సంపన్నులే ఎక్కువ



ఏ ఒక్కరినీ వదలం

త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు :

అర్బన్ బయో డైవర్సిటీపై జాతీయ సదస్సులో కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్

వివరాలు 14లో



కేజ్రీవాల్‌పై ద్రవంతో దాడి

పాదయాత్రలో తెగించిన నిందితుడు

భద్రతా వైఫల్యమే

దాడి వెనుక బీజేపీ కుట్ర : ఆప్

వివరాలు 13లో



ఫెంగల్..పరేషాన్

పుదుచ్చేరి వద్ద తీరం తాకిన తుపాను

ఉత్తర చెన్నైలో భారీ వర్షాలు

శ్రీలంకలో 15 మంది మృతి

వివరాలు 5లో

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ హఠాన్మరణం

నేడు ప్రజల సందర్శనార్థం మఖ్దూంభవన్‌కు భౌతికకాయం



సాయంత్రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ గ్రామంలో అంత్యక్రియలు

రాజా, కూనంనేని, తమ్మినేని సహా పలువురి సంతాపం

వివరాలు 6లో

మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలి

- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్
- ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



హైదరాబాద్‌లో..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీల్లో ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలని కోరాయి. మహబూబ్‌నగర్, ఖమ్మం, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐడీఎస్‌వో, ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ ఆజాద్, పోడపంగి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వరుసగా 11 నెలల నుంచి ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగుచూస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే 930 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలయ్యారని అన్నారు. నలుగురు విద్యార్థులు చనిపోయారని వివరించారు. ఈ ఘటనల పట్ల ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవటం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ...5లో

నీటిపారుదల శాఖలో అవినీతి తిమింగలం

ఏఈఈ నిఖేష్‌కుమార్ అరెస్టు

జలసౌధ అప్రమత్తం..ఇంజినీర్లలో చర్చోపచర్చలు



(ఫైల్)

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర నీటిపారుదల శాఖలో ఓ అవినీతి తిమింగళం ఏసీబీకి చిక్కింది.ఏఈఈ నిఖేష్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు. అక్రమార్జన వివరాలు సేకరించాక..కోర్టులో హాజరుపర్చనున్నట్టు అధికారులు తెలిపారు. మరోవైపు హైదరాబాద్‌లోని జలసౌధ అప్రమత్తమైంది. ఉన్నతస్థాయి అధికారులు, ఇంజినీర్లు ఉన్న ఈ కార్యాలయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఒక సాధారణ ఏఈఈ స్థాయి అధికారి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పట్టుబడటంతో జలసౌధలో ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేష్‌కుమార్ నివాసంతోపాటు మరో 30 ప్రాంతాల్లో చేసిన సోదాల్లో బయటపడ్డ పలు విషయాలు ఆశ్చర్యం గొల్పుతున్నాయి. ఆరు నెలల క్రితం సదరు ఏఈఈ పట్టుబడ్డారు. విచారణలో అక్రమాలు ఒక్కొక్కటిగా బయట కొస్తున్నాయి. ఒక సాధారణ ఏఈఈకి కోట్లల్లో ఆస్తులు ఉండటం పట్ల ఏసీబీ అధికారులు సైతం నివ్వెరపోతున్నారు. ఏసీబీ చరిత్రలో ఇది తొలికేసుగా ప్రచారం జరుగుతున్నది. ఏఈఈ అక్రమాస్తుల మార్కెట్ విలువ దాదాపు రూ. 150 కోట్లకుపైగా ...13లో

సంభాల్‌లో బయటి వ్యక్తులపై నిషేధం

ఎస్పీ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు

మృతుల కుటుంబాలకు ఎస్పీ రూ.ఐదు లక్షల ఆర్థికసాయం



13లో..

రాజకీయాలకు స్వల్ప విరామం

ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా కోల్పోతారేమో : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

13లో..




తాకట్టుపెడుతున్న మురిపెం

బంగారం రుణాల్లో 50 శాతం పెరుగుదల

ఆదాయాల్లో తగ్గుదల ఎఫెక్ట్..!

13లో..






మహా సీఎం తేలకుండానే 5న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

అలకపాన్పుపై శిండే

హాజరు కానున్న ప్రధాని మోడీ

మహారాష్ట్ర సీఎం ఎవరో ఇప్పటికీ బీజేపీ అధిష్టానం తేల్చడం లేదు. ఫడ్నవీస్ సీఎం అవుతారా.. లేక మరొకరిని తీసుకువచ్చి సీఎం కుర్చీపై కూర్చోపెడతారా..అన్న ఉత్కంఠ నెలకొంది. మహాయుతికి మెజార్టీ వచ్చిన వారం రోజుల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవ తేదీని ప్రకటించారు. డిసెంబర్ 5న సాయంత్రం 5 గంటలకు ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్నారని తెలిపారు. అయితే సీఎం ఎవరన్నది మాత్రం ప్రస్తావించక పోవటం గమనార్హం.



ముంబయి :మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి చిక్కుముడులు వీడటం లేదు. ఇటీవల అమిత్ షా ఢిల్లీలో మహాయుతి నేతలతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్రలో మహాయుతి నేతల సమావేశం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. మరోవైపు, కొత్త ...13లో

డిసెంబర్ నాటికి ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలి

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- పీఆర్సీ నివేదికను తెప్పించుకుని ఫిట్‌మెంట్ ప్రకటించాలి
- రాజకీయ నాయకులు ఉద్యోగుల జోలికొస్తే ఖబడ్దార్ : టీజీవో అధ్యక్షులు శ్రీనివాసరావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. డిసెంబర్ నాటికి ఆర్థికేతర సమస్యలను, మార్చి వరకు ఆర్థిక అంశాలను పరిష్కరించాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లో టీజీవో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వాటిని విడుదల చేయాలని కోరారు. సీఎస్, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలుస్తామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈనెల ఐదు తర్వాత ఉద్యోగ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామంటూ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని విడుదల చేయాలని చెప్పారు. జనవరి వస్తే ఐదో డీఏలు పెండింగ్‌లో ఉంటాయన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. 317 జీవో బాధిత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. వికారాబాద్, నిర్మల్‌లో అధికారులపై జరిగిన దాడిని ఖండించారు. రాజకీయ నాయకులు ఉద్యోగుల జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. తమ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చొద్దని కోరారు. అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని అన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. పీఆర్సీ నివేదిను తెప్పించుకుని ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలన్నారు. ఈ కుబేర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వొద్దనీ, సలహాదారులుగా నియమించాలని సూచించారు. అలా చేస్తే పదోన్నతులు ఆగకుండా వస్తాయన్నారు. రెండు, మూడు జిల్లాల్లో కలెక్టర్లు ఉద్యోగులు, అధికారులను వేధింపులకు గురిచేస్తున్నారనీ, సెలవులు కూడా మంజూరు చేయడం లేదన్నారు. వారి తీరు మారకుంటే సీఎస్, సీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. వారు బ్రిటీష్ నుంచి వచ్చిన వైస్రాయ్‌లు కాదనీ, ఇది ప్రజాస్వామ్యమనీ, ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. తమ ఆత్మగౌరవం దెబ్బతింటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. టీజీవో ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు రైతు రుణమాఫీని వర్తింపజేయాలనీ, రైతు భరోసా ఇవ్వాలని కోరారు. డీపీసీని నిర్వహించి ఎప్పటికప్పుడు పదోన్నతులు ఇవ్వాలని సూచించారు. అధికారులపై దాడులు చేస్తే ఉద్యోగుల తడాఖా చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ బీ శ్యామ్, కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దీపారెడ్డి, ఉపాధ్యక్షులు జగన్‌మోహన్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణగౌడ్, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

33 జిల్లా ఆస్పత్రుల్లో ట్రాన్స్ క్లినిక్‌లు

రేపు వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క

- ట్రాన్స్‌జెండర్లకు అందుబాటులోకి ఔట్‌పేషెంట్, డయాగ్నస్టిక్ సేవలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 33 జిల్లా కేంద్రాల్లోని ఆస్పత్రుల్లో ట్రాన్స్ క్లినిక్‌ల ఏర్పాటు పూర్తయింది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆ క్లినిక్‌లు నడువనున్నాయి. వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఈ నెల రెండో తేదీన వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నారు. అప్పటి నుంచి జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్ ఔట్‌పేషెంట్లకు వైద్యసేవలు, డయాగ్నస్టిక్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. సాధారణంగా ట్రాన్స్‌జెండర్లు అంటేనే సమాజంలో ఒక వివక్ష, చిన్న చూపు ఉన్నది. సాధారణ పౌరుల మాదిరిగా ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందలేని పరిస్థితి. వారు తమ ఆస్పత్రులకు వస్తే సాధారణ రోగులు రారనే భయంతో కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలు చికిత్సకు నిరాకరిస్తున్న పరిస్థితి కూడా ఉంది. వివక్ష, చిన్నచూపు కారణంగా జనరల్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోవడానికి కూడా ట్రాన్స్‌జెండర్లు వెనకాడుతున్నారు. వారు వైద్యం విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ట్రాన్స్‌జెండర్ల సంఘాల, పలు ఎన్జీఓ సంస్థలకు చెందిన వారు ప్రత్యేకంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నది. అందులో భాగంగానే 33 జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ క్లినిక్‌ను ఏర్పాటు చేయించింది. తమకు ప్రత్యేక వైద్య క్లినిక్‌లు ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి సీతక్కకు, సీఎం రేవంత్‌రెడ్డికి ట్రాన్స్‌జెండర్లు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

సీఎంతో రాయబారుల భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డితో ఆస్ట్రియా, తుర్కియే దేశాల రాయబారులు మర్యాదపూర్వకంగా వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆస్ట్రియా రాయబారి కేథరినా వేజర్ తమ భారతదేశంతో తమ దేశానికి ఉన్న సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేసుకున్నారు. తుర్కియే రాయబారి ఫిరాట్ సునెల్ సీఎంతో భేటీ సందర్భంగా తమ దేశానికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఫార్మసిస్ట్ పరీక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. మొత్తం 732 ఫార్మసిస్ట్ పోస్టులకు, 27,101 మంది దరఖాస్తు చేసుకున్నారనీ, శనివారం జరిగిన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)కు 24,578 మంది హాజరయ్యారని తెలిపారు.

రైళ్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైళ్లలో పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే శనివారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లలో పరిశుభ్రమైన బెడ్ రోల్స్‌ను సరఫరా చేస్తున్నామనీ, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. తమ జోన్ పరిధిలో నిత్యం 116 రైళ్లలోని అన్ని ఏసీ కోచ్‌లలో శుభ్రమైన బెడ్‌రోల్స్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. రోజూ 38వేల ఉన్ని దుప్పట్లు, 1.52 లక్షల బెడ్‌రోల్స్‌ను ప్రయాణీకులకు అందిస్తున్నామని తెలిపారు. వీటన్నింటినీ పూర్తి యాంత్రిక లాండ్రీల ద్వారా శుభ్రం చేస్తున్నామని వివరించారు.

పండగ కాదు...దండగ

- సీఎంపై మాజీమంత్రి టీ హరీశ్‌రావు విమర్శలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహబూబ్‌నగర్ రైతుపండుగలో సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు ఎంత మొత్తుకున్నా దండుగే అయ్యిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆడంబరంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఉసూరుమనిపించిందన్నారు. ఏడాది పూర్తయినా ఇప్పటికీ రైతులందరికీ రుణమాఫీ, వానాకాలంతో పాటు యాసంగికి ఇచ్చే రైతు భరోసా మొత్తం కలిపి ఎకరాకు రూ.15వేలు ప్రకటిస్తారనుకుంటే మొండి చెయ్యి చూపారని విమర్శించారు. కౌలు రైతులు, ఉపాధి కూలీలకు ఇచ్చిన హామీలకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం రైతుల పట్ల ప్రేమ కంటే, గిరిజనుల నుంచి భూసేకరణ చేయడంలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే ఎక్కువగా కనిపించిందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా 2014కు ముందు ఉన్న ప్రాజెక్టులు, ఆ తర్వాత పెరిగిన ఆయకట్టు వివరాలను ఆ ప్రకటనలో వివరించారు.

సీఎం రేవంత్‌పై పింక్ మీడియా దుష్ప్రచారం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మేడిపల్లి సత్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పింక్ మీడియా, బీఆర్‌ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. గురుకులాలపై ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పెద్ద కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో వేర్వేరుగా వారు విలేకర్లతో మాట్లాడారు. గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు ఆయన నియమించుకున్న తన మనుషులతో ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల విషయంలో ప్రవీణ్‌కుమార్ నీచమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మంచి భోజనం అందిస్తుంటే, బీఆర్‌ఎస్ నేతలు ఓర్వలేక ఫుడ్ పాయిజన్ అంటూ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో ఎంత దుష్ప్రచారం చేసినా ఎప్పటికైనా ప్రజలకు నిజాలు తెలుస్తుందన్నారు. పదేండ్లపాటు బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి కనీసం డైట్‌ఛార్జీలు పెంచలేదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా బీఆర్‌ఎస్ నేతలకు జ్ఞానోదయం కలగడం లేదన్నారు.

సింగరేణి సోషల్ మీడియా క్యూ-ఆర్ కోడ్‌ల విడుదల



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అరచేతిలోని మొబైల్‌లో తెలుసుకొనేందుకు క్యూఆర్ కోడ్‌లను ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం శనివారంనాడిక్కడి సింగరేణి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా తమ సంస్థలోని ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), లింక్డ్ఇన్‌ల ద్వారా సంస్థ సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే ఉద్యోగులకు అవసరమైన సమాచారం కూడా దీనిద్వారా లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పీఅండ్‌పీ (పర్సనల్) జీ వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జీఎమ్ (సీడీఎన్) ఎస్‌డీ సుభానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవ వేడుకలను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా చేస్తామని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం చెప్పారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి శనివారంనాడాయ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జనరల్ మేనేజర్లు ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడారు. డిసెంబర్ 4వ తేదీ పెద్దపల్లిలో జరిగే సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా 593 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలని అక్కడి అధికారుల్ని ఆదేశించారు.

బీజేపీ, బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

ఆదివాసీ సమావేశంలో మహేష్‌కుమార్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిపై బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్కారు ఎన్ని మంచి పనులు చేసినా బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ కుటుంబంతోసహా బీజేపీ నాయకులు ఇష్టమెచ్చినట్టు దోచుకుని రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఇందిరాభవన్‌లో ఎస్టీ విభాగం చైర్మెన్ బెల్లయ్యనాయక్ అధ్యక్షతన జరిగిన ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కోరారు. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. అన్ని రకాల పదవుల్లో నాయకులకు అవకాశం ఇస్తామని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రిని చేసేందుకు మనందరం కృషి చేయాలని కోరారు. కష్టపడ్డ వారికి తప్పకుండా పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కింది స్థాయి నాయకుల కష్టంతోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తెలిపారు. రాబోయే అన్ని రకాల పదవుల్లో నాయకులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. బీఆర్‌ఎస్ నాయకుల ఇష్టమున్నట్టు దోచుకున్నారని ఆరోపించారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నాగార్జున సాగర్ లో వారం రోజుల పాటు ఆదివాసీ క్యాంపు.ఆదివాసీ అంశాలపై లోతుగా చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు నాగార్జున సాగర్ లో వారం రోజుల పాటు క్యాంపు నిర్వహించనున్నామని ఏఐసీసీ జాతీయ నాయకులు కొప్పుల రాజు తెలిపారు. రోజుకు 7,8 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. నాగార్జునసాగర్‌లో వారంరోజులపాటు ఆదివాసీ క్యాంపు ఏర్పాటు చేసి వారి అంశాలపై లోతుగా చర్చిస్తామని ఏఐసీసీ నేత కొప్పుల రాజు తెలిపారు. ఆదివాసీ క్యాంపులో రోజుకు 7, 8 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు.

కొండను తవ్విన మంత్రివర్గ ఉపసంఘం

317 జీవోకు అనుగుణమైన బదిలీలకే అనుమతి

- జీవోను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలి : టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవోలోని నిబంధనలకు అనుగుణంగా ఉన్న భార్యాభర్తలు, ప్రాధాన్యత కేటగిరీలు, పరస్పర బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో నెంబర్లు 243, 244, 245 జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) అసంతృప్తి వ్యక్తంచేసింది. మంత్రివర్గ ఉపసంఘం కొండను తవ్వి ఎలుకను పట్టిందని విమర్శించింది. ఈ మాత్రానికి ఇంత జాప్యం ఎందుకని ప్రశ్నించింది. 317 జీవో బాధితులందరికీ న్యాయం చేయాలనీ, ఆ జీవోను సవరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 317 జీవోలోని అసంబద్ధమైన నిబంధనల కారణంగా పలువురికి నష్టం వాటిల్లిందనీ, వాటిని సవరించి వారికి న్యాయం చేయాలంటూ గత మూడేండ్లుగా పోరాడుతున్నామని తెలిపారు. బాధితులందరికీ న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. దీంతో బాధిత ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు. ఆర్నెళ్లపాటు శోధించి సాధించింది ఏమిటంటే గత ప్రభుత్వం చేసిన పనిని ఆమోదించటం మినహా ఏమీ చేయలేకపోయిందని విమర్శించారు. దంపతుల బదిలీలు గత ప్రభుత్వంలో 19 జిల్లాల్లో పూర్తికాగా, 13 జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్ స్థాయి వరకు బదిలీలు నిర్వహించారని గుర్తు చేశారు. మిగిలిన వారికి బదిలీలు చేయాల్సి ఉండగా అవకాశం ఉన్నమేరకే చేయాలనీ, ఫోకల్‌కే చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారని తెలిపారు. అంటే రివర్స్ స్పౌజ్ చేయమని సూచించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల స్పౌజ్‌ల గురించి మాట్లాడలేదని తెలిపారు. ప్రాధాన్యతా కేటగిరీలో కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన వితంతువులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని జీవోలో ఉన్న అంశాన్నే ప్రస్తావించారని పేర్కొన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకోలేదని వివరించారు.

పరస్పర బదిలీల్లో ఒకరు తప్పనిసరిగా 317 జీవో ద్వారా ప్రభావితమై ఉండాలనే నిబంధనను, స్థానికత మారితే సీనియార్టీ కోల్పోయే నిబంధనను యదాతథంగా ఉంచారని తెలిపారు. స్థానికత కోల్పోయిన వారి విషయం ప్రస్తావనే లేదని విమర్శించారు. వారికి తగిన న్యాయం చేయటానికి ఏం చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. గత పది నెలలుగా ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ జీవోలను చూసిన తర్వాత నిరాశ, నిస్పృహకు లోనవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పునరాలోచన చేసి 317 జీవో బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

జార్ఖండ్ విజయానికి మార్గదర్శి భట్టి

- డిప్యూటీ సీఎంకు కాంగ్రెస్ శ్రేణుల భారీ స్వాగతం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇటీవల జార్ఖండ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం నమ్మకాన్ని నిలబెడుతూ...అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఇండియా కూటమి ఘన విజయానికి బలమైన పునాదులేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పార్టీ శ్రేణులు సంబరోత్సాహాలతో స్వాగతం పలికారు. జార్ఖండ్‌లో కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేశాక ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. శనివారం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మెన్ పోడెం వీరయ్య, కార్పొరేషన్ చైర్మెన్లు నాయుడు సత్యనారాయణ, రాయల నాగేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, వివిధ జిల్లాల, మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆశాలకు లెప్రసీ, పల్స్‌పోలియో పెండింగ్ డబ్బులివ్వాలి

- ఆ తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలి : వైద్యారోగ్య శాఖ కమిషనర్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆశాలకు లెప్రసీ సర్వే పల్స్‌పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలనీ, ఆ తర్వాతనే వారితో కొత్త సర్వేలు చేయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, కార్యనిర్వాహక అధ్యక్షులు కాసు మాధవి, కోశాధికారి పి.గంగమణి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఈ మేరకు వైద్యారోగ్య కమిషనర్‌కు వారు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఆశాలు 2023, 2024లో లెప్రసీ సర్వే, 2024లో పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారనీ, వాటికి సంబంధించి ఇప్పటివరకూ డబ్బులు ఇవ్వలేదని వాపోయారు. రాష్ట్ర కేంద్రంలోని అధికారులేమో సర్వేల డబ్బులు విడుదల చేశామని చెబుతున్నారనీ, ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు చెల్లించినట్టు కాదనీ, ఇంకా రాలేదని జిల్లా అధికారులు చెబుతున్నారని చెప్పారు. అంతిమంగా రాష్ట్ర, జిల్లా అధికారుల మధ్య ఆశాలు నలిగిపోతున్నారని వాపోయారు. పాత సర్వేలు, పల్స్‌పోలియో డబ్బులే ఇవ్వలేదుగానీ కొత్తగా మళ్లీ లెప్రసీ సర్వే చేయాలని ఆశాలపై ఒత్తిడి చేయడమేంటి? వారికి ట్రైనింగ్ ఇవ్వడమేంటి? అని ప్రశ్నించారు.





పడి లేచే కెరటం.. ఎర్రజెండా

భావి ప్రపంచానికి కమ్యూనిస్టులే దిక్సూచి

ఓటింగ్ శాతం తగ్గినా రెచ్చగొడుతున్న బీజేపీ

- మనుధర్మం పేరుతో కులధర్మాన్ని తీసుకురావాలనే కుట్ర
- ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలి
- ప్రజాస్వామ్యమంటూనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న రాష్ట్ర సర్కారు
- డెమోక్రసీ గురించి బీఆర్ఎస్ గగ్గోలు విడ్డూరం : గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ 23వ మహాసభల్లో తమ్మినేని





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పడి లేచిన కెరటంలా ఎర్రజెండా రెపరెపలాడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లో సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ 23వ మహాసభల్లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ముందుగా సీపీఐ(ఎం) నగర సీనియర్ నాయకులు చంద్రశేఖర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీతారాం ఏచూరి, టీఎస్‌వీ రమణ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళ్లర్పించారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచం కమ్యూనిస్టుల వైపు చూస్తోందన్నారు. భావి ప్రపంచానికి ఎర్రజెండానే దిక్సూచి అని చెప్పారు. కమ్యూనిస్టులకు భవిష్యత్ ఉందా? అని కొందరు ప్రశ్నిస్తున్నారనీ, కానీ.. కమ్యూనిస్టులు లేకుండా ప్రపంచానికి భవిష్యత్ ఉందా? అనే పరిస్థితి వచ్చిందన్నారు. ఒక నాడు అమెరికా చుట్టూ తిరిగిన దేశాలు ఈ రోజు చైనా వైపు చేరుతున్నాయని గుర్తు చేశారు. చైనా బలీయమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని తెలిపారు. ప్రపంచం అంతా ఒక వైపు పోతుంటే..మన దేశంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అనాగరిక సంస్కృతిలో నెట్టేయటానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు మూడోసారి మోడీ అధికారంలోకి వచ్చారని చెప్పారు. అయినా తన మతోన్మాద విధానాలను మరింత దూకుడుగా, పదునుగా అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. దాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని పదేండ్ల కిందట దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కారు ఇన్నేండ్లలో 20లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేక పోయిందని విమర్శించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని చెప్పి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. సమ్మె చేసే కనీస హక్కును కాలరాస్తూ కార్మిక హక్కులన్నింటినీ తొలగించి నాలుగు లేబర్ కోడ్లుగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. రాజ్యాంగంలోని ముఖ్యమైన చట్టాలను మారుస్తూ హిందూత్వ రాజ్యాంగాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు కుట్రలు పన్నుతున్నదని తెలిపారు. బీజేపీ చెబుతున్నట్టుగా సనాతన ధర్మమంటే..కుల వివక్షను పెంచి పోషించటమేనన్నారు. కుల ధర్మాన్ని ఆ పార్టీ కోరుకుంటున్నదని దుయ్యబట్టారు..

ప్రజాపాలన అంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని తమ్మినేని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్ల కూల్చివేత మొదలుకుని మూసీ, గ్రూప్స్ 1, దామగుండం, లగచర్ల ఇత్యాది ప్రజావ్యతిరేక చర్యలకు రేవంత్ సర్కార్ పూనుకున్నదని విమర్శించారు. ఇది సరికాదని ప్రశ్నించిన ప్రజాసంఘాలు, వామపక్షాలను నిర్బంధించటం ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. పాలక పక్షం, ప్రతిపక్షం ప్రజలు హర్షించని రీతిలో బూతులతో విమర్శించుకుంటున్నాయని చెప్పారు. తద్వారా ప్రజల అసలు సమస్యలు పక్కదారి పట్టించేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారని విమర్శించారు.

ప్రజలను వంచించటంలో రెండూ ఒకే తాను ముక్కలేనని అన్నారు. మల్లన్న సాగర్ భూ సేకరణ సమయంలో పార్టీ ఆందోళనను కేసీఆర్ అసెంబ్లీలో ఎద్దేవా చేస్తూ మాట్లాడారనీ, ఇప్పుడు రేవంత్ కూడా లగచర్ల ఘటన విషయంలోనూ క్షేత్ర స్థాయి పరిశీలనకు పోకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనను అందిస్తానంటూ చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మొన్నటి వరకు అప్రజాస్వామికంగా వ్యవహరించిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి గగ్గోలు పెడుతున్నదని ఎద్దేవా చేశారు.

మహాసభలకు కె నాగలక్ష్మి, ఎం దశరథ్, ఎం వెంకటేశ్ అధ్యక్షవర్గంగా వ్యవహరించగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పి ప్రభాకర్, డీజీ నర్సింహారావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఎన్‌వీ భాస్కర్‌రావు కుమార్తెలు శ్యామల, నిర్మల, ప్రమీల, డాక్టర్ రఘు రామయ్య, ఉపాధ్యాయ సీనియర్ నాయకులు నరహరి, సీపీఐ(ఎం) నగర మాజీ కార్యదర్శులు రఘుపాల్, పీఎస్ఎన్ మూర్తి, మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి సత్యం, సౌత్ జిల్లా నాయకులు విఠల్ గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మహేందర్, రాజన్న, ఎం శ్రీనివాస్‌రావు, అశోక్, స్వామి తదితరులు హాజరయ్యారు.

రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తోన్న బీజేపీ

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన రోజే రైతులకు పండుగ

ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

మూసీ ప్రక్షాళన పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగ విలువలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆ పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభ రెండో రోజు శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్(మల్లు స్వరాజ్యం నగర్, ఉప్పల కాంతరెడ్డి) ప్రాంగణంలో జరిగింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, మద్దెల జ్యోతి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన మహాసభను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలోని మూల సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి వాటిని బీజేపీ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మతం, ఒకే ఎన్నిక అంటూ రాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తోందని అన్నారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు అమలు చేసినప్పుడే రైతులకు పండుగ అని అన్నారు. రైతాంగానికి అన్ని పంటలకూ క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్టర్ల లాభాల కోసం మూసీ ప్రక్షాళన అంటూ రేవంత్ ప్రభుత్వం ముందుకొచ్చిందని ఆరోపించారు. మూసీలో మురికి లేకుండా చేయాలన్నారు. ఫార్మా ఇండస్ట్రీ నుంచి వస్తున్న రసాయనిక వ్యర్థ పదార్థాలను రాకుండా చూడాలన్నారు. మూసీ వ్యర్థాలను ప్లాంట్ల ద్వారా శుద్ధి చేయాలని కోరారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ముందుకు రావడం లేదన్నారు. కేసుల భయంతోనే బీజేపీ దుర్మార్గాలను ప్రశ్నించడం లేదన్నారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు మాత్రమే నికరంగా పోరాడుతారని స్పష్టం చేశారు.

తెలంగాణ సాయిధ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకుపోదాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాలకు నిలయమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభ జరుపుకోవడం సంతోషకరమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తోందన్నారు. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య మత చిచ్చు పెడుతూ రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మైనార్టీలకు, దళితులకు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజల సంపదను అంబానీ, అదానీలకు అప్పనంగా కట్టబెడుతోందని ఆరోపించారు. దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతుంటే నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కేసీఆర్‌ను తలపించేలా రాష్ట్రంలో రేవంత్ పరిపాలన కొనసాగుతోందన్నారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు.

ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో పెట్టుబడిదారి విధానం

(మొదటి పేజీ తరువాయి)

చూడొచ్చన్నారు. మూడు శాతం ఓట్లనుంచి 44 శాతం ఓట్లతో అక్కడ ఎన్‌పీపీ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. పెట్టుబడి దారీ విధానం ఆ దేశాన్ని సర్వనాశనం చేయటం మూలంగా లక్షలాది, కోట్లాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి పోట్లాడారని, వారికి నాయకత్వం వహించిన పార్టీ అధికారంలోకి వచ్చిందని విశ్లేంచారు. పెరూ, ఫ్రాన్స్‌లోనూ అదే జరిగిందని చెప్పారు. ఈ పరిణామాలు చూసినప్పుడు పెట్టుబడి దారీ విధానానికి క్రమంగా నూకలు చెల్లిపోతున్నాయనే విషయం విధితమవుతోందని చెప్పారు. బంగ్లాదేశ్‌లో వచ్చిన తిరుగుబాటు కూడా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిందేనన్నారు. అమెరికాలో దుర్మార్గుడైన ట్రంప్ పెట్టుబడి దారీ విధానం నుంచి దేశాన్ని ఏమైనా బయట పడేస్తారా? అనే ఒక ఆశతో అక్కడి జనం ఆయన్ను అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఆ విధానంపై ఉన్న కోపంతో ఆయన్ను తిరిగి ఎన్నుకున్నారన్నారు. అందుకే అభివృద్ధి నిరోధక శక్తులు ఎప్పుడూ శాశ్వతం కాదన్నారు. ఈ సమాజ మార్పుకోసం పరితపించి, అందుకు తమ జీవితాంతం పనిచేసిన ఎన్‌వీ భాస్కర్‌రావు లాంటి వారి పోరాట స్ఫూర్తితో పని చేయాలనీ, ఆ రకమైన నిర్ణయాలు ఈ మహాసభల్లో చేయాలని రాఘవులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీల చెలగాటం

• వైద్య బీమా క్లెయిమ్ 80 శాతం లోపే చెల్లింపు • 18 శాతం కేసుల నిరాకరణ • ప్రభుత్వ సంస్థలు భేష్

న్యూఢిల్లీ : దేశంలోని ప్రయివేటు వైద్య బీమా కంపెనీలు పాలసీదారులతో చెలగాటం ఆడుతోన్నాయి. బీమా ఇచ్చే సమయంలో క్యాష్‌లెస్, మొత్తం మేమే భరిస్తామని చెప్పుతూ పాలసీలు చేపిస్తున్నాయి. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో పాలసీదారు అనారోగ్యంతో హాస్పిటల్ పాలు అయితే చెల్లింపుల్లో కొసర్లు, కోతలు పెడుతున్నాయి. మొత్తం బిల్లింగ్‌లో 80 శాతం లోపే భరిస్తున్నాయి. మిగితా మొత్తం భారం పాలసీదారులపై పడేస్తున్నాయి. దేశంలోని 20 ప్రయివేటు వైద్య బీమా కంపెనీలు 2023లో 80 శాతం లోపే క్లయిమ్ మొత్తం చెల్లింపులు చేశాయి. అంటే హాస్పిటల్‌లో రూ.1 లక్ష బిల్లు అయితే కేవలం రూ.80వేలు మాత్రమే చెల్లించాయి. మిగితా రూ.20వేలు పాలసీదారు చెల్లించాల్సి వచ్చింది. వైద్య బీమా చెల్లింపులు, పరిష్కారాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగైన పనితీరును కనబర్చాయి. గరిష్టంగా 98 శాతం మేర చెల్లింపులు చేసిన సంస్థలు ఉన్నాయి.

ఇన్సూరెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబిఎఐ) రిపోర్ట్ ప్రకారం.. ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ మాత్రం ఏకంగా 98.74 శాతం మొత్తం చెల్లిస్తూ టాప్‌లో ఉండటం విశేషం. మరో



పిఎస్‌యు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కూడా సగటున 97.35 శాతం మొత్తాన్ని చెల్లించింది. ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో సగటున 71.35 శాతం మొత్తం క్లెయిమ్ చెల్లింపులు చేసింది. ఐసిఐసిఐ లంబార్డ్ 63.98 శాతం చెల్లించగా.. ఈ రంగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న స్టార్ హెల్త్ మాత్రం 54.61 శాతం క్లెయిమ్ చెల్లింపులు చేయడం గమనార్హం. ఆరోగ్య బీమా వ్యాపారంలోని 29 బీమా సంస్థలలో కేవలం నాలుగు బీమా కంపెనీలు మాత్రమే 2023 సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ క్లెయిమ్ చెల్లింపు నిష్పత్తిని (క్లెయిమ్‌ల సంఖ్యపై) కలిగి ఉన్నాయి. దాదాపు పది బీమా సంస్థలు 80 శాతం కంటే తక్కువ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి.

ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ క్లెయిమ్ చెల్లింపుల నిష్పత్తిలో 95.04 శాతంతో ముందంజలో ఉంది. ఆదిత్య బిర్లా హెల్త్ 94.52 శాతం, ఇఫ్కో టోకియో 91.70 శాతం, బజాజ్ అలియాంజ్ 90.29 శాతంతో క్లెయిమ్ చెల్లింపు నిష్పత్తులతో ముందు వరుసలో ఉన్నాయి. ప్రయివేటు బీమా కంపెనీలు క్లెయిమ్ చెల్లింపుల్లో 5-18 శాతం వరకు నిరాకరిస్తున్నాయి. 2022-23లో సాధారణ, ఆరోగ్య బీమా సంస్థలు 2.36 కోట్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను పరిష్కరించాయి. ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి రూ.70,930 కోట్లు చెల్లించాయి. ఒక్కో క్లెయిమ్‌కు చెల్లించిన సగటు మొత్తం రూ.30,087గా ఉంది. స్థూలంగా 75 శాతం క్లెయిమ్‌లు మాత్రమే పరిష్కరించబడ్డాయి. అంటే మరో 25 శాతం క్లెయిమ్‌లు నిరాకరణకు గురైయ్యాయి. మొత్తం క్లెయిమ్‌లలో 56 శాతం నగదు రహిత విధానంలో, మరో 42 శాతం రీయింబర్స్‌మెంట్ విధానంలో పరిష్కరించబడ్డాయి. గడిచిన 2023-24కు సంబంధించి బీమా క్లెయిమ్ రిపోర్ట్ విడుదల కావాల్సి ఉంది.

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శిగా

చింతమల్ల రంగయ్య

17 మందితో జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నర్సంపేట



జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన చింతమల్ల రంగయ్య

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శిగా చింతమల్ల రంగయ్య ఎన్నికయ్యారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించిన సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభ శనివారం ముగిసింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నలగంటి రత్నమాల అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. 15 మంది జిల్లా కమిటీ సభ్య లను, ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నట్టు ప్రకటించారు.చింతమల్ల రంగయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కార్యదర్శితోపాటు, జిల్లా కమిటీ సభ్యులుగా ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, సింగారపు బాబు, నలగంటి రత్నమాల, హన్మకొండ శ్రీధర్, నమిండ్ల స్వామి, బోళ్ల సాంబయ్య, ముంజాల సాయిలు, ఆరూరి కుమార్, ఎండీ.బషీర్, పరికి మధుకర్, వల్లందాసు దుర్గయ్య, యార ప్రశాంత్‌ను ఎన్నుకోగా, కో-ఆప్షన్ సభ్యులు ఇద్దరున్నారు. అంతకు ముందు మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు.

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా

మిల్కూరి వాసుదేవరెడ్డి ఎన్నిక

నవతెలంగాణ - కరీంనగర్



సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా 10వ మహాసభ శనివారం ముగిసింది. నగరంలో కోతిరాం పూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో రెండ్రోజులపాటు జరిగిన మహాసభలో మూడు సంవత్సరాల ఉద్యమ చరిత్రను సమీక్షించుకొని, భవిష్యత్ ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా గీట్ల ముకుందరెడ్డి, వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులుగా యు.శ్రీనివాస్, సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, శీలం అశోక్, డి.నరేష్ పటేల్, జి.రాజేశం, కోనేటి నాగమణి, కొప్పుల శంకర్, మరొకరు కో-ఆప్షన్ సభ్యులుగా మొత్తం 15 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ తెలిపారు.

317 జీవో ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా

• స్పౌజ్, పరస్పర, వైద్య కారణాలున్న వారికే అవకాశం • 31 నాటికి కసరత్తు పూర్తి • ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. స్పౌజ్, పరస్పర (మ్యూచువల్), వైద్య కారణాలు (మెడికల్) ఉన్న ఉద్యోగుల బదిలీలు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి మూడు వేర్వేరు ఉత్వర్వులను శనివారం జారీ చేశారు. స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా సీనియార్టీ ఆధారంగా శాశ్వత కేటాయింపులు చేసేందుకు 2021, డిసెంబర్ ఆరున 317 జీవోను గత ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. దానిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకించారు. వివిధ రూపాల్లో ఉద్యమాలు జరిగాయి. అధికారంలోకి వస్తే 317 జీవో బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. అందుకనగుణంగా 317 జీవో బాధితుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ చైర్మెన్‌గా మంత్రులు పొన్నం ప్రభాకర్, డి శ్రీధర్‌బాబులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ కమిటీ అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించింది. బాధిత ఉద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. న్యాయ నిపుణులతో పలు అంశాలపై చర్చించి అక్టోబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను సమర్పించింది. 317 జీవో బాధిత ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన దస్త్రంపై సీఎం శుక్రవారం సంతకం చేశారు. శనివారం ఉత్తర్వులు విడుదల కావడం గమనార్హం. ఈనెల 31 వరకు 317 జీవో బాధిత ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను సీఎస్ ఆదేశించారు. వికలాంగులు, మానసిక వికలాంగ పిల్లలున్న ఉద్యోగులు, కారుణ్య నియామక పథకం కింద వితంతువులు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి, కాలేయ మార్పిడి, ఓపెన్ హార్ట్ సర్జరీ వంటి సమస్యలున్న ఉద్యోగుల బదిలీలను చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసిందని తెలిపారు. ఖాళీల సామర్థ్యాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ సంచాలకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక



(ఫైల్)

సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కింద పనిచేస్తున్న భార్యాభర్తలు (స్పౌజ్) వివిధ క్యాడర్‌లకు కేటాయించి దాని మార్పు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఫిర్యాదులను పరిష్కరించాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసిందని వివరించారు. 2021 డిసెంబర్ నుంచి 2022 జనవరి వరకు అప్పీళ్లను పరిగణించొచ్చని తెలిపారు ఖాళీల ఆధారంగా గరిష్టంగా ఆమోదించాలని పేర్కొన్నారు. ఉన్న ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా పరిపాలనా సామర్థ్యాన్ని కొనసాగించడానికి క్యాడర్‌ను మార్చాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. భార్యాభర్తలను కలిపి ఉంచడం ఉద్దేశ్యం కాబట్టి అవసరమైన చర్యలు సంబంధిత శాఖలు రూపొందించుకోవాలని సూచించారు. భార్యాభర్తలను ఒక స్థానిక క్యాడర్‌లో వసతి కల్పిస్తారని తెలిపారు. కొన్ని విభాగాల్లో ఈ కసరత్తు పూర్తి కానందున వివిధ క్యాడర్‌లకు కేటాయించిన జీవిత భాగస్వాములకు సంబంధించిన క్యాడర్ మార్పు జరగలేదని వివరించారు.

ఆ ఫిర్యాదులను పరిష్కరించాలని కోరారు. జీవిత భాగస్వామి కేసుల్లో క్యాడర్ మార్పును సక్రమంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్-లోకల్ క్యాడర్ బదిలీలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించిందని తెలిపారు. ఒకే విభాగంలో ఒకే కేటగిరీలో పోస్టులను కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తుల పరస్పర బదిలీ చేసుకోవచ్చని సూచించారు. ఉదాహరణకు స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) ఇంగ్లీష్ మీడియం పోస్టును కలిగిన వ్యక్తి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) ఇంగ్లీష్ మీడియం పోస్టు ఉన్న వ్యక్తితో పరస్పర బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) తెలుగు మీడియం వ్యక్తి, స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) ఇంగ్లీష్ మీడియం వ్యక్తితో పరస్పర బదిలీకి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సంబంధించి పరస్పర బదిలీ ఇంటర్ లోకల్ క్యాడర్ బదిలీలు ఒకే యాజమాన్యం, ఒకే క్యాడర్, ఒకే సబ్జెక్టు, మీడియం ప్రాతిపదికన మాత్రమే అనుమతించబడతాయని వివరించారు. జెడ్పీపీ, ఎంపీ, ఇతర స్థానిక అధికారుల కింద పోస్టులను కలిగి ఉన్న బోధనేతర ఉద్యోగులకు సంబంధించి పరస్పర బదిలీ అదే యాజమాన్యంలోనే పరిగణించబడుతుందని పేర్కొన్నారు. పరస్పర బదిలీని కోరుకునే ఉద్యోగులిద్దరూ పాత క్యాడర్‌లో సీనియార్టీని కోల్పోతామంటూ కొత్త క్యాడర్‌లో చివరి ర్యాంకు తీసుకోవడానికి అంగీకరించాలని తెలిపారు. పరస్పర బదిలీకి ఒక ఉద్యోగి ఒకరికి మాత్రమే సమ్మతి ఇవ్వాలనీ, ఒకరికి మించి సమ్మతి ఇస్తే ఆ దరఖాస్తులను తిరస్కరిస్తామని పేర్కొన్నారు. పరస్పర బదిలీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. హార్డ్ కాపీని సంబంధిత జిల్లా/జోనల్ హెడ్ ద్వారా శాఖాధిపతికి సమర్పించాలని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి సంబంధిత శాఖ కార్యదర్శి నిర్ణయం తీసుకుంటారని వివరించారు.

పిల్లలను చైతన్యరహితులుగా, నిస్తేజులుగా తయారు చేయటమే కాకుండా, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్న, శారీరక ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తున్న ఈ సోషల్ మీడియాను 16 ఏండ్లలోపు పిల్లలకు దూరంగా ఉంచడం చాలా అవసరమైన చర్య. ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్ తరాలకు, వారి క్షేమానికి సంబంధించినది. ఆస్ట్రేలియా దేశం చేసినట్టుగానే మన దేశమూ చేయాలి. తల్లిదండ్రులు ఈ విషయమై ఆలోచించి ప్రభుత్వాల ముందుకు నిషేధ డిమండును తీసుకురావాల్సి ఉంది. ప్రభుత్వాలూ భావితరాల బాగుకోసం బాధ్యతగా ఆలోచన చేయాలి.

మనమూ ఆలోచించాలి!



మనకు జబ్బు చేస్తే డాక్టరు దగ్గరకెళ్తాం. మందులు వాడతాం. మొన్న కరోనా వైరస్ విజృంభించి దాడి చేస్తే ప్రపంచమంతా వణికిపోయి, ఎన్ని జాగ్రత్తలు తీసుకొందో.. ఆఖరుకు వ్యాక్సిను కనుగొని నివారించుకున్నాం. లెక్కలేనన్ని బాక్టీరియాలు, వైరస్‌లు నిత్యం మనపై దాడి చేయటం, వాటిని తరిమి ఆరోగ్యాన్ని రక్షించుకోవడం ఒక జీవన పోరాటం. ఇవన్నీ కూడా మనకు తెలిసి, కనపడుతూన్న శత్రు దాడులు. అందుకే అరికట్టే ఆయుధాలను సమకూర్చుకుంటాము. కానీ కనపడకుండా మన మనసుపై, శరీరంపై దాడి చేస్తూ భవిష్యత్తునంతా ఛిద్రం చేస్తున్న వైరస్సు మన ఆహ్వానం మేరకే వచ్చి తన ప్రతాపాన్ని చూపెడుతున్నది. అదే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా). ఇది వైరస్ కన్నా ప్రమాదకరమైనదే. కొన్ని తరాలనే నిర్వీర్యులను చేస్తున్నది. నిస్సత్తువకూ, మానసిక దౌర్బల్యానికి గురిచేస్తున్నది. మిత్రునిలా దరిచేరి, శత్రువులా కబళిస్తున్నది.

అది గమనించిన ఆస్ట్రేలియా సర్కారు, ప్రపంచంలోనే మొట్టమొదటిగా మేల్కొన్నది. వారి పార్లమెంటు ఒక మంచి నిర్ణయం తీసుకుంది. శారీరక, మానసిక ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పదహారు ఏండ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలను నిషేధిస్తూ ఒక బిల్లును ఆమోదించింది. ఇదొక సాహసోపేతమైన చర్యనే. పిల్లల వయసుకు సంబంధించి సోషల్ మీడియా వేదికలు హేతుబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం సూచించింది. ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, రెడిట్ మొదలైన అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఈ నిషేధం వర్తిస్తుందనీ పేర్కొంది. అయితే ఈ నిషేధిత జాబితాలో యూట్యూబ్‌ను మినహాయించింది. వయసు నిబంధన కఠినంగా అమలుపరచాలనీ, సోషల్ మీడియాలో పిల్లలు ఖాతాలు ఆరంభించకుండా నిరోధించకపోతే, సంబంధిత వేదికలకు 280 కోట్లు జరిమానాగా విధించుతారని చట్టం పేర్కొంది. ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనేసే మాట్లాడుతూ, విపరీతంగా సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్న కారణంగా పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం చాలా ప్రభావితమవుతోందని, అందువల్లనే ఈ నిషేధ చట్టం తెచ్చామని తెలపడం, మనమంతా కూడా ఆలోచించాల్సిన విషయం.

చేతిలోకి సెల్‌ఫోన్లు వచ్చాక వివిధ సోషల్ మీడియా వేదికలు అనేకానేక చర్చలకు, అవాస్తవ, అశాస్త్రీయ, భ్రమాత్మక విషయాలకు వేదికగా మారిపోయాయి. ముఖ్యంగా యువత, పిల్లలు వాటికి అలవాటుపడిపోయి, ఇంకే విషయాలనూ, చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, పనులను, సమస్యలనూ పట్టించుకోకుండా పోయింది. మొత్తం 24 గంటల్లో అనేక గంటలు ముఖాన్ని కదలకుండా స్క్రీన్‌పై పెట్టడం, వేళ్లతో చాటింగ్‌లూ చేయటంలోనే మునిగిపోవటంవల్ల, శారీరకమైన రుగ్మతలు తలెత్తుతున్నాయి. అనవసరమైన, ఎందుకూ పనికిరాని చెత్తంతా మెదళ్ళపై చేరుతున్నది. ఇప్పటికే పిల్లలు ఘోరమైన గేమ్స్ వీడియోలు చూడటంవల్ల, వారి మానసిక పరిస్థితి హింసాత్మకంగా స్పందనా రహితంగా మారుతోందని మానసిక వైద్యులు వెల్లడిస్తున్నారు. చూపు మందగిస్తోంది. శారీరక కదలికలు, ఆటలు కరువై ఎదుగుదల కూడా ఆగిపోతున్నది. అంతేకాక సోషల్ మీడియాలో వచ్చే విషయాలు, సమాచారమే వాస్తవమైనదని భావించి అనేక అపోహలకు గురవుతున్నారు. ఇది భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇక చూడటం అలవాటయిన తర్వాత చూడకుండా ఉండలేనితనం పెరిగింది. అందుకనే పిల్లలు సెల్‌ఫోన్ల కోసం, యాప్‌ల కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. మానసిక రోగులుగా మారిపోతున్నారు. ఒంటరులవుతున్నారు. దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడుతున్నారు.

పిల్లలను చైతన్యరహితులుగా, నిస్తేజులుగా తయారు చేయటమే కాకుండా, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్న, శారీరక ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తున్న ఈ సోషల్ మీడియాను 16 ఏండ్లలోపు పిల్లలకు దూరంగా ఉంచడం చాలా అవసరమైన చర్య. ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్ తరాలకు, వారి క్షేమానికి సంబంధించినది. ఆస్ట్రేలియా దేశం చేసినట్టుగానే మన దేశమూ చేయాలి. తల్లిదండ్రులు ఈ విషయమై ఆలోచించి ప్రభుత్వాల ముందుకు నిషేధ డిమండును తీసుకురావాల్సి ఉంది. ప్రభుత్వాలూ భావితరాల బాగుకోసం బాధ్యతగా ఆలోచన చేయాలి.

సంపాదకీయం

లౌకిక శక్తుల ఐక్యతకు, సర్దుబాట్లకు ప్రాధాన్యతనివ్వకపోవడమే హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి కారణమని తేల్చిచెప్పారు. దీనికి అంతర్గత అనైక్యత కూడా తోడై పరాజయం తీవ్రమైంది.మహారాష్ట్రలోనైనా అలాంటివి మార్చుకోకపోగా అంతకంటే ఘోరంగా దెబ్బతినడం వారికే దిగ్భ్రాంతి కలిగించింది. శివసైనపై ఉద్ధవ్‌ఠాక్రే పట్టు సడలిందా, ఎన్‌సిపి కౌటిల్యుడు శరద్‌పవార్ ప్రభ తగ్గిందా వంటి ప్రశ్నలూ ముందు నిలిచాయి. మరోవైపు అంత విజయం సాధించిన బీజేపీ కూటమి కూడా ముఖ్యమంత్రి ఎంపిక పూర్తి చేసుకోలేకపోవడం బట్టి రాజకీయ సవాళ్లు అర్థమవుతాయి.ఇప్పటికే షిండే అలిగి ఊరెళ్లిపోయారు. అయితే ఏదోవిధంగా అవసరమైతే షిండేను తప్పించైనా సరే బీజేపీ దేవేంద్ర ఫడ్నవీస్‌కే పదవి కట్టబెడుతుందని అందరికీ తెలుసు. ధృతరాష్ట్ర కౌగిలిలా బీజేపీతో మరీ ముఖ్యంగా మోడీతో అంటకాగిన వారు ఆఖరుకు ఏమవుతారో చెప్పే ఉదాహరణ షిండే.

కేరళలో చూస్తే లోక్‌సభ ఎన్నికల్లో వెనకబడిన ఎల్‌డిఎఫ్ మళ్లీ పుంజుకున్నదని ఈ ఫలితాలు నిరూపించాయి. ఇక దానిపని ముగిసినట్టేనని బీజేపీ, కాంగ్రెస్ అనుకూల శక్తులు రొదపెట్టినప్పటికీ ఓటర్లు అదితప్పని చాటిచెప్పారు. చెలకరలో యుడిఎఫ్ అభ్యర్థి గెలుపు ఖాయమని మీడియా హోరెత్తినా ఎల్‌డిఎఫ్ అభ్యర్థి యుఆర్ ప్రదీప్ 12వేల ఓట్లకు పైగా తేడాతో గెలుపొందారు.మతపార్టీల సాయంతో పాలక్కాడ్‌ను కాంగ్రెస్ నిలబెట్టుకున్నా ఎల్‌డిఎఫ్ ఓట్లు గణనీయంగా పెరిగాయి. ఇక వయనాడ్‌లో ప్రియాంక గాంధీ అధిక మెజార్టీతో లోక్‌సభకు ఎన్నికైనా ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేని వ్యక్తిగత కుటుంబ వ్యవహారంగానే చూస్తున్నారు. పైగా మహారాష్ట్ర, హర్యానా దెబ్బలతో కాంగ్రెస్ ఏ మాత్రం సంతోషించగల స్థితిలో లేదు. ఈ ఉప ఎన్నికల తర్వాత మూడోసారి పినరయి విజయన్ ప్రభుత్వం వస్తుందని సీపీఐ(ఎం) విశ్వాసం వెలిబుచ్చుతోంది.

కాంగ్రెస్‌కు 'మహా'పారం-ఎల్‌డిఎఫ్‌కు ఉత్సాహం


తెలకపల్లి రవి

రాజకీయంగా, ఆర్థికంగా దేశంలో అత్యంత కీలకపాత్ర వహించే మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు బీజేపీ, ఎన్డీయేలకు అమితానందం కలిగిస్తే కాంగ్రెస్, ఇండియా కూటమిని తీవ్ర నిరుత్సాహానికి గురిచేశాయి. నవంబరు 20న పోలింగ్ ముగిసిన ఈ రాష్ట్రంలో ఫలితాలు 23వ తేదీన వెలువడ్డాయి. సాధారణ అంచనాలు ఎగ్జిట్‌పోల్స్ లెక్కలు తారుమారయ్యాయి. బీజేపీ, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన,అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి చీలిక గ్రూపులతో ఏర్పడిన పాలక మహాయతి కూటమి 288 స్థానాల్లో 230 పైగా తెచ్చుకుని ఘన విజయం సాధించింది. బీజేపీకి 132, ఏక్‌నాథ్ షిండే శివసేనకు 57, అజిత్ పవార్ ఎన్‌సిపికి 41 వచ్చాయి. మరోవైపున ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ ఠాక్రే), ఎన్‌సిపి(శరద్ పవార్)లతో కూడిన మహా వికాస్ అగాదీ కూటమి పార్టీలలో ఏ ఒక్కటీ ప్రతిపక్ష హోదా కూడా పొందలేక పోయాయి. నిజానికి సేన, ఎన్‌సిపి మూల సంస్థలు ఎంవిఎలో వున్నా పోటీనేతలతో చీలిపోయిన గ్రూపులే అధిక స్థానాలతో వీళ్లను వెనక్కు నెట్టేశాయి. ఆరుమాసాల కిందట జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఎంవియు 30 స్థానాలు తెచ్చుకుని సంచలనం సృష్టించింది. మహాయతి కేవలం 17 స్థానాలకే పరిమితమైంది.అదే సమ యంలో రెండు కూటముల మధ్య తేడా కేవలం 0.4శాతం మాత్రమే వుండటం వల్ల శాసనసభ ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.

లోక్‌సభ ఓటింగులో జాతీయ రాజకీయ కోణాలు ప్రధానంగా పనిచేస్తాయి.శాసనసభ ఎన్నికలు రాష్ట్రాల ను బట్టి జరుగుతాయి. అక్కడ ఎక్కువ స్థానాలు వచ్చినా అసెంబ్లీ వ్యవహారం భిన్నంగా వుండొచ్చని గతంలో చాలా సార్లు రుజువైంది. అందుకే ఇండియా కూటమి, ప్రత్యేకించి ప్రధానపాత్ర వహించే కాంగ్రెస్ వాస్తవికత చూపించాలని పరిశీలకులు, భాగస్వామ్య పక్షాలు పదేపదే హెచ్చరిస్తూ వచ్చాయి. హర్యానా లోక్‌సభ ఎన్నికలలో సరిసమానంగా సీట్లు తెచ్చుకుని అధికారం లోకి రావడం ఖాయమని హడావుడి చేసిన కాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్న అనుభవం పనిచేస్తుందని భావించారు. లౌకిక శక్తుల ఐక్యతకు, సర్దుబాట్లకు ప్రాధాన్యత నివ్వకపోవడమే హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి కారణమని తేల్చిచెప్పారు. దీనికి అంతర్గత అనైక్యత కూడా తోడై పరాజయం తీవ్రమైంది. మహారాష్ట్రలోనైనా అలాంటివి మార్చుకోకపోగా అంత కంటే ఘోరంగా దెబ్బతినడం వారికే దిగ్భ్రాంతి కలిగిం చింది. శివసైనపై ఉద్ధవ్‌ఠాక్రే పట్టు సడలిందా, ఎన్‌సిపి కౌటిల్యుడు శరద్‌పవార్ ప్రభ తగ్గిందా వంటి ప్రశ్నలూ ముందు నిలిచాయి. మరోవైపు అంత విజయం సాధించిన బీజేపీ కూటమి కూడా ముఖ్యమంత్రి ఎంపిక పూర్తి చేసుకోలేక పోవడం బట్టి రాజకీయ సవాళ్లు అర్థమవు తాయి. ఇప్పటికే షిండే అలిగి ఊరెళ్లిపోయారు. అయితే ఏదో విధంగా అవసరమైతే షిండేను తప్పించైనా సరే బీజేపీ దేవేంద్ర ఫడ్నవీస్‌కే పదవి కట్టబెడుతుందని అందరికీ తెలుసు. ధృతరాష్ట్ర కౌగిలిలా బీజేపీతో మరీ ముఖ్యంగా మోడీతో అంటకాగిన వారు ఆఖరుకు ఏమవు తారో చెప్పే ఉదాహరణ షిండే. అయినా తెలుగునాట కొందరు నేతలు అందుకు ఆరాటపడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తున్నది.

రంగంలోకి ఆరెస్సెస్..

మహారాష్ట్రలో సీట్ల ఎంవిఎ సర్దుబాటు చర్చల నుంచి నియోజక వర్గాల కేటాయింపు వరకూ అస్తవ్యస్తంగానే జరిగింది. మూడు ప్రధాన పార్టీలే తేల్చుకోలేకపోగా వామపక్షాలు, ఇతర లౌకికపార్టీలతో సకాలంలో సరైన చర్చలే జరగలేదు. మరోవైపు బీజేపీ ఎలాగైనా లోక్‌సభ ఫలితాలను మార్చి అధికారంలోకి రావడమే ఏకైక ధ్యేయంగా వ్యవహరించింది. చివరి మాసాలలో లడ్కీ బహెన్ యోజన వంటి పథకాలను ప్రకటించి రూ.1500 ఆగమేఘాల మీద బదిలీచేసింది. ఎంవిఎ రూ.3వేలు ఇస్తామని వాగ్దానం చేసినా అధికారంలో వుండి తక్షణం ఖాతాల్లోకి పంపించారు గనక ఎక్కువ పనిచేసిందని చెబుతున్నారు. దీనికి తోడు కుల, మత ప్రచారాలను మహాయతి నేతలు దారుణంగా సాగించారు. స్వయంగా మోడీ బీసీ ప్రధాని వుండటం ఇష్టం లేకనే ఓడించాలని చూస్తున్నారని రెచ్చగొట్టారు.కలసి వుండాలని చెబుతున్నట్టుగా ఏక్‌హైతో సాఫ్‌హై, బటేంగేతో పటేంగే వంటి నినాదాలతో హిందు మతతత్వ రాజకీయాలను ప్రచారం చేశారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల త్రయం తోడు ఆరెస్సెస్ నేరుగా రంగంలోకి దిగి ఇంటింటికీ తిరిగి జాతీయత, మతం అంటూ ప్రచారం నడిపించింది. అసలు తమ వల్లనే ఈ విజయం సాధ్యమైందని కూడా వారి వాదనగా వుంది. ఎంవిఎను తికమక పెట్టేందుకు గాను శరద్‌పవార్ బీజేపీతో చేతులు కలిపారనే ప్రచారం నడిపించారు. 2019లో బీజేపీని బలపర్చడానికి శరద్‌పవార్ ఆదేశాలపైనే బీజేపీతో చర్చలు జరిపామనీ, అప్పట్లో అదానీ కూడా ఆ చర్చల్లో పాల్గొన్నారని అజిత్‌పవార్ వెల్లడించారు. అదానీ ఇంట్లో చర్చలు జరిగాయి గానీ ఆయనతో భోజనం మాత్రమే చేశామనీ, చర్చల్లో లేరనీ శరద్‌పవార్ వివరణ ఇచ్చినా కలసిన సంగతి మాత్రం కొట్టివేయలేదు. అంతేగాక అజిత్‌పవార్‌తో ఆయన కుటుంబ సంబంధాలు కూడా లేనిపోని చర్చలయ్యాయి.

కాంగ్రెస్ తప్పిదాలు

కూటమిలో తనే అత్యధిక స్థానాల్లో పోటీ చేయాలని పట్టుపట్టిన కాంగ్రెస్ ప్రచారంలో అంత పదునుగా పాల్గొనలేదు. ఆఖరుకు రాహుల్‌గాంధీ కూడా పరిమితంగా తప్ప మీదేసుకుని ప్రచారం చేసింది లేదు. సంప్రదాయ శివసేన ఓటర్లను ఉద్ధవ్‌ఠాక్రే ఆకట్టుకోలేకపోయారు. ఎంవిఎ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందే ఉద్ధవ్‌ను ప్రకటించక పోవడంతో మరాఠా ఆత్మగౌరవ భావన దెబ్బతిన్నదనే ప్రచారం ప్రభావం చూపింది. స్వయంగా ఉద్ధవ్ కూడా ముందే సీఎం పేరు ప్రకటించి వుండాల్సిందని అసంతృప్తి వెలిబుచ్చారు. సీపీఐ(ఎం), సీపీఐ, ఎస్‌పి వంటి పార్టీలను కలుపుకోవలసిన అవసరాన్ని అసలే గుర్తించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు సీట్లే కేటాయించకపోయినా ఓట్ల చీలిక నివారించడం కోసం పోటీచేయకుండానే మద్దతునిచ్చింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ అనేక విమర్శల తర్వాత మూడు స్థానాలు కేటాయించి మళ్లీ ఒకచోట పోటీ పెట్టింది కాంగ్రెస్. దహను, సోలాపూర్, కల్యాన్‌లలో సీపీఐ(ఎం) పోటీచేయగా, సేన,ఎన్‌సిపి మూడు చోట్ల మద్దతునిచ్చినా సోలాపూర్‌లో కాంగ్రెస్ పోటీచేసి బీజేపీ గెలవడానికి కారణమైంది. సీపీఐ(ఎం) ఈ స్థానంలో పదోసారి విజయం సాధించడం ఒక విశేషం.ఎస్‌పి విషయంలోనూ ఇదే జరిగింది.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు తర్వాత కాంగ్రెస్ చూపంతా ముఖ్యమంత్రి పీఠంపైనే వుండి కూటమి భాగస్వాములను కించపర్చింది. లోక్‌సభ ఎన్నికల్లో ముందుగా సర్దుబాట్లు పూర్తయిన రాష్ట్రం మహారాష్ట్ర కనుకనే ఫలితాలు స్పష్టంగా వచ్చాయి. కానీ ఈసారి హర్యానా తప్పులను పునరావృతం చేసింది కాంగ్రెస్. అక్కడా ఎస్‌పి, ఆప్‌లను అసలు కలుపుకోలేదు. హర్యానా ఓటమి తర్వాత ఆక్రోశం వ్యక్తం చేశారు రాహుల్‌గాంధీ. కాగా తాజాగా జరిగిన ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆ పని చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ సంకుచితత్వం,దూరదృష్టి లోపం వల్ల లోక్‌సభ ఎన్నికల విజయంతో వచ్చిన సదవకాశం సగం వెనక్కు పోయినట్టయింది. బలం లేకున్నా



ఈసారి హర్యానా తప్పులను పునరావృతం చేసింది కాంగ్రెస్. అక్కడా ఎస్‌పి, ఆప్‌లను అసలు కలుపుకోలేదు. హర్యానా ఓటమి తర్వాత ఆక్రోశం వ్యక్తం చేశారు రాహుల్‌గాంధీ. కాగా తాజాగా జరిగిన ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆ పని చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ సంకుచితత్వం,దూరదృష్టి లోపం వల్ల లోక్‌సభ ఎన్నికల విజయంతో వచ్చిన సదవకాశం సగం వెనక్కు పోయినట్టయింది. బలం లేకున్నా ఎక్కువ సీట్లు కావాలని పట్టుపట్టడం, తర్వాత చతికిల పడటం పరిపాటిగా మారింది. బీహార్ ఎన్నికల్లోనూ నాలుగేళ్ల కిందట వెంటపడి మరీ 70సీట్లు తీసుకుని పోటీచేసిన ఆ పార్టీ కేవలం 19 గెలవగలిగింది.

ఎక్కువ సీట్లు కావాలని పట్టుపట్టడం, తర్వాత చతికిల పడటం పరిపాటిగా మారింది. బీహార్ ఎన్నికల్లోనూ నాలుగేళ్ల కిందట వెంటపడి మరీ 70సీట్లు తీసుకుని పోటీచేసిన ఆ పార్టీ కేవలం 19 గెలవగలిగింది. అదే ఆర్జెడి వామ పక్షాల గెలుపు శాతం చాలా ఎక్కువగా వుంది. యూపీలోనూ అంతే. ఆరెంటితో పాటు తమిళనాడులో కూడా 'ఇండియా' కూటమి సీట్లు పెరిగాయంటే అది ఇతర మిత్రుల విజయాల వల్ల తప్ప కాంగ్రెస్ వల్ల కాదు. ఎందుకంటే కాంగ్రెస్ యంత్రాంగం, నిర్మాణబలం, విధాన స్పష్టత కూడా తగ్గిపోతున్నాయి. మహారాష్ట్రలో మాలెగావ్ వంటిచోట్ల వచ్చిన ఓట్లశాతం చూస్తే మైనార్టీలు కూడా కాంగ్రెస్‌కు దూరంగా పోతున్నట్టు అర్థమవుతున్నది. మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్‌చౌహాన్, ప్రతిపక్ష నేత బాలాసాహెబ్ థొరోట్ వంటివారు కూడా గెలవలేక పోయారు. 101 సీట్లలో పోటీ చేసి 16 మాత్రమే తెచ్చుకోగలిగింది. ఇందులో తొమ్మిది విదర్భలోనే. వాయువ్య భారత్‌లో మొత్తం లోక్‌సభ స్థానాలుండగా బీజేపీతో ఆ పార్టీ ముఖాముఖి తలపడిన 75సీట్లలో కేవలం తొమ్మిది మాత్రమే తెచ్చుకోగలిగింది. కనుక తన బలం గురించి అతి అంచనాలు మాని లౌకిక పార్టీల లో ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరించకపోతే కాంగ్రెస్ కోలుకోవడం కూడా కష్టమే. కార్మిక హక్కులు,రైతాంగ సంక్షోభం వంటివాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం కూడా గ్రహించాల్సి వుంది. రైతాంగ ఆందోళనకు మార్గం చూపిన మహారాష్ట్ర ఉద్యమాల ప్రభావం ఎన్నికల ఓటింగులో ప్రతిబింబించలేదంటే కాంగ్రెస్, ఎంవిఎల వైఖరి మాత్రమే కారణం. దీనికితోడు ఇవిఎంలు, ఓట్ల సంఖ్యలో తేడా వంటివి కూడా పరిశీలించాల్సి వుంది.

జార్ఖండ్ ఉపశమనం..

జార్ఖండ్ విషయానికొస్తే ముఖ్యమంత్రి హేమంత సోరేన్‌ను జైలుపాలు చేసి వెంటాడిన తీరును ఓటర్లు తోసిపుచ్చారు. కూటమిలో కాంగ్రెస్ 16, ఆర్‌జెడి4, ఎంఎల్2 తెచ్చుకున్నాయి. ఇక బీజేపీకి 21 రాగా ఆ కూటమిలోని ఎల్జెపి, ఎజెఎస్‌యు, జెడియులకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. బీజేపీ సీట్ల శాతం తగ్గిపోగా ఇండియా వేదిక పార్టీల సీట్లు పెరిగాయి.ఇది కూడా అనేక ఎగ్జిట్‌పోల్స్ చెప్పిన దానికి విరుద్ధం.అయితే ఇక్కడ కూడా కాంగ్రెస్ బీజేపీతో నేరుగా తలపడిన 12చోట్ల ఓటమి చవిచూసింది.ఇక ఇప్పుడు జార్ఖండ్ సర్కారు ముందు తీవ్ర ఆర్థికసవాళ్లు వుంటాయి. కేంద్రం వివక్ష లేకుండా సహకరించాలని 'హిందూ' పత్రిక సంపాదకీయమే రాసింది.

ఉప ఎన్నికల తీరు

ఈ రెండు రాష్ట్రాల శాసన సభలతో పాటు అనేక లోక్‌సభ శాసనసభల స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా మిశ్రమంగానే వున్నాయి. కేరళలో చూస్తే లోక్‌సభ ఎన్నికల్లో వెనకబడిన ఎల్‌డిఎఫ్ మళ్లీ పుంజుకున్నదని ఈ ఫలితాలు నిరూపించాయి. ఇక దానిపని ముగిసినట్టేనని బీజేపీ, కాంగ్రెస్ అనుకూల శక్తులు రొదపెట్టినప్పటికీ ఓటర్లు అదితప్పని చాటిచెప్పారు.

చెలకరలో యుడిఎఫ్ అభ్యర్థి గెలుపు ఖాయమని మీడియా హోరెత్తినా ఎల్‌డిఎఫ్ అభ్యర్థి యుఆర్ ప్రదీప్ 12వేల ఓట్లకు పైగా తేడాతో గెలుపొందారు. మతపార్టీల సాయంతో పాలక్కాడ్‌ను కాంగ్రెస్ నిలబెట్టుకున్నా ఎల్‌డిఎఫ్ ఓట్లు గణనీయంగా పెరిగాయి. ఇక వయనాడ్‌లో ప్రియాంక గాంధీ అధిక మెజార్టీతో లోక్‌సభకు ఎన్నికైనా ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేని వ్యక్తిగత కుటుంబ వ్యవహారంగానే చూస్తున్నారు. పైగా మహారాష్ట్ర, హర్యానా దెబ్బలతో కాంగ్రెస్ ఏ మాత్రం సంతోషించగల స్థితిలో లేదు. ఈ ఉప ఎన్నికల తర్వాత మూడోసారి పినరయి విజయన్ ప్రభుత్వం వస్తుందని సీపీఐ(ఎం) విశ్వాసం వెలిబుచ్చుతోంది.

ఇక రాజస్థాన్‌లో ఎన్నికలు జరిగిన ఏడు సీట్లలో అయిదు బీజేపీ, ఒకటి కాంగ్రెస్, ఒకటి ఇతరులు, యూపీ మొత్తం తొమ్మిదిలో ఏడు బీజేపీ(మిత్రపార్టీతో సహా) రెండు ఎస్‌పి, బెంగాల్‌లో ఉప ఎన్నికలు జరిగిన మొత్తం ఆరు సీట్లు తృణమూల్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక చోట బీజేపీ, పంజాబ్‌లో మూడు చోట్లా ఆప్, కర్నాటకలో జరిగిన మూడు చోట్ల కాంగ్రెస్, బీహార్‌లో నాలుగుకు నాలుగు బీజేపీ గెలుచుకున్నాయి.అంటే ఉత్తర వాయువ్య భారతంలో బీజేపీ ఆధిక్యత సాధించగా దక్షిణాదిన మాత్రం వెనకబడి పోయినట్టు మరోసారి వెల్లడైంది.వేర్వేరు పార్టీలు ఈ ఫలితాలను ఎలా విశ్లేషించుకుని భవిష్యత్ విధానాలు రూపొందించుకుంటాయో చూడవలసిందే. ఏమైనా 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' పాట ఎంత పొరపాటో ఈ రకరకాల ప్రజాతీర్పులతో స్పష్టమైపోతున్నది. ■

ఫేసు.. పాసు

సందర్భానుసారంగా, సమయాను కూలంగా మాట్లాడటం ఒక కళ. అందులోనూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా తడుముకోకుండా, గుక్క తిప్పుకోకుండా మాట్లాడటం, సెటైర్లు వేయటం ద్వారా ఎదుటి వారిని ఆకట్టుకోవటం అరుదైన కళ. అది కొందరికే సాధ్యమవుతుంది. అలాంటి వారిలో సీనియర్ పొలిటీషియన్ రావుల చంద్రశేఖరరెడ్డి ముందు వరసలో ఉంటారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ జమానాలో అప్పటి ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి చీఫ్ విప్‌గా పని చేశారాయన. ఆ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఓసారి శాసనసభలో రావుల... తన ప్యాంటును రెండు చేతులతో కొంచెం పైకి పట్టుకుని ప్రసంగించటం మొదలుపెట్టారు. అలా ఎందుకు పట్టుకున్నారంటూ స్పీకర్ అడగ్గా... 'అధ్యక్ష్యా, ముఖ్యమంత్రి (వైఎస్) గారు చెప్పింది అక్షరాలా నిజం. జలయజ్ఞం ద్వారా కాలువల్లో నీళ్లు పరవళ్లు తొక్కుతున్నాయి. ఆ నీళ్లు మన అసెంబ్లీని కూడా తాకాయి అధ్యక్షా, అందుకే తడిసిపోకుండా నా ప్యాంటును అలా పైకి పట్టుకున్నా...' అని వ్యాఖ్యానించటంతో సభికులు ఘొల్లుమన్నారు. ఇప్పుడు బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న రావులకు ఇదే విషయాన్ని ఇటీవల పాత్రికేయులు గుర్తు చేయగా... ఆయన తనదైన శైలిలో మరోసారి ఆనాటి సీన్‌ను రీక్రియేట్ చేసి రక్తి కట్టించారు. అలాగే సచివాలయంలోకి వెళ్లేందుకు విజిటర్ పాస్‌లు, ఇతరత్రా వివరాలు చూపించాల్సి వస్తోందంటూ జర్నలిస్టులు ప్రస్తావించగా... అవును నిజమే.. నేను కూడా గతంలో ఓసారి సచివాలయానికి వెళ్తా, అప్పుడు నన్ను కూడా పాస్ చూపించమని అడిగారు, దానికి నేను...'ఈ ఫేసు నలభై ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉంది, అలాంటిది ఇప్పుడు కూడా నన్ను పాస్ అడిగితే ఎలా...?' అంటూ ప్రశ్నిం చానని చెప్పేసరికి విలేకర్లు మరోసారి పొట్ట చెక్కలయ్యేలా నవ్వారు. గమ్మత్తేమిటంటే... ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో భారీ సాగునీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి, జలయజ్ఞాన్ని నిర్వహించిన సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య, అదే జలయజ్ఞంపై అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన ఆనాటి టీడీపీ నేత రావుల... ఇద్దరూ ఇప్పుడు బీఆర్‌ఎస్‌లో కొనసాగుతుండటం కొసమెరుపు.

-బి.వి.యన్.పద్మరాజు

ఇక్కడికొచ్చి చూడండి...

'నేతా నహీ.. నీతీ బదలావో...' అన్నారు మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి. నేతలను కాదు, వారి విధా నాలను చూడండని దానర్థం. అయితే సాంకేతిక విప్లవం కొత్తపుంతలు తొక్కుతూ...దేశం అనేక రంగాల్లో దూసుకు పోతున్న తరుణంలోనూ కొందరు గుడ్డిగా, మూర్ఖంగా వ్యక్తిభజన చేస్తూ, వాదిస్తూ వాస్తవాలను పట్టించు కోకపోవటం ఆందోళనాకరం. మన దేశానికి చెందిన ఎంతో మంది విదేశాల్లో స్థిరపడ్డారు. వారిలో వివిధ రంగాల్లోనూ రాణించిన వారూ ఉన్నారు. విచిత్రమేమంటే ఆయా ఎన్‌ఆర్‌ఐల్లో ఎక్కువమంది భారతదేశంలోని వాస్తవ పరిస్థి తులను, ప్రజల దైనందిన సమస్యలను గుర్తించకుండా 'అంతా బ్రహ్మాండంగా, సూపర్‌గా ఉందని అనుకోవటం...' ముఖ్యంగా మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం సూపర్ పవర్‌గా వెలిగిపోతోందని చాలామంది భ్రమ పడుతుండటం బాధాకరం. ఇటీవల ఓ ఎన్‌ఆర్‌ఐ మిత్రుడి వద్ద ఇదే విషయం ప్రస్తావనకు వస్తే...' ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇవ్వలేదు, విదేశాల్లోని నల్లధనాన్ని తేలేదు, ప్రతీ భారతీయుడి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేయలేదు, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు మద్దతు ధరల్లేవు... అందువల్ల మీరు అక్కడ కూర్చుని మోడీకి భజన చేయటం కాదు, ఇక్కడికొచ్చి వాస్తవ పరిస్థితులు తెలుసుకోండి...' అని చురకలం టించాల్సి వచ్చింది.

-కే.నరహరి

నిద్ర పట్టక...


జంధ్యాల రఘుబాబు
9849753298

ఈరోజు సెలవు కదా హాయిగా నాష్టా చేసి ఒకసారి, భోజనం చేసి ఒకసారి నిద్రపోవచ్చు కదా అని బాగా నిద్రపట్టే మనిషి మిత్రులకు సలహా ఇవ్వొచ్చు. ఉదయంపూట నిద్రపోతే రాత్రి జాగరణ చేయవలసిందే అని ఒక జీవి, నాకు రాత్రి నిద్ర పడితే చాలు ఉదయం నిద్ర గురించిన ఆశలేదు అని ఒకజీవి, నిద్రదేముంది మేలుకుంటేనే కదా ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలిసేది ఏ టీవీలోనో, సెల్లులోనో మొహం పెడితే లోక జ్ఞానమైనా వస్తుంది అని ఇంకో జీవి చెప్పొచ్చు. నిద్ర పట్టడం అన్నది ఒక వరమని, పట్టకుంటే అది శాపమని ఇంకొకరు చెప్పొచ్చు. నిద్ర పట్టడం పట్టకపోవడం శరీర శ్రమ మీదే ఆధారపడి ఉంటాయని ఇంకొకరు అనొచ్చు. ఏదేమైనా అలా నిద్ర పట్టడానికి, పట్టకపోవడానికి శారీరక, మానసిక, సామాజిక, రాజకీయ, సాంకేతిక కారణాలనేకం ఉంటాయన్నది అసలు విషయం.

శివ్ ఖేరా రాసిన ఓ పుస్తకంలో ఓ తాగుబోతుకు ఇద్దరు కొడుకులుంటారు. వాళ్లలో ఒకడు క్రమశిక్షణతో, శ్రమతో మంచి వ్యాపారవేత్తగా మారతాడు. ఇంకొకడు ఏమీ చేయక పచ్చి తాగుబోతుగా మారతాడు. ఇద్దరినీ ఇంటర్వ్యూ చేస్తాడు రచయిత. ఈ.వీ.ఎంలలో వచ్చిన ఫలితంలా ఇద్దరూ ఒకే సమాధానం చెబుతారు. అదేమంటే దానికి కారణం నా తండ్రి అని. తండ్రిని చూసి విసిగిపోయి ఒకరు, అలా తయారు కాకూడదని ఒకరు వేరువేరుగా తయారయ్యారన్నమాట. అలాగే నిద్ర గురించి కూడా ఎవరెన్ని చెప్పినా, ఔనన్నా కాదన్నా అది మనిషి మనిషికీ వేరువేరుగా ఉంటుందన్న విషయం గుర్తుపెట్టుకోవాలి.

ముఖ్యమంత్రినైనప్పటినుండి నిద్రపట్టడం లేదని ఓ నాయకమ్మణ్యుడు వాపోవచ్చు. ఆ పదవి పోయినప్పటినుండి ఎక్కువగా మేలుకొనే ఉన్నానని ఇంకో ప్ర(వృ)ద్ధుడు అనొచ్చు. వాళ్లిద్దరూ ఒకరు అయినందుకు, ఒకరు కానందుకు నిద్రపోక పోతే ఇకొకరు తానెప్పుడైతాడా ముఖ్యమంత్రిగా అని ఆలోచిస్తూ నిద్ర పట్టక దొర్లుతూ ఉండొచ్చు. కొన్ని చోట్ల అల్లుళ్లు ముఖ్యమంత్రులవుతున్నారు ఇక్కడెందుకో కొడుకులే ఆ కుర్చీ దగ్గరికి పోతున్నారని కూడా ఇంకో గిరీష్ అనుకోవచ్చు. ఇంకో చోట అటు అల్లుడు, కొడుకు కాక మరో ఉప ముఖ్యమంత్రి ఉంటే తాను తరువాత ముఖ్యమంత్రినని అతనూ అనుకోవచ్చు. ఏదేమైనా ముఖ్యమంత్రి కుర్చీ బాగుం టుంది కాని దానివెనుక ఇన్ని నిద్రలేని రాత్రులు, నిద్ర రాని మనుషులు ఉంటారన్నదే అసలు విషయం. మామూలుగా వ్యాపార లావాదేవీలు రాసేవాళ్లు ఒక డెబిట్టుకు ఒక క్రెడిట్టు ఉంటుందని చెబితే ఇక్కడ అలాంటివి ఎన్నో ఉంటాయి. ఒకరికి వచ్చే కూడిక ఇంకొకరికి తీసివేతగా కూడా ఉంటుందని అనుకోవచ్చు.



అయినా బాసూ, నిద్రాహారాల గురించి ఆలోచిస్తే ఈ రాజకీయాల్లో అస్సలుండలేవు. కాబట్టి వచ్చే ముందే నిర్ణయించుకో నీకేది కావాలో, అంతే కాని అవ్వా బువ్వా రెండూ నీకే కావాలంటె మాత్రం కుదరదు అని ఓ సీనియర్ నాయకుడు ఛోటా నాయకుడితో చెప్పే ఉంటారు. వ్యాపారంలో కాని, రాజకీయాల్లో కాని ఎప్పుడూ ఎత్తుగడలతో పోతుండాలి అంతే కాని ఎంతకు నిద్రపోయానా, ఎంతకు లేచానా అని చూసుకున్నావనుకో నీవు పైకెదగడం కష్టం అని ఆ సీనియర్ చెబుతుంటే గోడ మీదున్న కురుక్షేత్రం బొమ్మలో కృష్ణుడు అర్జునుడికి గీత చెబుతున్నట్టుగా ఫీలవుతాడు ఛోటా నాయకుడు. ఇంకా ఇప్పుడేం చూశావ్, రానురాను ఆ పార్టీలోంచి ఈ పార్టీలోకి, ఈ పార్టీలోంచి ఆ పార్టీలోకి దూకడం కూడా అలవాటవుతుంది. నీకెలా అవసరాలున్నాయో వారికీ ఉంటాయన్నది సూత్రం అంటాడు సీనియర్. అంటే ఈ పార్టీలో ఉన్నప్పుడు నిద్ర రాకపోతే ఆ పార్టీలోకి ఇలా మారుతూ ఉండాలన్నమాట అంటాడు. నీకు నిద్ర మీద ధ్యాస తప్ప పైపైకి ఎదిగిపోవాలని లేదా? ఉంటే నా మాట విను అని సీనియర్ గట్టిగా గద్దిపెడతాడు.

నీకు నిద్రపట్టిందా లేదా అన్నది కాదు అవతలివాడికి నిద్రలేకుండా చేయడం ముఖ్యం అని ఇంకోచోట రెండో కృష్ణుడు తనతో ఉన్న రెండో అర్జునుడికి బోధ చేస్తూ ఉంటాడు. వాడికీ నిద్రలేక, నాకూ లేక ఇంక సాధించిందేమిటి? నేను ఇప్పుడే ఈ రాజకీయాల్లోనుండి శాశ్వతంగా విరమించుకుంటాను అని తాతలు, తండ్రులు, సోదరులు అనే డైలాగులా చిన్న నాయకుడు భయపడితే, బాధపడితే ఇదంతా మామూలే. వాళ్లకి నిద్రలేకుండా చేసింది, మనందరికీ నిద్రలేకుండా చేసింది నేనే, రెండు పార్టీలకు ఐడియాలు ఇచ్చేది నేనే, మాటలు రాసిచ్చేది నేనే, నా ఫీజు నాకొస్తే అదే పదివేలు అన్న మాటతో నిద్రనే కాదు మెలకువ కూడా దూరమవుతుంది ఛోటా నాయకుడికి. ఇన్ని చేసీ సాధించే ఫలితమేమిటి గురువుగారూ అన్న ప్రశ్నకు సమాధానంగా మన పరపతి పెరగడం కన్న వేరే ఫలితమేం కావాలి శిష్యా అనేసరికి ఇక్కడ కూడా కురుక్షేత్రంలోని గీత ఫొటో



చూసుకుంటాడు విద్యార్థి.

నా చివరి ప్రశ్న గురువా ఎంతసేపూ ఆ పార్టీ ఈ పార్టీ, ఆ నాయకుడు, ఈ నాయకుడు అన్న మాటలే వినిపిస్తున్నాయి కాని ప్రజలు సరిగా తింటున్నారా, సరిగా నిద్రపోతున్నారా, వాళ్ల

నీకు నిద్రపట్టిందా లేదా అన్నది కాదు అవతలివాడికి నిద్రలేకుండా చేయడం ముఖ్యం అని ఇంకోచోట రెండో కృష్ణుడు తనతో ఉన్న రెండో అర్జునుడికి బోధ చేస్తూ ఉంటాడు. వాడికీ నిద్రలేక, నాకూ లేక ఇంక సాధించిందేమిటి? నేను ఇప్పుడే ఈ రాజకీయాల్లోనుండి శాశ్వతంగా విరమించుకుంటాను అని తాతలు, తండ్రులు, సోదరులు అనే డైలాగులా చిన్న నాయకుడు భయపడితే, బాధపడితే ఇదంతా మామూలే. వాళ్లకి నిద్రలేకుండా చేసింది, మనందరికీ నిద్రలేకుండా చేసింది నేనే, రెండు పార్టీలకు ఐడియాలు ఇచ్చేది నేనే, మాటలు రాసిచ్చేది నేనే, నా ఫీజు నాకొస్తే అదే పదివేలు అన్న మాటతో నిద్రనే కాదు మెలకువ కూడా దూరమవుతుంది ఛోటా నాయకుడికి.

ఆరోగ్యాలెలా ఉన్నాయి అన్నది కదా ఈ అధికారాలు, పార్టీల కర్తవ్యం అనేసరికి బడా నాయకుడు అదో మాదిరి మొహం పెట్టి... చట్టబద్దం, న్యాయబద్ధం అన్న మాటలు విన్నావా అనడుగుతాడు సీనియర్. విన్నానంటాడు శిష్య. ఇక్కడ న్యాయబద్ధంగా పనులు చేస్తూ కూచుంటే బిర్లా మందిర్ దగ్గరో, యాదగిరిగుట్ట గుడిదగ్గరో భిక్షకోసం కూచొని ఉంటారే అలా మారాలి నువ్వు. ఇక్కడ రాజకీయాల్లో చట్టబద్ధంగా ఉన్నామా లేదా అన్నదే ముఖ్యం. ఇక్కడ నీవు న్యాయబద్ధంగా ఉన్నావనుకో, తిండిలేక, సౌకర్యాలు లేక, నిద్రలేక ఎండిపోతావు. చట్టబద్ధంగా ఉంటే అన్ని సుఖాలూ ఉంటాయి, ఎప్పుడూ కాకపోయినా అప్పుడప్పుడూ నిద్రపోవచ్చు తెలుసుకో. ఇప్పుడు గురువు తల చుట్టూ దేవుళ్ల పటాల్లో ఉన్నట్టు వెలుగేదో కనిపిస్తుంది శిష్యుడికి. ఆ వెలుగుని చూసి అమాంతం నిద్రలోకి జారుకుంటాడు. ■

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీలు
- ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్
- ఫుడ్‌పాయిజన్ ఘటనలపై చర్యలకు అధికారులకు వినతులు



నవతెలంగాణ- విలేకరులు

వసతి గృహాలతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలు బంద్ అయ్యాయి. విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇటీవల వసతి గృహాలు, గురుకులాల్లో జరిగిన ఫుడ్‌పాయిజన్ ఘటనలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నేతలు డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. మిర్యాలగూడ, తిరుమలగిరి, దామరచర్ల , మునుగోడు, నకిరేకల్, చిట్యాల, వేములపల్లి, నల్లగొండ, నాంపల్లి, తదితర మండలాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్ ఓయూ క్యాంపస్‌లోని ప్రభుత్వ పాఠశాల బంద్ చేపట్టారు.

మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో వరుస ఘటనలు జరిగినా అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నారాయణపేట జిల్లాలో ఘటన జరిగిన వెంటనే డీఈవోను సస్పెండ్ చేశారనీ, తిరిగి ఆయన్ను వనపర్తి డీఈవోగా నియమించారని అన్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదన్నారు. తక్షణమే నిధులు పెంచాలని చెప్పారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానంగా గిరిజన సంక్షేమ శాఖ జీసీసీ ద్వారా నాసిరకం సరుకులను సరఫరా చేస్తున్నారని అన్నారు. జీసీసీపై విచారణ జరిపించాలని కోరారు. సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న జీసీసీ మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. డైలీవేజ్ వర్కర్లకు జీతాలు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆర్‌ఓ ప్లాంట్లన్నీ రిపేర్లలో ఉన్నాయని చెప్పారు. వాటిని మరమ్మతు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, కె అశోక్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, లెనిన్ గువేరా, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, శ్రీమాన్, నాగేందర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగజ్యోతి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విష్ణు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్, రాష్ట్ర నాయకులు ఝాన్సీ, ఆసిఫ్, ఎం నవీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.నా

ప్రజానాట్య మండలి ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి మృతి

- ఎన్నారై ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత


(ఫైల్)

తాడేపల్లి : గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణం ఉండవల్లికి చెందిన సీపీఐ(ఎం) ఏపీ సీనియర్ నాయకులు, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి (78) శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. కృష్ణానదిలో ఈతకు వెళ్లిన ఆయన నదిలో ఉండగానే గుండెపోటుకు గురయ్యారు. సహచరులు గమనించి మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్టు పరీక్షించిన వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య శివలీల, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాటక రచయిత, దర్శకుడు, నటుడు సుబ్బారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. భౌతికకాయాన్ని సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, డి.రమాదేవి, ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు, సీపీఐ(ఎం) గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఇతర నాయకులు, ప్రజానాట్య మండలి కళాకారులు, నాయకులు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. భౌతికకాయంపై ప్రజానాట్య మండలి జెండాను కప్పారు. ఆయన భౌతికకాయాన్ని వైద్య పరిశోధనల కోసం మంగళగిరిలోని ఎన్నారై ఆస్పత్రికి అప్పగించారు. కండ్లను హైదరాబాద్ ఎల్‌విఆర్ కంటి ఆస్పత్రికి అందించారు. సాయంత్రం నిర్వహించిన సంతాప సభకు ప్రజానాట్య మండలి ఏపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ అధ్యక్షతన వహించగా పి.మధు, వై.వెంకటేశ్వరరావు, ఎంవివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ తదితరులు మాట్లాడారు. సుబ్బారెడ్డి.. విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీలో చదివేటప్పుడు ఎస్ఎఫ్ఐలో పని చేశారు. అనంతరం అనేక ఆటుపోట్లను, పెత్తందార్ల దాడులను ఎదుర్కొని ఉద్యమంలో కొనసాగారు. 1980 ప్రాంతాల్లో కృష్ణాజిల్లా ఉయ్యూరు, చల్లపల్లి, దివి డివిజన్‌లో సీపీఐ(ఎం) కార్యదర్శిగా పనిచేశారు. జాషువా సాంస్కృతిక వేదిక ప్రారంభ కన్వీనర్‌గానూ విజయవాడ కేంద్రంగా పనిచేశారు. మహాకవి శ్రీశ్రీ శతజయంతి ఉత్సవాలు, సుందరయ్య కళాజాతా, వేమన విజ్ఞాన జాతా, సారా వ్యతిరేక ఉద్యమం, అక్షర కళాయాత్రలు ఆయన పర్యవేక్షణలోనే జరిగాయి. ప్రజానాట్య మండలిలో 40 ఏండ్ల ప్రయాణంలో 200 మంది కళాకారులను సీపీఐ(ఎం) సభ్యులుగా తీర్చిదిద్దారు. యువజన సంఘాల్లోనూ పని చేశారు. సుబ్బారెడ్డి మృతికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వై. కేశవరావు సంతాపం తెలిపారు. రైతు సంఘంలో 15 ఏళు ఉన్నారని, రాష్ట్ర కమిటీలో సభ్యులుగా పనిచేశారని వారు గుర్తు చేశారు. సుబ్బారెడ్డి మృతికి సాహితీస్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, హరిబాబు, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, అండ్రమాల్యాద్రి ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలు విమానాలు రద్దు

నవతెలంగాణ-శంషాబాద్

చెన్నయ్‌లో వాతావరణం అనుకూలంగా లేకపోవడం, పొగ మంచు కారణంగా శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పలు విమానాలు శనివారం రద్దయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. అక్కడి నుంచి రావాల్సిన నాలుగు విమానాలు 6ఇ 193, 6ఇ 6317, 6ఇ 341, ఎఐ 545, ఎయిర్ పోర్ట్ నుంచి నుంచి వెళ్లాల్సిన 6ఇ 598, 6ఇ 6316, 6ఇ 6007, 6ఇ 6617 విమానాలు ఆగిపోయాయి. ఉదయం 11 గంటల వరకు విమానాల రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు చెప్పారు.







అభివృద్ధిని అడ్డుకోవద్దు



(మొదటిపేజీ తరువాయి)

ఆశీర్వాదం వల్లనే రాష్ట్రానికి, పాలమూరు ప్రజలకు రుణపడి ఉన్నానని ఆయన అన్నారు. 'నాకు ముఖ్యమంత్రి పదవి ఆషామాషీగా వచ్చింది కాదు.. ఇది ఒక బాధ్యత గా గుర్తించాను' అని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నారో గమనించాలని సూచించారు. 'పదేండ్లలో వాళ్ళు ఏం చేశారో నాకంటే మీకే ఎక్కువ తెలుసు.. బీఆర్ఎస్ వాళ్ల పదేండ్ల పాలనలో రైతు రుణమాఫీ జరిగిందా?.. రైతుకు గిట్టుబాటు ధర లభించిందా?.. గుర్తు చేసుకోవాలి' అని అన్నారు. వరి వేస్తే ఉరే అని చెప్పిన ఆనాటి పెద్దమనిషి కేసీఆర్.. ఈనాడు వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు.

రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతుంటే, బీఆర్ఎస్ గుండెల్లో పిడుగులు పడుతున్నట్లుందని అన్నారు. కాళేశ్వరం లేకపోయినా, చుక్క నీరు రాకపోయినా కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల ద్వారా నీళ్లిచ్చి 66 లక్షల ఎకరాల్లో కోటి 50 లక్షల వరి ధాన్యం తెలంగాణ రైతులు పండించారని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్‌ను రూ.7500 కోట్లకు తెగనమ్మి ఐదేండ్లలో వాళ్లు రుణమాఫీకి ఖర్చు చేసింది రూ. 11 వేల కోట్లేనని అన్నారు. ఇందులో రూ. 8596 కోట్లు మిత్తికే పోయానని, రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.2500 కోట్లేనని, ఈ విషయాన్ని హరీశ్‌రావు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. హరీశ్‌రావు ఇది విను.. లెక్కలు కావాలంటే మళ్లీ చెబుతాను అని అన్నారు.

పాలమూరు రైతుల గుండెలపై తన్ని..

"పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను పల్లకిలో మోస్తే .. వారి గుండెలపై తన్ని వలసలు పెరిగేలా చేశారు. ఆనాడు పాలమూరును దత్తత తీసుకుంటా అని కేసీఆర్ అన్నారు.... కానీ పదేండ్ల ఆయన పాలనలో జిల్లాలో ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

ఇవాళ మేం నారాయణ్ పేట్ - కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామంటే మాత్రం కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. పాలమూరుకు నీళ్లు తెస్తామంటే కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు అడ్డు పడుతున్నారు. ఎవడో వచ్చి పాలమూరును దత్తత తీసుకోవడం కాదు.. మీ పాలమూరు బిడ్డనే ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు.. ఎవరి దయా దాక్షిణ్యాలు మాకు అవసరం లేదన్నారు. మాయమాటలు చెప్పే వారికి దూరంగా ఉండాలని, భూములు ఇచ్చిన వారందరికీ కావాల్సిన నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుంది" అని సీఎం భరోసా ఇచ్చారు. కుట్రలు, కుతంత్రాలకు బెదిరేవాణ్ణి కాదన్నారు. తోడేళ్ళు, పులులు ఎన్నో చూశానని, పని చేయడమే మాకు తెలుసునని అన్నారు. పనిలో పడి చేసింది చెప్పుకోలేకపోతున్నాం.. అన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని తొలగించుకుంటూ కొడంగల్ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి తీరుతానని, వలసల జిల్లా పాలమూరును ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్లతో అభివృద్ధి చేసి చూపెడతానని, వేలాది మందికి ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని రేవంత్ తెలిపారు.

మాకు ఏ బ్రాండ్ అంబాసిడర్లు అవసరం లేదన్నారు...మీరే మా బ్రాండ్ అంబాసిడర్..ఒక్కొక్క యువకుడు ఒక రేవంత్ రెడ్డిగా మారి అభివృద్ధిని ప్రజలకు చేర్చాలన్నారు. నన్ను ఆశీర్వదించండి... కుట్రలను కుతంత్రాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ,ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,పర్ణిక రెడ్డి, రాజేష్ రెడ్డి, అనిరుద్ రెడ్డి ,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెఘా రెడ్డి, ,మధుసూదన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వాకిట శ్రీహరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ కుబేరుల కోత్వాల్ వంశీకృష్ణ మిథున్ రెడ్డి షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సభా వేదిక నుంచి వర్చువల్ పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాలుగోవిడత కింద 3,13,897 మంది రైతులకు సంబంధించి రూ.2747.67 కోట్ల రుణమాఫీ చెక్‌ను రైతులకు అందజేశారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.

ఉద్యోగులకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్ల కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని సీసీఎల్‌లో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఉద్యోగులు చట్ట పరిధిలో తమ విధులను నిర్వహిస్తారే తప్ప వారికి రాజకీయాలతో సంబంధముండబోదని స్పష్టం చేశారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే వారధులు వారేనని పేర్కొన్నారు. అలాంటి తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. లగచర్లలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడులు చేయడం, నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో స్థానిక ఆర్డీవోను నిర్బంధించి దాడికి పాల్పడటం లాంటి చర్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను రెచ్చగొట్టి అధికారులపై దాడులకు తెరలేపడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు మాట్లాడుతూ ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో బదిలీ చేసిన వారిని సొంత జిల్లాలకు పంపాలని కోరారు. టీజీటీఏ ప్రధాన కార్యదర్శి పాక రమేశ్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. చిన్న చిన్న సమస్యలకు తహశీల్దార్లు, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌లపై అకారణంగా కేసుల నమోదు చేయకుండా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయానివిజ్ఞప్తి చేశారు. అద్దె వాహనాలకు చెల్లించే మొత్తాన్ని నెలకు రూ.33 వేల నుంచి రూ.50 వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, కోశాధికారి శ్రీనివాస్‌శంకర్‌రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ తదితరులు పాల్గొన్నారు.

ఫెంగల్..పరేషాన్

చెన్నై : ఫెంగల్ తుపానుతో తమిళనాడు ఉత్తర కోస్తా తీర ప్రాంతాలు విలవిల్లాడుతున్నాయి. పుదుచ్చేరి సమీపాన శనివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఫెంగల్ తుపాను తీరాన్ని తాకిందని, పూర్తిస్థాయిలో తీరం దాటడానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టవచ్చునని భారత వాతావరణ శాఖ (ఐఎండి) శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఒక బులిటెన్ విడుదల చేసింది. తుపాను తీరాన్ని దాటి దూసుకొస్తుండటంతో గంటకు 70-80 కి.మీ వేగంతో ఈదారుగాలులు వీచాయి. తుపాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీయ జిల్లాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. గడచిన 24 గంటల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురిశాయి. ఉత్తర చెన్నయ్‌లో భారీ వర్షాలతో పాటు బలమైన ఈదారుగాలులు వీశాయి. పుదుచ్చేరి, కాంచీపురం తదితర చోట్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బకింగ్ హామ్ కెనాల్‌కు వరద నీరు పోటెత్తింది.

కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదేశించారు. చెన్నైలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి సహాయక చర్యలపై ఆయన సమీక్షించారు. మరో రెండు మూడు రోజుల పాటు గాలులు, వర్షాలు ఉండొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని తమిళనాడు ముఖ్యమంత్రి చెప్పారు. వరద బాధితులను సహాయ పునరావాస కేంద్రాలకు తలరలించామని, సహాయక శిబిరాల వద్ద కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేశామని స్టాలిన్ చెప్పారు.

శ్రీలంకలో ముఖ్యంగా ఈస్టరన్ ప్రావిన్స్‌లో తుపాను బీభత్సం సృష్టించింది. పిల్లలతో సహా 15 మంది మరణించారు. వరదలకు 4,50,000 మంది నిరాశ్రయులయ్యారు. సహాయక చర్యల కోసం ఆర్మీని రప్పించారు.

ముమ్మరంగా సహాయక ఏర్పాట్లు

ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదముందని వాతావరణ విభాగం హెచ్చరించడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసింది. చెన్నయ్ విమానశ్రయంలో విమాన సర్వీసులన్నిటినీ రద్దు చేశారు. విమానశ్రయాన్ని డిసెంబరు 1వ తేదీ ఉదయం 4 గంటల వరకు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ముందుజాగ్రత్త చర్యగా చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. కారణంగా భారీ వర్షాలు కురిసే జిల్లాల్లో మొత్తం 2,229 శిబిరాలు ప్రారంభించారు. నాగపట్నం, తిరువారూర్ జిల్లాలకు చెందిన 470 మందికి పైగా ప్రజలను ఆరు సహాయ శిబిరాలకు తరలించారు. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో అధికారులు జారీ చేసిన సలహా మేరకు 4,100కు పైగా మత్స్యకార పడవలు తిరిగొచ్చాయి. వర్షానికి నేలకూలే చెట్లను తొలగించడానికి హైడ్రాలి, టెలిస్కోపిక్ పరికరాలతో సహా 489 ప్రత్యేక యంత్రాలను సిద్ధం చేశారు. రైల్వే వంతెన పనుల కోసం తాత్కాలికంగా మూసివేయబడిన గణేశపురం మినహా మిగిలిన 22 సబ్‌వేలు పని చేస్తున్నాయి. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ 329 సహాయ కేంద్రాలను సిద్ధం చేసింది. వాటిలో ఆహారం, నీరు మరియు పారిశుద్ధ్య సౌకర్యాలు ఉన్నాయి. 103 బోట్ల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మదీనాగూడ కార్పొరేట్ కాలేజీలో కీచక లెక్చరర్

- విద్యార్థినులకు అసభ్య మెసేజ్‌లు
- కళాశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన
- మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



నవతెలంగాణ-మియాపూర్

విద్యాబుద్ధులు నేర్పాల్సిన లెక్చరర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఘటన హైదరాబాద్ మదీనాగూడలోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత విద్యార్థిని, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మదీనాగూడ శ్రీ చైతన్య కాలేజీలో హరీష్ కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా విద్యార్థినులను తరగతి గదిలోకి ఒంటరిగా పిలిచి అసభ్యంగా ప్రవర్తిస్తూ.. వారి ఫోన్ నంబర్లు తీసుకొని మెసేజ్‌లు పెడుతున్నాడు. 'మీకు నాపై ఎలాంటి ఫీలింగ్స్ ఉన్నాయి. ఎప్పుడు కలుద్దాం, ఎక్కడ కలుద్దాం' అంటూ మెసేజ్‌లు పెడుతూ వేధిస్తున్నాడు. ఒకవేళ నేను చాట్ చేసినవి బయటకు వస్తే.. యాసిడ్ పోసి చంపుతాను' అని విద్యార్థినులను బెదిరించాడని విద్యార్థినులు కన్నీళ్లపర్యంతమయ్యారు. అయితే ఈ విషయాన్ని విద్యార్థినులు కాలేజీ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా లెక్చరర్‌కే వత్తాసు పలికినట్టు తెలిసింది. ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పినా, బయట చెప్పినా కాలేజీ పరువు పోతుందని, మీ జీవితమే నాశనం అవుతుందంటూ.. రోజు రోజుకూ వేధింపులు తీవ్రంగా కావడంతో చివరికి బాధిత విద్యార్థినులు లెక్చరర్ విషయం తల్లిదండ్రులకు చెప్పారు. శనివారం కాలేజీ ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న మియాపూర్ ఎస్ఐ కోన వెంకట్ కాలేజీ వద్దకు చేరుకుని విద్యార్థినులతో మాట్లాడారు. 'రికార్డుల నిర్వహణ కోసం పర్సనల్ నెంబర్ ఇవ్వాలని, లేదంటే యాసిడ్ పోసి చంపుతానని లెక్చరర్ బెదిరించారు' అని విద్యార్థినులు ఎస్ఐకి వివరించారు. బాధిత విద్యార్థినులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లెక్చరర్‌పై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : విద్యార్థి సంఘం నాయకులు

కాలేజీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె మురళీ, నితీష్, ధర్మతేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థినులపై లెక్చరర్ వేధింపులను ఖండించారు. కొద్దిరోజులుగా లెక్చరర్ వేధింపులపై విద్యార్థినులు ప్రిన్సిపాల్, కాలేజీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో లెక్చరర్ ఆగడాలు శృతిమించాయని తెలిపారు. ఇప్పటికైనా కాలేజీ యాజమాన్యం స్పందించి బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

17,643.30 ఎకరాల అటవీ భూమి స్వాధీనం

వనమహోత్సవం 84 శాతం పూర్తి

- ఎకో టూరిజం పాలసీ ఫైనల్ డ్రాఫ్ట్‌కు ఆమోదం
- టైగర్ కారిడార్‌ను కన్జర్వేషన్ రిజర్వ్‌గా గుర్తించేందుకు ప్రతిపాదనలు
- వన్యప్రాణుల దాడుల్లో సంభవించే మరణాలకు నష్టపరిహారం రూ.10 లక్షలకు పెంపు
- అటవీ శాఖ వార్షిక ప్రగతి నివేదిక విడుదల





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆక్రమణల్లో ఉన్న 17,643.30 ఎకరాలను అటవీశాఖ స్వాధీనం చేసుకున్నది. వనమహోత్సవం కింద 20.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకూ 16.75 కోట్ల మొక్కలను నాటి 84 శాతం లక్ష్యాన్ని పూర్తిచేసుకున్నది. కవ్వాల్-తడోబా టైగర్ రిజర్వుల మధ్య ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా గుర్తించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వన్యప్రాణుల దాడుల్లో ఎవరైనా చనిపోతే బాధిత కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని గతంలో ఇచ్చిన రూ ఐదు లక్షలను రూ.10 లక్షలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నది. ఎకో టూరిజం పాలసీ ఫైనల్ డ్రాఫ్ట్‌కు ఆమోదం తెలిపింది. డివిజన్ స్థాయి వరకు 'ఈ-ఆఫీస్'కార్యక్రమాన్ని అటవీశాఖ అమలు చేస్తున్నది. ఏడాది కాలానికి సంబంధించి అటవీశాఖ వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేసింది.

రాష్ట్రంలో పచ్చదనాన్ని 33 శాతానికి పెంచడమే లక్ష్యంగా 29 జూన్ 2024న సీఎం ఎ. రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో మొక్కను నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వనమహోత్సవం కార్యక్రమం ఈ ఏడాది ఇప్పటిదాకా 84 శాతం పూర్తయింది. గతానికి భిన్నంగా ఈసారి స్థానిక మొక్కల జాతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. మొక్కలు నాటిన ప్రాంతాలను పకడ్బందీగా పర్యవేక్షించేందుకు గానూ తెలంగాణ ఫారెస్ట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్, జియో ట్యాగింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నది. "తెలంగాణ హరిత నిధి" కింద రూ.41.30 కోట్లు సమకూరాయి. నర్సరీల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్స్, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి, ఎకో-టూరిజం,వనదర్శిని (విద్య, అవగాహన కార్యకలాపాలు), అగ్నిప్రమాదాల నుండి అడవుల సంరక్షణ, నియంత్రణ, నిర్వహణకు సంబంధించిన మొత్తం 12 ప్రాజెక్టుల నిర్వహణ కోసం రూ. 40.68 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.

నగర వన యోజన

కేంద్ర ప్రభుత్వం'నగర్ వన యోజన పథకం' ద్వారా తెలంగాణకు 14 నగర వనాలను కేటాయించింది. వాటి అభివృద్ధికి రూ. 18.90 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పచ్చదనం పెంపుదల, మొక్కలపై అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం పెంపుదల తదితర అంశాల నిర్వహణకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

ఎకో టూరిజం

తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ సహకారంతో ఖమ్మంలోని కనకగిరి, వికారాబాద్‌లోని అనంతగిరిలో రెండు పర్యావరణహిత పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. అదే విధంగా పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్య పద్ధతిలో మెదక్ జిల్లాలో నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కు, హైదరాబాద్‌లో నెహ్రూ జూలాజికల్ పార్కును అభివృద్ధి చేస్తున్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలోని కన్సల్టేటివ్ కమిటీ ఎకో టూరిజం పాలసీ ఫైనల్ డ్రాఫ్ట్‌కు ఆమోదం తెలిపింది.సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తర్వాత ఎకో టూరిజం పాలసీ అమల్లోకి రానున్నది.

కవ్వాల్ టైగర్ రిజర్వు నుంచి రెండు గ్రామాల తరలింపు

కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ నుంచి తొలిసారి రెండు గ్రామాలను అటవీశాఖ విజయవంతంగా తరలించింది. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయించింది. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్‌తో కలిపే 1442.26 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అటవీశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అదే సమయంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నుంచి నాలుగు గ్రామాల తరలింపు పనులు సాగుతున్నాయి.

"క్యాచ్ ది ట్రాప్" కార్యక్రమం

వన్యప్రాణుల వేట, జంతువుల అక్రమ వ్యాపారాన్ని నివారించడానికి "క్యాచ్ ది ట్రాప్" పేరుతో తెలంగాణ అటవీశాఖ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నది. ఈ ఏడాది ఇప్పటివరకూ 1061.50 కిలోల బరువున్న 1469 విద్యుత్ తీగలతో అమర్చిన వలలు, ఉచ్చులను అటవీ శాఖ గుర్తించింది. అక్రమ వేట బారి నుంచి పెద్ద సంఖ్యలో వన్య ప్రాణులను అటవీశాఖ కాపాడగలిగింది.

తునికాకు సేకరణ -'ఆన్లైన్ బీఎల్ కలెక్షన్ స్కీమ్'

తునికాకు కూలీలకు అటవీశాఖ నేరుగా వారి అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తున్నది. గతంలో కాంట్రాక్టర్లు కూలీ చెల్లించేవారు. ఈ విషయంలో కూలీలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించిన ప్రభుత్వం 'ఆన్లైన్ బిఎల్ కలెక్షన్ స్కీమ్' ను ప్రవేశపెట్టింది. 113 తునికాకు సేకరణ యూనిట్ల పరిధిలో 82,627 మంది తునికాకు సేకరణ కార్మికులు నమోదయ్యారు. వీరికిప్రభుత్వం 29.40 కోట్ల రూపాయలను ఆన్లైన్‌లోనే చెల్లించింది. మేడారం జాతరను పురస్కరించుకుని ఫిబ్రవరి నెలలో ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా వెళ్లే వాహనాలకు పర్యావరణ ప్రభావ ఫీజును ప్రభుత్వం వసూలు చేయలేదు.



లోపాలు లేకుండా భూ సర్వే నిర్వహించాలి

- పట్టాల పంపిణీకి సిదమవ్వాలి : ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన భూ సర్వేను సత్వరమే పూర్తి చేసి సంబంధిత రైతులకు పట్టాల పంపిణీకి సిద్ధం చేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్ విజయ విహార్ అతిథిగృహం సమావేశ మందిరంలో సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డితో కలిసి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు తిరుమలగిరి మండలం పరిధిలో నిర్వహించిన భూ సర్వేపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమలగిరి మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని నిర్వహించిన భూసర్వే 90 శాతం వరకు పూర్తయిందన్నారు. ఈ సర్వేను పూర్తిచేసి త్వరలోనే రైతులకు పట్టాలు పంపిణీ జరిగే విధంగా అధికారులు సిద్ధం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏడి శ్రీనివాస్, తహసీల్దారులు కృష్ణయ్య, సరోజ పావని, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ యూనివర్సిటీని యూజీసీలో చేర్చాలి

- మహిళా విశ్వవిద్యాలయం వద్ద విద్యార్థినుల ఆందోళన



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని యూజీసీలో చేర్చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు శనివారం కళాశాల మెయిన్ గేటు వద్ద పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కోఠి మహిళా కళాశాలను తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ మహిళా యూనివర్సిటీగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంగా పేరు మార్చారని తెలిపారు. అయితే, తమకు తెలంగాణ మహిళా యూనివర్సిటీగా ఐడీ కార్డు ఇస్తున్నారని, ఇక సర్టిఫికెట్లలో ఎలా ఇస్తారో తెలియక గందరగోళంగా ఉందన్నారు. ఇంతవరకు యూజీసీలో చేర్చలేదని, తమ డిగ్రీ పూర్తి అవుతున్న నేపథ్యంలో తమకు ఏ ప్రాతిపదికన సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. తమ భవిష్యత్ ఆయోమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని యూజీసీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న వీసీ సూర్య ధనుంజయ్ అక్కడికి చేరుకొని విద్యార్థినులను సముదాయించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బోల్తా పడిన టమాటా వాహనం

- టమాటాల కోసం ఎగబడిన జనం



నవతెలంగాణ-కోదాడరూరల్

టమాటా లోడుతో వెళ్తున్న బొలేరో వాహనం బోల్తా పడటంతో జనం ఎగబడి తీసుకెళ్లారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని చిమ్మిర్యాల క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారి-65పై శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కర్నూలు నుంచి జగ్గయ్యపేట రైతు మార్కెట్‌కు టమాటా లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం ముందు వైపు ఉన్న బంపర్ ఊడిపోవడంతోపాటు డ్రైవర్ కంట్రోల్ చేయలేకపోవడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. కానీ టమాటాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి పోయాయి. వాహనదారులు, స్థానికులు ఎగబడి టమాటాలను తీసుకెళ్లారు.

అమెరికాలో కాల్పులు.. ఖమ్మం విద్యార్థి మృతి

- ఆరు నెలల కిందట వెళ్లిన సాయితేజ
- కాన్‌కోర్డియా యూనివర్సిటీలో ఎంఎస్
- షాపింగ్‌మాల్‌లో పనిచేస్తుండగా ఘటన



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాకు చెందిన ఓ విద్యార్థి అమెరికాలో జరిగిన కాల్పుల్లో మరణించాడు. ఆరు నెలల కిందటే ఎంఎస్ కోసం వెళ్లిన విద్యార్థి దుండగుల కాల్పుల్లో మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు- వాణి నగరంలోని రాపర్తినగర్‌లో నివాసం ఉంటున్నారు. వారికి కుమార్తె ప్రియ, కుమారుడు సాయితేజ సంతానం. ఉన్నత చదువుల కోసం పిల్లలు ఇద్దరినీ అమెరికా పంపించారు. కుమార్తె ప్రియ నాలుగు సంవత్సరాలుగా అమెరికాలోని న్యూజెర్సీలో నివాసం ఉంటోంది. కుమారుడు సాయి తేజ(22) ఈ ఏడాది జూన్ 23న అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలో కాన్‌కోర్డియా యూనివర్సిటీలో ఎంఎస్ చదువు కోసం వెళ్లాడు. సాయి తేజ విస్కాన్సిన్‌లో మిల్వాకీ షాపింగ్ మాల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ చదువుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి కొంత మంది దుండగులు షాపింగ్ మాల్‌లోకి వచ్చారు. సాయి తేజను డబ్బులు డిమాండ్ చేశారు. తన వద్ద ఉన్న నగదు ఇచ్చినప్పటికీ దుండగులు కాల్పులు జరపడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బంధుమిత్రులు, కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఖమ్మంలో వారి ఇంటివద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. సాయితేజ అందరితో కలిసిపోయి సరదాగా ఉండేవారని బంధువులు, స్థానికులు గుర్తు చేసుకున్నారు. సాయి మరణం జీర్ణించుకోలేకపోతున్నామని కన్నీటిపర్యతమయ్యారు.

సమగ్ర సర్వేలో మంత్రి కొండా సురేఖ వివరాలు నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర సర్వేలో అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ వివరాలు నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలకనుగుణంగా త్వరగా సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్‌లోని తన నివాసంలో జరిగిన సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేయించుకున్నారు.

కృష్ణా, గోదావరి నీటి వాటాల్లో రాజీ లేదు

- సీఎం రేవంత్ స్పష్టీకరణ
- ట్రిబ్యునల్‌లో పక్కాగా వాదనలు వినిపించాలి
- సన్నద్ధం కావాలంటూ అధికారులకు ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలను కచ్చితంగా దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం వాటిల్లకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలు, రికార్డులు, ఉత్తర్వులు సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను, న్యాయ నిపుణులను అప్రమత్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఆశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితి, కష్ణా గోదావరి జలాలపై ఉన్న అంతర్రాష్ట్ర వివాదాలు, నీటి వాటాల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల నీటి వాటాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయించాల్సి ఉంది. ఈ ట్రిబ్యునల్ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభిప్రాయాలను, ఆధారాలను మాత్రమే సేకరించింది. త్వరలోనే ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్రాలు తమ వాదనలు వినిపించాల్సి ఉంటుందనీ, ఆ తర్వాత ట్రిబ్యునల్ నిర్ణయం వెలువడుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించి ఇప్పటివరకు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు, ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను ఇప్పటికే ట్రిబ్యునల్‌కు సమర్పించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ఇచ్చిన నివేదికలన్నింటినీ వరుస క్రమంలో సిద్ధంగా ఉంచుకోవాలనీ, వాటి ఆధారంగా ట్రిబ్యునల్ ఎదుట పకడ్బందీగా వాదనలు వినిపించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ నీటి సూత్రాల ప్రకారం నదీ పరివాహక ప్రాంతాన్ని బట్టి అదే దామాషా ప్రకారం నీటి కేటాయింపులు ఉండాలి.కృష్ణా, పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉండగా.. ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అదే వాదనల ప్రకారం 1005 టీఎంసీల్లో 70 శాతం నీటి వాటా తెలంగాణకు దక్కేలా వాదనలు వినిపించాలని సీఎం అధికారులను ఆదేశించారు. పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ కృష్ణా డెల్టాకు వినియోగిస్తున్నందున, వాటికి బదులుగా నాగార్జునసాగర్ ఎగువన 45 టీఎంసీలు తెలంగాణకు నీటి కేటాయింపులున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఆ నీటి వాటాను ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకునే ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ ఇప్పటివరకు పూర్తి చేయనందున, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల నిర్ణయాలను ఎందుకు పట్టించుకోవాలని సీఎం ప్రశ్నించారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ పూర్తయ్యేవరకు గోదావరి, కష్ణా బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని సీఎం అధికారులకు సూచించారు. వివిధ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా జలాల్లో కోటాకు మించి ఎక్కువ నీటిని ఏపీ తరలిస్తున్నదనే చర్చ జరిగింది. నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా లెక్కించే టెలీమెట్రీ విధానంతో దీనికి అడ్డుకట్ట వేసే వీలుందని అధికారులు సీఎంకు వివరించారు. టెలీమెట్రీ పరికరాలకయ్యే రూ.12 కోట్లు రెండు రాష్ట్రాలు చెరి సగం చెల్లించాలని అధికారులు సీఎంకు వివరించారు. అవసరమైతే మొత్తం డబ్బులు ముందుగా భరించి టెలీమెట్రీ అమల్లోకి తీసుకురావాలనీ, ఏపీ ఇచ్చినప్పుడు రీయింబర్స్ చేసుకోవాలని సీఎం సూచించారు. నీటి వినియోగం విషయంలో జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా పై ఉన్న ప్రాజెక్టులన్నింటి ద్వారా ఏ రాష్ట్రం ఎన్ని నీళ్లు వాడుకుంటుందో లెక్కలు తీయాలని ఆదేశించారు. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు, బంకచెర్ల హెడ్ రెగ్యులేటరీ, తెలుగు గంగ, కేసీ కెనాల్, హంద్రీ నివా, గాలేరు నగరి, వెలుగోడు ప్రాజెక్టుల నుంచి ఎంత నీటిని తరలిస్తున్నారనే వివరాలన్నీ రికార్డు చేయాలని చెప్పారు.

సీతారామ ప్రాజెక్టు, సమ్మక్క బ్యారేజీకి అవసరమైన అనుమతులు తీసుకోవాలనీ, పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన పనులన్నీ తొందరగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, నీటి వాటాలకు సంబంధించి సమర్థంగా వాదనలు వినిపించేందుకు 2014 నుంచి ఇప్పటివరకు ఉన్న జీవోలు, తీర్పులే కాకుండా.. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవోలు, మెమోలు, ప్రాజెక్టుల డీపీఆర్‌లు, అప్పటి నుంచి నీటి వాటాల్లో తెలంగాణకు జరిగిన నష్టాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. వీటి ఆధారంగా అన్ని వేదికలపై తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేలా సమర్థమైన వాదనలు వినిపించాలని సూచించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వైద్యనాథన్, ఏజీ సుదర్శన్‌రెడ్డి, ఏజీ రజనీకాంత్‌రెడ్డి, ప్రభుత్వం తరఫు న్యాయవాది ఖుష్ వోరా, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, సీఎం సెక్రెటరీ మాణిక్‌రాజ్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ పాల్గొన్నారు.

అభ్యాసం, నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ

- డీఆర్‌డీఓ చైర్మెన్ డా.సమీర్ వి కామత్
- ఘనంగా ఎన్ఐటీ వరంగల్ 22వ స్నాతకోత్సవం
- విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం
- 11 మందికి బంగారు పతకాలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్యాభ్యాసం ఒక్కరోజుతో ముగియదని, నేర్చుకోవడం నిరంతరం కొనసాగుతుందని డీఆర్‌డీఓ చైర్మెన్ డాక్టర్ సమీర్ వి కామత్ అన్నారు. వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో శనివారం 22వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ చైర్మెన్ డాక్టర్ సమీర్ వి కామత్ చేతుల మీదుగా 1875 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అందులో 11 మంది విద్యార్థులు బంగారు పతకాలు అందుకున్నారు. ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్, పీజీ విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఎన్ఐటీ ఇన్‌స్టిట్యూట్ హెల్త్ సెంటర్‌ను డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్, డీఆర్‌డీఓ చైర్మెన్ డాక్టర్ సమీర్ వి కామత్ ప్రారంభించారు. జాతీయ గీతం ఆలాపన అనంతరం ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ కాన్వకేషన్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సమీర్ వి కామత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల నుంచి గ్రాడ్యుయేట్ అవటం విద్యార్థుల అదృష్టమన్నారు. దేశ నిర్మాణానికి సహకరించే బాధ్యత కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. నిట్ వరంగల్ పూర్వ విద్యార్థులు, డీఆర్‌డీవో సహా ప్రపంచవ్యాప్తంగా విభిన్న రంగాల్లో సహకరిస్తున్నారన్నారు. డీఆర్‌డీవోలో తన మొదటి బాస్ నిట్ వరంగల్‌కు చెందిన పూర్వ విద్యార్థి అని, ఆయన మార్గదర్శకత్వం వల్లే నేడు ఇక్కడ ఉన్నానని చెప్పారు. మీరు ఆనందించే పనిని మీరు గ్రహిస్తే, మీరు బాగా పని చేసే అవకాశం ఉందని తెలిపారు. డీఆర్‌డీఓ 1958లో ఏర్పడిందని, ఇది రక్షణ మంత్రిత్వ శాఖ ఆర్‌డి విభాగం అని, క్షిపణి సాంకేతికత విషయానికి వస్తే ఒక దేశంగా మనం ప్రపంచంలోని అగ్రగామిగా ఉన్నామని వివరించారు. దేశవ్యాప్తంగా 15 విద్యాసంస్థల్లో 15 డీఆర్‌డీవో అకడమిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించామని తెలిపారు. డీఆర్‌డీవోకి భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని, మీలో కొందరు దీనిని ఎంచుకోవాలని సూచించారు.

నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. కాన్వకేషన్ అనేది గ్రాడ్యుయేషన్ విద్యార్థులు, తల్లిదండ్రుల కలలు కనే కార్యక్రమం అని అన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యార్థులు సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించడం ద్వారా పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని సూచించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 300 కంపెనీలు వచ్చాయని, గతేడాది ఇనిస్టిట్యూట్ నుంచి అత్యధికంగా రూ.88 లక్షల ప్యాకేజీ తీసుకున్న విద్యార్థులు ఉన్నారని చెప్పారు. సమర్థవంతమైన పాలన కోసం నిట్ వరంగల్‌లో నవంబర్ 2023 నుంచి ఇ-ఆఫీస్ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు.ఈ కాన్వకేషన్‌లో మొత్తం 1875 మంది అభ్యర్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 147 మంది పీహెచ్‌డీ., 539 మంది ఎంటెక్, 154 మంది ఎంఎస్సీ, 22 మంది ఎంబీఏ, 55 మంది ఎంసీఏ డిగ్రీ గ్రహీతలు, 949 మంది బిటెక్ డిగ్రీ అవార్డు గ్రహీతలు, జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) అనుగుణంగా నిష్క్రమణ విధానంలో మరో 9 డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సంవత్సరం కాన్వకేషన్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌కి చెందిన మంజిమా కర్మాకర్ ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. మనీషా వర్షినీ, ఎంసిఏ, అన్ని పిజి ప్రోగ్రామ్‌లలో టాపర్‌గా నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు. అరుణ్ కుమార్, కెమిస్ట్రీ, ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్‌కి రోల్ ఆఫ్ ఆనర్‌ను అందుకున్నారు.

కౌలు రైతులను గుర్తించాలి

- 4న ఇందిరాపార్కు వద్ద 'ప్రజా దర్బార్'
- రైతు పండుగలో కౌలు రైతుల సంగతేంటి? : రాష్ట్ర ప్రభుత్వానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రశ్న



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కౌలు రైతుల గుర్తింపు కోసం ఈ నెల 4న ఇందిరాపార్క్ వద్ద రైతు సంఘాల 'ప్రజా దర్బార్' ధర్నా నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చింది. రైతు పండుగలో కౌలు రైతుల మాటేంటని ప్రశ్నించింది. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు టి. సాగర్ (తెలంగాణ రైతు సంఘం), విస్సా కిరణ్ (రైతు స్వరాజ్య వేదిక), ప్రభులింగం (తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం), వి. ప్రభాకర్ (ఏఐకేకేఎస్), ఆర్.వెంకట్రాములు (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం), జక్కుల వెంకటయ్య (తెలంగాణ రైతాంగ సమితి), బి. కొండల్ (రైతు స్వరాజ్య వేదిక), మూడ్ శోభన్ తదితరులు ప్రజాదర్బార్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందుకు అప్పటి టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ కౌలు రైతులకు రాసిన బహిరంగ లేఖ కాపీలను మీడియాకు విడుదల చేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించి, వారికి పథకాలన్నీ అందిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో పొందుపరిచిందనీ, వెంటనే కౌలు రైతులను గుర్తించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం వందలాది కౌలు రైతులు ఈనెల 4న హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కౌలు రైతులు తమ సమస్యలను ప్రముఖులతో కూడిన జ్యూరీ ముందు వినిపిస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయాలో నిర్దిష్టమైన తీర్పు ఇస్తారని వివరించారు. 2011లో కాంగ్రెస్ తెచ్చిన భూ అధీకృత సాగుదారుల చట్టం తీసుకొచ్చిందన్నారు. ఆ చట్టం ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మళ్ళీ ఇస్తుందని చెప్పారు. రైతు భరోసాతోపాటు ఇతర పథకాలను, పంట రుణాలను కూడా అందిస్తుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగలో కౌలు రైతులకు భాగం లేదా? అని ముఖ్యమంత్రి, మంత్రులను ప్రశ్నించారు. రాష్ట్రంలో 22 లక్షలకు పైగా ఉన్న కౌలు రైతులను గుర్తించినప్పుడే నిజమైన రైతు పండుగ అని అన్నారు. రైతు ఆత్మహత్యల్లో 75 శాతం కౌలు రైతులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని గుర్తించి, తగిన న్యాయం చేయడం ద్వారానే ఆత్మహత్యలను ఆపగలమని స్పష్టం చేశారు.

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ హఠాన్మరణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్ హఠాన్మరణం చెందారు. శనివారం సాయంత్రం గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను నిర్వర్తించారు. ప్రస్తుతం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. బాలమల్లేష్‌కు భార్య వందన, కుమారుడు నిషాంత్, కుమార్తె నికిత ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాప్రాల్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో 1966, జూన్ 15న ఆయన జన్మించారు. ఆయన ఐదేండ్ల ప్రాయంలోనే తండ్రి సాయిలు మరణించడంతో తల్లి మల్లమ్మ అన్నీ తానై పెంచారు. బాలమల్లేష్ విద్యార్థి దశలో తన ఉద్యమ సహచరురాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఎఆర్ దేవరాజ్ కుమార్తె వందనను వివాహం చేసుకున్నారు. విద్యార్థి దశలో సికింద్రాబాద్ న్యూ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థి ఉద్యమం, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులయ్యారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)లో చేరారు. అభ్యుదయ భావాలు కలిగిన బాలమల్లేష్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవలే ఆయన సీపీఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. హన్మకొండలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశాల్లో బాలమల్లేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితికి ప్రధాన కార్యదర్శిగా, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలకు పార్టీ నుంచి నిర్మాణ బాధ్యుడిగా వివిధ బాధ్యతలను నిర్వహించారు. బాలమల్లేష్ గుండెపోటుతో మరణించడం పట్ల సీపీఐ, సీపీఐ(ఎం), ఇతర వామపక్ష పార్టీలకు చెందిన నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శులు కె నారాయణ, అజీజ్‌పాషా, రామకృష్ణ పాండా, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, వలీ ఉల్లా ఖాద్రీ, పుట్ట లక్ష్మణ్, కె ధర్మేంద్ర, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, నీటిపారుదల రంగ నిపుణులు టి లక్ష్మీనారాయణ, తెలంగాణ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, సీపీఐ ఏపీ కార్యదర్శి కె రామకృష్ణ, ఏఐటీయూసీ ఏపీ ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవివి ప్రసాద్, జి ఈశ్వరయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

బాలమల్లేష్ అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ గ్రామంలోని శ్మశానవాటికలో జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అంతకు ముందు కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజల సందర్శనార్థం బాలమల్లేష్ భౌతికకాయాన్ని ఆదివారం మధ్యాహ్నం ఒకటి నుంచి మూడు గంటల వరకు హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఉంచుతారు. అనంతరం బాలమల్లేష్ అంతిమయాత్ర హిమాయత్‌నగర్ నుంచి యాప్రాల్ వరకు కొనసాగనుంది.

పత్తి గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ పత్తిగా గుర్తింపు

- పూర్తిగా దగ్ధమైన గోదాం..
- సీసీఐకి దాదాపు రూ.52కోట్ల ఆస్తి నష్టం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పత్తి గోదాంలో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన పత్తి దగ్ధమైంది. వివరాల్లోకెళ్తే.. మేడ్చల్ మండలం పూడూరు గ్రామ పరిధిలోని గోసాయిగూడలో మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. గోదాం గేటుకు వెల్డర్ మరమ్మతులు చేస్తుండగా నిప్పు రవ్వలు ఎగిరి పత్తి గోదాంలో పడటంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి జె.కృష్ణ ఆధ్వర్యంలో జీడిమెట్ల, తుర్కపల్లి, చర్లపల్లి, సనత్‌నగర్, మల్కాజిగిరి కేంద్రాల్లోని 8 ఫైర్ ఇంజిన్లు, 40మంది సిబ్బందితో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో గోదాం పూర్తిగా దగ్ధమై కూలిపోయింది. అందులో నిల్వ ఉంచిన పత్తి పూర్తిగా కాలిపోయింది.

కాలిపోయిన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదిలాబాద్ బ్రాంచ్‌కు చెందినదిగా గోదాం నిర్వాహకులు తెలిపారు. సీసీఐకు దాదాపు రూ.52 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్టు చెప్పారు. ఘటన స్థలాన్ని మేడ్చల్ సీఐ అద్దని సత్యనారాయణ పరిశీలించారు.

అగ్నిమాపక నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం వల్లే.
జిల్లా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ జె.కృష్ణ

గోదాం నిర్వాహకులు సరైన అగ్నిమాపక నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని జిల్లా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ జె.కృష్ణ తెలిపారు. ముందుగా శామీర్‌పేట ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను ఆర్పేలోపే గోదాం మొత్తం వ్యాపించి పూర్తిగా కూలిపోయిందన్నారు. గోదాం చుట్టు పక్కల మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వెనుక వైపు ఉన్న సాల్వెంట్ కంపెనీ నిర్వాహకులను తక్షణమే ఖాళీ చేయాలని సూచించినట్టు తెలిపారు. కంప్రెస్డ్ కాటన్ కావడం వల్ల వాటర్ పై లేయర్‌కు మాత్రమే వెళ్లి తిరిగి మంటలు చెలరేగాయని చెప్పారు.

కీచకుడు.. ఈ ఉపాధ్యాయుడు !

- కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్
- నిడమనూరు ఆదర్శ పాఠశాలలో ఘటన : బాలికలతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి భేటీ



నవతెలంగాణ - నిడమనూరు

గురువుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల కీచకుడిగా మారాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో శనివారం వెలుగుచూసింది. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సోషల్ టీచర్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను తాకరాని చోట తాకుతూ ఇబ్బంది పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. టీచర్ నిర్వాకం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు వచ్చిన ఆ ఉపాధ్యాయున్ని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ నిర్మలను వివరణ కోరగా, విద్యార్థినులు చెప్పిన వివరాలపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి చర్చించామని, ప్రతి ఉపాధ్యాయుడూ జాగ్రత్తలు పాటించాలని సూచించామని తెలిపారు.

విద్యార్థినులతో ఎమ్మెల్యే జయవీర్ భేటీ

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపించి తగిన ఆధారాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠిని ఫోన్‌లో కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయున్ని తాత్కాలికంగా విధుల నుంచి తప్పించాలని, ఆరోపణలు నిజమైనట్టు తేలితే కఠిన చర్యలకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హామీ మేరకు తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-మలక్‌పేట్

నియోజకవర్గంలోని ముసారంబాగ్‌లో రూ 1.50 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే బలాల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. త్వరగా పనులు పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముసారంబాగ్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోశయ్యకు నివాళులర్పించిన ఉప్పల



నవతెలంగాణ- నాగోల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి వేడుకలను శనివారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. బల్కంపేటలోని ఆయన పెద్ద కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావుతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలకు చెందిన లబ్దిదారులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో శనివారం కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్‌తో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో పెండ్లి పందిరిలోనే చెక్కుల పంపిణీ జరిగితే వారికి మరింత తోడ్పడుతుందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అర్హులు కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న ముఖ్యమంత్రి ఇపుడు ఆ ఊసే ఎత్తడం లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పక్కదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఇంకా ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా ఇవ్వాలి

నూతన కానిస్టేబుల్స్‌కు దిశా నిర్దేశం చేసిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ- నాగోల్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా ఇవ్వాలని, విధులను నిజాయితీతో నిర్వర్తించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. నాగోలులోని పీఎంఆర్ ఫంక్షన్ హాల్లో నూతన కానిస్టేబుల్స్‌కు శనివారం కమిషనర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరుతున్న నూతన కానిస్టేబుల్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. రాచకొండ నుండి 265 సివిల్ , 466 ఏఆర్ కలిపి మొత్తం 731 మంది సెలక్టు అయినట్టు తెలిపారు .పోలీసు శాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని చెప్పారు. పోలీసు శాఖలో ఏ హొదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుల్స్‌కు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ, సహకారాలు అందుతాయని భరోసా ఇచ్చారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో రాచకొండ పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ సునీత, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, డీసీపీ ఎస్ఓటీ 2 మురళీధర్, అడిషనల్ డీసీపీ సీ.ఎస్.డబ్ల్యూ వెంకట్ రెడ్డి, అడిషనల్ డీసీపీ శ్యాంసుందర్, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, హెడ్ క్వార్టర్ ఏసీపీలు ఇమాన్యుల్, సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





పదవీ విరమణ పొందిన

అధికారులకు ఘనంగా సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాలల్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను శనివారం ఘనంగా సత్కరించారు. పదవీవిరమణ పొందిన వారిలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ ఎస్.పోచయ్య, సీసీఆర్బీ ఎస్ఐ ఎం. ప్రభులింగం, సీసీఎస్ ఎల్.బి నగర్ ఏఎస్ఐ ఆర్.భరత్ రెడ్డి, భువనగిరి హెడ్ క్వార్టర్స్ హెడ్ కానిస్టేబుల్, ఎండీ సాదిక్ అలీవున్నారు. నేరేడ్ మెట్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు.

పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏవో అకౌంట్స్ సుగుణ, సీఏవో అడ్మిన్ పుష్ప రాజ్, ఏసీపీ సీసీఆర్బీ రమేష్, ఎస్టేట్ ఆఫీసర్ నాయుడు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.భద్రారెడ్డి, జి.కృష్ణారెడ్డి ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్ సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ సీనియర్ సిటిజన్ సభ్యులు, ఖాద్రి కాలనీ సభ్యులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అగ్రికల్చర్ కాలనీలో గతంలో సీనియర్ సిటిజన్ భవన్ సభ్యుల కోసం స్లాబ్ వేయడం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న ఆ నిర్మాణంలో గోడలు నిర్మించి.. దానిమీద మరో అదనపు అంతస్థు నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఖాద్రి కాలనీ నందు కొన్ని గల్లీల నందు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘుమారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, హరివర్ధన్, అల్వాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మణిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.





లార్డ్స్ శ్రీ విద్యా వాణి

పాఠశాలలో 'క్రీడో' కార్యక్రమం





నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట ఆర్ఎస్ రెడ్డి నగర్‌లోని లార్డ్స్ శ్రీవిద్యా వాణి పాఠశాలలో శనివారం 'క్రీడో' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. విద్యను మరచిపోవడం జరగదని, అందుకే లార్డ్స్ విద్యా సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని(క్రీడో) అవలంబిస్తుందని తెలియజేశారు. తర్వాత చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ కిషన్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్మన్ ఘాట్‌లో

'సేఫ్ ఇండియా' ర్యాలీ



నవతెలంగాణ - చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 'స్మార్ట్ లివింగ్' పోగ్రాంలో భాగంగా 'సేఫ్ ఇండియా' పేరుతో శనివారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ సూచనలు, సలహాలు తెలియజేసి.. హెల్మెట్ లేని వాహనదారులకు పూలు ఇచ్చి రోడ్డు భద్రత గురించి వివరించారు. అనంతరం ఎల్బీనగర్ ట్రాఫిక్ ఎస్ఐ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రత నివారణపై అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఫోన్లో మాట్లాడకూడదన్నారు. ఈ ర్యాలీలో ఎ.జి.యం సతీష్, ఆర్.ఐ. రవీందర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ రఘువంశీ, పిన్సిపాల్ ఫణీమాధవి, వైప్ పిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ వెంకటరమణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలలో

సైన్స్ పరంగా ఆరోగ్య సూత్రాలు



చిలుక ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

అయ్యప్ప మాలలో సైన్స్ పరంగా ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయని యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి శబరిమలకి కాలినడకన వెళ్లి తిరిగి వచ్చిన ఆర్కేపురం డివిజన్‌కు చెందిన యాల్లాస్కంపేట మహేష్‌ను శనివారం యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల వేయడం ద్వారా ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తుందని అభిప్రాయపడ్డారు. చెడు అలవాట్లకు దూరంగా ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్న అయ్యప్ప మాల ధరించడం ఉత్తమమైన మార్గం అన్నారు. మారుతున్న కాలంలో మనిషి ఎన్నో వ్యసనాలకు బానిస అవుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. అయ్యప్ప మాల ధరించడం ద్వారా మానవుడు మానసికంగా, శారీరకంగా ఎంతో ఉత్తేజాన్ని పొందుతాడని వివరించారు. అయ్యప్ప మాలలో సైన్స్ పరంగా ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు. మహేష్‌ను సత్కరించిన వారిలో మామిడి రామకృష్ణ గౌడ్, పెద్దపూర సైదులు, పగడాల శ్రీశైలం, శివ, వట్టికోట అనిల్, ప్రశాంత్, అనుదీప్, క్రాంతిరెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యను పరిష్కరించకపోతే నిరసనకు దిగుతాం

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే జలమండలి కార్యాలయం ఎదుట నిరసనకు దిగుతామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హెచ్చరించారు. కాలనీవాసుల సమాచారంతో డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీలో నెలకొన్న తాగు నీటి సమస్యను కార్పొరేటర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల ముందే రాఘవేంద్ర కాలనీలో తాగు నీటి సరఫరా సరిగ్గా రావడం లేదని జలమండలి ఉన్నత అధికారులకు తెలిపినప్పటికీ వారి నుండి కనీస స్పందన రాలేదని మండిపడ్డారు. మరోసారి వెంటనే జలమండలి ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్టు తెలిపారు. కార్పొరేటర్ వెంట జలమండలి లైన్‌మాన్ నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘం హరినాథ్ బాబు, సంఘీ అశోక్, చిన్న శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రావు, హేమంత్, శ్రీనివాస్ గౌడ్, లింగ రెడ్డి, రామ్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బండి రాజు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా శనివారం డా.బండి రాజు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల ఉన్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. సంగి రమేష్ మాట్లాడుతూ 2018 నుండి ఆగష్టు 2024 వరకు ఇదే డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులుగా సేవలందించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు, కళాశాల అభివృద్ధిలో కీలక భూమికను పోషించారని, ఆగస్టులో జరిగిన సాధారణ బదీలలో ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జనగామకు బదిలీపై వెళ్ళి తిరిగి పదోన్నతిపై మళ్లీ మల్కాజిగిరికి రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, కళాశాల నూతన ప్రిన్సిపాల్ డా బండి రాజుకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన కళాయాత్ర'



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024"లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి' కళాకారుల 2 బృందాలు "ప్రజా పాలన కళాయాత్ర" శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మండలం గౌడవల్లి, పూడూర్, గుండ్ల పోచంపల్లి మున్సిపాల్టీ పరిసర ప్రాంతాలు, కీసర మండలం అంకిరెడ్డిపల్లి (దమ్మాయిగూడ మున్సిపాల్టీ), కీసర, కీసర దాయార మున్సిపల్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 3వ మహా సభలను ఈనెల 7,8 తేదీల్లో ప్రగతి నగర్ కుత్బుల్లాపూర్‌లో నిర్వహించనున్నారని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సీపీఐ(ఎం) పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, డీజీ నరసింహారావు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఎస్. నాగరాజు, పెద్ద స్వామి, వై.వెంకటేశ్వర్లు, ఎన్.పద్మ, ఊర్మిళ, ఉపేందర్ భీష్మాచారి, నాయకులు బాలయ్య, వెంకటేష్, మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు తయారు చేసే వ్యక్తి అరెస్ట్

- రూ.30లక్షలు విలువ చేసే డ్రగ్స్ పట్టివేత
- పరారీలో మరో ఏడుగురు



వివరాలు మీడియాకు తెలుపుతున్న డీసీపీ

నవతెలంగాణ-మేడ్చల్

అక్రమంగా డ్రగ్ తయారు చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సత్యనారాయణ కుత్బుల్లాపూర్, షాపూర్‌లో నివాసం ఉంటూ యాదగిరి గుట్టలోని శ్రీ యాదాద్రి లైఫ్ సైన్సెస్‌లో గత ఏడేండ్లుగా డ్రగ్ తయారు చేస్తున్నాడు. మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, మేడ్చల్ పోలీసులు కలిసి డ్రగ్ అమ్ముతున్నారనే పక్కా సమాచారంతో సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. కాగా వారి వద్ద నుండి 1 కేజీ డ్రగ్‌తో పాటు 2మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 8మంది ఉన్నారని 7మంది పరారీలు ఉన్నట్లు డీసీపీ వెల్లడించారు. డ్రగ్స్ కార్యకలాపాలపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్య ఫౌండేషన్, గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్, మాథ్స్ విభాగాల్లో రంగోలి కాంపిటీషన్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు సైన్స్, మాథ్స్ విభాగాల్లో విజ్ఞానాన్ని మెరుగుపరచాలని పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కాంపిటీషన్‌లో తిరుమలానగర్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం శుభపరిణామం అని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థలకు, పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానకి కుమారి, మాధవి, కృష్ణమూర్తి, పద్మ, కవిత, దేవి, శ్రీలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి వరం : పరమేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

పేదలకు సీఎం సహనిధి వరంలాంటిదని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద ముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీకి చెందిన వంశీ అనారోగ్యానికి గురికావడంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కిరణ్ పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించి బాధితుడికి మంజూరైన ఎల్‌వోసీ రూ.1,60,000 చెక్కు అందజేశారు. పి. హారికకు రూ. 2,50,000, ఉమదేవికి రూ. 1,50,000 విలువ చేసే ఎల్‌వోసీ పత్రాలను బాధితుల కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో తౌఫిక్, రఫీక్, తుమ్మల దేవిరెడ్డి, అలీమ్,అన్వర్, హనుమంత్ తదితరులున్నారు.

గడ్డం లక్ష్మీప్రసన్న చిత్రపటానికి ఉప్పల్ ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి సతీమణి గడ్డం లక్ష్మీ ప్రసన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు శనివారం ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అధ్యక్షతన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్స వాలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్యం పనులకు, అర్బన్ డేలో భాగంగా 1 డిసెంబర్ 2024 నుండి 9 డిసెంబర్ 2024 వరకు రోజువారీ కార్యక్రమాలను విజయవంతం చేయలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తా మని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సి పాలిటీ లోని 7వ వార్డు ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.7లక్షల 50 వేలతో చేపడుతున్న భూగర్భ డ్రయినేజీ పనులకుమ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో మున్సిపాలిటీని మరింతగా అభివృద్ధి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గూడూరు సవిత ఆంజనేయులు గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల, నాణ్యమైన విద్యను బోధించి, ఎంతోమంది విద్యార్థులను గొప్ప ప్రయోజకులుగా తీర్చిదుకుగాను లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించడంతో అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కళాశాలలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెఫరండమ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, కరస్పాండెంట్ రెఫరెండమ్ బ్రదర్ జాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ్ ప్రకాష్ మాట్లాడుతూ న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపుతో కళాశాల బాధ్యత పెరిగిందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే బోధనను క్రమశిక్షణతో అభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు కళాశాల అటానమస్ గుర్తింపు తేవడంలో కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్
- జవహర్ నగర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు సంతోషకరం
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్





నవతెలంగాణ - జవహర్ నగర్

బడుగు, బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూలు జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 706లో 20 ఎకరాల స్థలంలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయంతో తీసుకోవడంతో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో హర్షం వ్యకం చేస్తూ చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యతిథులుగా హాజరై బాలాజీ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్కూల్‌కు కేటాయించిన 706 సర్వే నెంబర్‌లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తా యన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మేడ్చల్ నియోజక వర్గానికి మంజూరు చేయడం సంతోషకరమన్నారు. అందరూ ఆశ్చర్యపోయేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచంతో పోటీ పడే విధంగా తయారు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్, బింగి లావణ్య సతీష్ గౌడ్, రాజ్ కుమార్, శారద మనోహర్ రెడ్డి, పల్లపు రవి, కుతాడి సాయి, కుతాడి శ్రీకాంత్, చింతల ప్రేమల శ్రీనివాస్, కృష్ణ గౌడ్, కోఆప్షన్ శ్వేతా ముఖేష్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానంద్, వెంకటేష్ గౌడ్, మాట్లా శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్, మహిళా నాయకురాలు అనంత లక్ష్మి, బొబ్బిలి మంజుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

విమర్శించే వాళ్లు గతంలో ఏం చేశారో చెప్పాలి

-మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు. విమర్శలు చేసే వాళ్ళు గతంలో ఏం చేశారో చెప్పాలని, గత పాలనలో మేడ్చల్ నియోజకవర్గాన్ని ఒక దుర్మార్గుడు భ్రష్టు పట్టించాడని అభివృద్ధి మరిచి, దోచుకోవడం పైనే దృష్టి పెట్టాడని ఎమ్మెల్యే మల్లారెడ్డిపై మండపడ్డారు. విద్యా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే జవహర్ నగర్‌లో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలనా విజయోత్సవాలు

- డిసెంబర్ 1 నుంచి 9 వరకు
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్



నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలనా విజయోత్సవాలను విజయవంతం చేయాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా విజయోత్సవాలను డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ లోని అన్ని శాఖల అధికారులు అన్ని డివిజన్లలో షెడ్యూలు ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మేనేజర్ నాగేష్, శానిటైజర్ ఇంచార్జ్ కిష్టప్ప, జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- సీఎం నిధులతో మల్లాపూర్ మరింత అభివృద్ధికి కృషి
- నెమలి అనిల్ కుమార్



నవతెలంగాణ - చర్లపల్లి

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి సీఎం నిధులతో రూ.60లక్షల మంజూరు చేయడంతో నెమలి అనీల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న రోజులలో సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ నాయకులు బెల్లం శ్రీనివాస్, పీజీ.సుదర్శన్, జమీలా బేగం, మక్తాల బాలరాజ్ గౌడ్, దంతూరి రాజు గౌడ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పరా సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కార్యనిర్వక అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఉపాధ్యక్షుడు జానీ భాయ్, జోష్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి రూపేందర్, ఎస్ వి కిట్టు, కరుణాకర్ గౌడ్, చారీ, సురేష్, వర్మ, మైనారిటీ అధ్యక్షులు ఫాస్సిద్దీన్, సోనీ గౌడ్, నజ్మా, మహిళా అధ్యక్షురాలు శైలజ, ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ బేగం, కార్యనిర్వాక అధ్యక్షురాలు లావణ్య, సంయుక్త కార్యదర్శి ఇజరోతబోను, ఎస్సీసెల్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, అక్కు, హరి, వినేష్, గోవింద్, రఘు, సురేష్, ఇమ్రాన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

బాల మల్లేష్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నరేష్



నవతెలంగాణ- మేడ్చల్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్.బాల మల్లేష్ శనివారం గుండెపోటుతో మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని మేడ్చల్ మండల సీపీఐ (ఎం) కార్యదర్శి నరేష్ అన్నారు. విద్యార్థి దశ నుండే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ తరుపున అనేక ప్రజా ఉద్యమాలలో పోరాటం చేశారని గుర్తు చేశారు. పేదల పక్షాన నిరంతరం పోరాడే బాలమల్లేష్ మరణించడం చాలా బాధకరమని ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ ఆయన కుటంబ సభ్యులకు ధైర్యం అందించాలని తెలియజేశారు.

రోడ్డు పనులు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్‌లోని గాయత్రీ నగర్‌లోని సాయిబాబా టెంపుల్ వద్ద మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో నిర్వహిస్తున్న రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మౌలాలి కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. బస్తీలలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తాము మైనంపల్లి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెంకన్న, హమీద్, ఫారుక్, సంగీత, సత్తన్న, నరసింహరావు, దశరథ రెడ్డి, శివాజీ, పాండురంగా చారి, సలీం, అజయ్, ముక్తార్, నాగార్జున నాయుడు, కుమార్, కాలనీ పెద్దలు లోహిత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అనిల్ కుమార్, యూసుఫ్, కొండల్ రెడ్డి, సంతోష్ గౌడ్, దేవేందర్, రాజేందర్, సురేష్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రూ.29.38 లక్షలతో అభివృద్ధి పనులకు తీర్మానం



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రూ.29 లక్షల 38 వేలతో పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశామని తెలిపారు. దమ్మాయిగూడ శషాంక్ ఎన్‌క్లేవ్‌లో ఇంకుడు గుంతల ఏర్పాటుకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 5 లక్షలు, హెచ్ఎసీపీ సంస్థ నుండి పారిశుధ్య సామాగ్రి, బ్లీచింగ్ కొనుగోలుకు రూ.6 లక్షల 38 వేలు, ట్రాక్టర్లు ఆటోలు రిపేరుకు రూ.5 లక్షలు, కీసర ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో పలు రిపేరుకు రూ. 5 లక్షలు, డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయరు చేసేందుకు రూ.8 లక్షలు, పలు అభివృద్ధి పనులు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి మొత్తం రూ.29,38,000/-లతో పలు తీర్మానాలు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, డీఈఈ బాల మురళీ, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, మంగల్‌పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్ , సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత, పాండాల అనురాధ , వసుపతి రమేష్ గౌడ్ ,మాదిరెడ్డి నరసింహరెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కోఆప్షన్ సభ్యులు, వడియాల రజిని, వహిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన సదస్సు.. పాల్గొన్న అనురాగ్ ప్రొఫెసర్లు



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ డాక్టర్ ఎన్.సి.ఆర్‌హెచ్‌ఆర్‌డీ ఇన్సిట్యూట్‌లో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేష్, శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పురుషోత్తం, నవీన్, శ్రీనివాసరావు, రాజేందర్‌తో పాటు 51 మంది అధ్యాపకులు హాజరయ్యారు. మెడిసిన్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. "యువతలో డ్రగ్ దుర్వినియోగం జోక్యం, నివారణకు వ్యూహాలు, అవగాహన పునరావాసం". హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిర్వహించిన కార్యక్రమానికి అతిథిగా బుర్రా వెంకటేశం, శ్రీ. సందీప్ శాండిల్య, సాయి చైతన్య హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు.

అండర్ 13 నేషనల్ బ్యాడ్మింటన్‌లో చదరం హంసినికి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జమ్ములో నిర్వహించిన 36వ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తెలంగాణ అండర్ 13 క్రీడాకారిని చదరం హంసిని గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు తెలంగాణ టీం మేనేజర్ యూవీయస్ బాబు తెలిపారు. నవంబర్ 27 నుంచి జమ్ములో జరుగుతున్న అండర్13 నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 32 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 13 గర్ల్స్ డబుల్స్ ఆర్యమ్మ చక్రవర్తి, లక్ష్మీ సాయి ఆరాధ్యకు బంగారు పథకం. బాయ్స్ డబుల్‌లో విదిత్ రెడ్డి, శ్రీ చేతన్ సౌర్య సిల్వర్ మెడల్, పుష్పాల క్రిషవ్, చిన్మయికు బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్, నేషనల్ మాజీ చీఫ్ కోచ్ భాస్కర్ బాబు, క్రీడా ప్రముఖులు అభినందనలు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచడం గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బల్వీర్ సింగ్ తెలంగాణ బ్యాడ్మింటన్ కోచ్ కె లక్ష్మణ్. బ్యాట్ కోశాధికారి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

జీవితాలను మార్చేది చదువు మాత్రమే..

- డీజేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్



నవతెలంగాణ - చర్లపల్లి

ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినపుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందని దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ అన్నారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ పరిధిలోని వెస్లీ ప్రభుత్వ పాఠశాలలో దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో (డీజేఎస్) దళిత జన సమితి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, చదువు చాలా గొప్పదని, దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెస్లీ స్కూల్ హెడ్మాస్టర్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కోటేశ్వర్, దళిత జన సమితి నాయకులు, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, రవి, మహేష్, సంజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | డిసెంబర్ 01, 2024 | www.navatelangana.com

చికిత్స పొందుతూ.. మహిళ మృతి



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన మహిళ చికిత్స పొందుతూ శనివారం మల్లారెడ్డి హాస్పిటల్లో మృతి చెందింది. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ హెచ్‌ఏఎల్ కాలనీలో నివాసం ఉంటున్న హెచ్‌ఏఎల్ ఉద్యోగి పురుషోత్తం భార్య నిర్మల (41) ఈ నెల 28న హెచ్‌ఏఎల్ క్యాంపస్‌లోని పాల కేంద్రానికి నడుచుకుంటూ వెళుతుండగా కారు ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలైన నిర్మలను మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతర పోలీసులు శవపరీక్ష నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి డీసీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి డీప్యూటీ కమిషనర్‌గా పని చేసిన కృష్ణయ్య పదవి విరమణ సందర్భంగా.. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయనను శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి సర్కిల్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే తీర్చే విధంగా పనిచేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

బాలమల్లేశ్ మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

- **సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం**



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.బాలమల్లేష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ, వారి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాల మల్లేశ్ గుండెపోటుతో యాప్రాల్ లో మతి చెందిన వార్త చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. బాలమల్లేశ్ అకాల మరణం పట్ల సీపీఐ (ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సంతాపం, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్టు తెలిపారు. బాలమల్లేశ్ మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి, ముఖ్యంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అన్నారు. విద్యార్థి దశ నుంచే వారు ఏఐఎస్ఎఫ్, తాము ఎస్ఎఫ్ఐగా కలిసి వామపక్ష విద్యార్థి సంఘాలుగా ఏర్పడి ఐక్య కార్యాచరణలు, అనేక పోరాటాలు చేసినట్టు గుర్తు చేశారు. వారు సీపీఐ నుంచి, తాము సీపీఐ(ఎం) నుంచి వామపక్ష ఐక్యతతో ఐక్యంగా అనేక కార్యక్రమాలు, ఉద్య మాలు నిర్వహించినట్టు తెలిపారు. కామ్రేడ్ బాల మల్లేష్ నేతత్వంలో అనేక భూ పోరాటాలు చేసి పేదలకు వేలాది మంది నివాసాలు ఏర్పాటు చేసుకునేలా చేశామని తెలి పారు. బాలమల్లేష్ ప్రజల మనిషి అనీ, అలాంటి వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని తెలి పారు. వామపక్ష ఉద్యమ నేతగానే గాక మంచి మిత్రున్ని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందనీ, మరోసారి బాలమల్లేష్‌కు జోహార్లు అర్పిస్తున్నట్టు ప్రకటించారు.

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఫుడ్ పాయిజాన్ ఘటనలను నిరసిస్తూ.. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో.. చేపట్టిన ప్రభుత్వ విద్యా సంస్థల బంద్ కుత్బుల్లాపూర్‌లో విజయవంతంగా ముగిసింది. బంద్‌లో భాగంగా షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను ఐక్య విద్యార్థి నాయకులు బంద్ చేపించడం జరిగింది.

దేశానికి.. రైతు, సైనికుడు ఇద్దరూ ముఖ్యమే

- **ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్‌లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ నందు "జై కిసాన్ - జై జవాన్" థీమ్‌తో నిర్వహించిన రైతు బజార్ ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి రైతు, సైనికులు ఇద్దరూ ముఖ్యమేనన్నారు. రైతు-సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి నా అభినందనలు తెలియజేస్తున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సంపత్ గౌడ్, చైర్మెన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయి..

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ పల్లవి స్కూల్ నందు నిర్వహించిన ఐక్యం సైన్స్ ఫెయిర్‌ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైన్స్ ఫేయిర్‌లు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంతోపాటు అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కెఎం.గౌరీష్, డైరెక్టర్ విద్యాధర్, ప్రిన్సిపల్స్ ధన లక్ష్మి, హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సురక్ష గ్రీన్ మెడోస్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తా : ఎమ్మెల్యే..

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిశారు. కాలనీలో నెలకొని ఉన్న మౌళిక వసతులైన రోడ్ల నిర్మాణం, మంజీరా నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బులాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి గత పదేండ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి.. అభివృద్ధి పరచామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కాలనీలు వెలుస్తున్నాయని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని బృహత్ ప్రణాళి కతో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు అధ్యక్షులు పి.వెంకటేశ్వర గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీరాములు, ఉపాధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, పి. సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి మైసయ్య గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సాంబశివరావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి, వి.ఆర్.నాయుడు, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయి..

షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్ నందు ఆల్ ఇండియా పయం - ఈ- ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం - ఈ - ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, నాయకులు అమీర్ ఖాన్, ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా పాల్గొన్నారు.



గణితం నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు విద్యార్థుల సొంతం



- **మండల విద్యాధికారులు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

జాతీయ గణిత దినోత్సవ సంబురాలు -2024 లో భాగంగా.. శనివారం కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంగా, తెలంగాణ గణిత ఫోరం-మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. కూకట్‌పల్లి, బాలానగర్, బాచుపల్లి మండలాల, పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ఆయా మండలాల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ.. గణితంలో అత్యుత్తమ ప్రతిభ కలిగి పదవ తరగతి విద్యార్థులు, తెలుగు, ఇంగ్లీష్‌లలో మీడియంకు ముగ్గురు చొప్పున ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బాలానగర్, కూకట్‌పల్లి, బాచుపల్లి మండలాల విద్యాధికారులు హరీష్ చంద్ర, కిషన్, రామ క్రిష్ణలు హాజరయ్యారు. గణిత ప్రతిభా పరీక్షలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణితం నిజజీవితంలో అతి ముఖ్యమైనదన్నారు. గణితాన్ని కష్టంగా కాకుం డా ఇష్టంగా భావించి సాధన చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో ఉజ్వల భవిష్యత్తు మీ సొంతం అవుతుందని తెలిపారు. విద్యార్థులంతా ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలాల వారీగా గణిత ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి,రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను, జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షకు ఎంపిక చేసి.. వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు.మేడ్చల్ జిల్లా తెలంగాణ మాథమెటిక్స్ ఫోరం గౌరవ అధ్యక్షులు గోవింద్, మేడ్చల్ జిల్లా ఎఎస్ఓ అయ్యన్న, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేం దర్ రెడ్డి, పరీక్ష కేంద్రం కన్వీనర్ పర్మగళ్ళ నర్సిములు, దమయంతి, శంకరప్ప, గణిత ఉపాధ్యాయులు ప్రసన్న భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలి



- **కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కమిటీ హాల్ నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం రోజున అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, మహాత్మా గాంధీ నగర్‌లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి.. వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, దనుంజయ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.

ఎంఆర్ఐటీఎం, ఫార్మసీ కళాశాలలలో సాంస్కృతిక వేడుకలు..



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనిమర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ కళాశాలలో శనివారం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ట్రెడిషనల్ డే క్లబ్ 64 ఆధ్వర్యంలో.. డాక్టర్ స్రవంతి, విజయసింహ, అప్పారావులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు రంగు రంగుల సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే ప్రకృతి పండుగగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో, సాంప్రదాయిక దుస్తులు ధరించి, ముఖ్యంగా బతుకమ్మ ఆట పాటలతో, కోలాటాలతో, నృత్యాలతో, డీజే డీజే స్టెప్పులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి, మర్రి మమత రెడ్డి, చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక రకాల సంప్రదాయాల పండుగలు ప్రదర్శించారు. ముఖ్యంగా వినాయక చవితి, బతకమ్మ, బోనాలు, సంక్రాంతి, దసర, ఓనం, రంజాన్ క్రిస్మస్ జరుపుకున్నారు. కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అనుశ్రేయ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రతి ఒక్కరూ తమ సాంప్రదాయ దుస్తులలో లేదా వారు ఎంచుకున్న నిర్దిష్ట సంస్కృతిలో రావడానికి నియమించబడిన రోజు.. ఇన్స్టిట్యూట్‌లోని ప్రతి ఒక్కరూ తమ అత్యుత్తమ దుస్తులను ధరించి వచ్చారు. విద్యార్థులు, బోధన, బోధ నేతర సిబ్బంది ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ యొక్క సంబరాలలో ఆట పాటలలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ యొక్క సంబరాలను ఘనంగా నిర్వహించిన విద్యారథులందరికీ అభినందలు తెలియజేశారు. ఈ యొక్క సంబరాలలో కళాశాల డైరెక్టర్ డా.పి శ్రీధర్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా.అర్షబ్ మాలిక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతర పోరాటం..

- **సీపీఐ(ఎం) కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, జి.సుధాకర్**



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై నిరంతరం పోరా టం చేస్తుందని సీపీఐ(ఎం) కూకట్ పల్లి మండల కార్య దర్శి ఎం.శంకర్, జి.సుధాకర్‌లు అన్నారు. సీపీఐ (ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ.. శనివారం కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ జాయాలు కాస్ వద్ద ఉన్న ఆటో కార్మికులు, స్ట్రీట్ వెండర్స్ కార్మికులు పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా అసమానతలు ఆధిపత్యం లేని నవభారత నిర్మాణం కోసం కృషి చేస్తుందని అన్నారు. సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభలు డిసెంబర్ 7, 8న ప్రగతి నగర్ లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా ఉద్యమాలను బల పరచడానికి తమ వంతు ఆర్థిక హార్దిక సహాయ సహ కారాలు ప్రజలు అందించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ వందరోజుల పాలన పరిశీలిస్తే గత పాలనకు భిన్నంగా ఏమీ లేదని.. ఎప్పుడు లేని విధంగా నిత్యావసర సరుకులు పెట్రోలియం ఉత్పత్తి ధరలు పెరిగాయని తెలి పారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన దేశంలో పెట్రోలియం ఉత్పత్తి ధరలు మాత్రం తగ్గించ డం లేదన్నారు. నిరుద్యోగం ఎన్నడు లేనంతగా 8 శాతం రేటుకు పెరుగుతున్నదని ప్రజల కొనుగోలు శక్తి పెరగ కుండా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో నుండి బయటపడ దని అందుకు భిన్నంగా ప్రభుత్వాలు ప్రజలపై బాణాలు మోపుతూ సంక్షేమంపై కోతలు విధిస్తూ కార్పొరేట్ బడా బాబులకు రెండున్నర లక్షల కోట్లు రాయితులు ఇచ్చారని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేసి సీపీఐ(ఎం) పార్టీని ప్రజలందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాము, సాయి, కళావతి, శోభారాణి, భాస్కర్, మహేష్, పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు హర్షణీయం



- **సీఐ.కేతూరి నరసింహ**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్, లెనిన్ నగర్‌లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం, శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు హర్షనీయమని జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నరసింహ అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సదరు దేవాలయంలో ఎస్సై.శంకర్ కాలనీ వాసులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తు ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాలనీలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన సమాచారం అందించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు కాలనీవాసులు సహకరించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగుల కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి..



- **ఉప తహసిల్దార్‌కు ఎన్.పీ.ఆర్.డి సభ్యుల వినతి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుందని ఇంతవరకు కొత్త ఆసరా పెన్షన్‌లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) మేడ్చల్ జిల్లా కోశాధికారి జంగిటి మల్లేశం అన్నారు. ఈ మేరకు శనివారం గాజుల రామారం డివిజన్ పరిధి దేవేందర్ నగర్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ మల్లికార్జున్‌కు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగె క్యాంపెయిన్ భాగంగా గతంలో ఉన్న అసరా పెన్షన్ రూ.4,000 వేల నుంచి రూ.6,000 వేల వరకు కొత్త పెన్షన్‌లు మంజూరు చేయలని వినతిలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ తాసిల్దార్ వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వి.లక్ష్మీపతి రావు,ఆదర్శ్,బాల్ నర్సయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి కాంగ్రెస్ యువజన నాయకులు ఉదయ్ ఆధ్వర్యంలో.. అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలో కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేసి నియోజకవర్గ పాల్గొన్నారు. అనంతరం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అయ్యప్ప స్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కృష్ణమూర్తి, నాగభూషణం, అంజాద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

ఓయూ రిజిస్ట్రార్‌ను కలిసిన మోతె



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రొ. జి.నరేష్ రెడ్డిని టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు నాయకులు నాగేష్, పూర్ణ చందర్, వివేక్ రెడ్డి, శ్రీధర్, పవన్ కళ్యాణ్, లక్ష్మారెడ్డి ఉన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ- నాగోల్

నాగోల్‌లో అనుమతులు లేకుండా రోడ్డును అక్రమించుకుని నిర్మించిన రెండు ఇండ్లను శనివారం జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారలు, పోలీస్ బందోబస్తు మధ్యన కూల్చివేశారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురికాలనీ సమీపంలో మల్లికార్జున్ హిల్స్ కాలనీలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పోయే దారిలో గత కొంతకాలం క్రితం రోడ్డును అక్రమించుకుని ఎలాంటి అనుమతు లేకుండా ఇండ్లను నిర్మించారు. దీంతో కాలనీ వాసులు అనేక సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ విజయలక్ష్మి, టీపీఎస్ అక్బర్, ఇతర సిబ్బందితో వచ్చి ఇండ్లను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అనుమతులు లేకుండా ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేసినా వెంటనే కూల్చివేస్తామని హెచ్చరించారు.

పార్ట్ టైం అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి

- టీజీఆప్ట



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టీజీఆప్ట) సభ్యులు ఐటీ పరిశ్రమలు శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న 800 మంది పార్ట్ టైం లెక్చరర్ లకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో అమలుచేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మంత్రి స్పందిస్తూ ఈ విషయం ముఖ్యమంత్రి దష్టిలో ఉందని, తాను ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని చెప్పినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీఆప్ట గౌరవ అధ్యక్షులు డా. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎర్రం నాగేంద్రం, ఉపాధ్యక్షులు డా.మరపాల కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. శ్రీలక్ష్మిరెడ్డి, డా. అల్లం ఏడు కొండలు, డా. మహేష్ మోర్తాడ్, డా. రాగళ్ల గంగాధర్, డా. ఎస్ వెంకట్ , డా. కంచి రాజేష్, డా.శేఖర్, డా. ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం..

- టీడీపీ కంటోన్మెంట్ సీనియర్ నాయకులు శ్రీనివాస్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ సీనియర్ నాయకులు డీఆర్ శ్రీనివాస్, కే. ప్రతాప్, మధుసూదన్ రావు చంద్రశేఖర్, నాగరాజు గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పికెట్ నాలుగో వార్డ్ అంబేద్కర్ చౌరస్తాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. 80 మంది కార్యకర్తలకు సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కంటోన్మెంట్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తానని వెల్లడించారు. కంటోన్మెంట్లో టీడీపీ అభిమానులకు కొదవలేదని కార్యకర్తలు కూడా ఉన్న నిమురు కప్పిన నిప్పులా ఉన్నారని అన్నారు. త్వరలో వార్డు స్థాయి నాయకులను కూడా అధిష్టానం నియమిస్తుందని చెప్పారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూడా కంటోన్మెంట్లో టీడీపీ చేస్తుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



- ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టళ్లలో, కేజీబీవీల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్‌లో భాగంగా శనివారం ఓయూ క్యాంపస్‌లోని ప్రభుత్వ పాఠశాల బంద్ చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తూన్నామని ప్రగల్భాలు పలుకుతూ వరుసగా ఫుడ్ పాయిజన్‌లు జరిగి విద్యార్థులు చనిపోతున్నా మొండిగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు లెనిన్, ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షుడు ఆంజనేయులు, ఆరేకంటి భగత్, అశ్విన్, సాయి, బిక్షం, ప్రసాద్, సంతోష్‌లు పాల్గొన్నారు.

క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

క్రైస్తవ మత పెద్దలు డిసెంబర్ 14వ తేదీన ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో జరగబోయే జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ వారి గ్రాండ్‌బి క్రిస్టియన్‌బి సెలెబ్రేషన్స్‌కు రావాలని శనివారం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్‌ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ కే విద్యాసాగర్, ట్రెజరర్ బిషప్ జోసఫ్ నాగేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ విజయ్ కుమార్, రాకేష్, జీవన్, అడ్వకేట్ షాలెం బాబు, పాస్టర్లు సురేష్ బాబు, శిరోమణి, ఎజ్రా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నాట్యరీతుల అద్భుత సమాగమం

- శిల్పకళా వేదికలో వైభవంగా నాట్యతోరణం
- 88 మంది నృత్య కళాకారిణుల ప్రదర్శనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకటి కాదు.. రెండు కాదు.. ఒకేసారి ఒకే వేదికపై ఆరు రకాల నత్యరీతులను అత్యంత అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేసింది అమ్రిత కల్చరల్ ట్రస్టు వారి నాట్యతోరణం కార్యక్రమం. నగరంలోని శిల్పకళావేదికలో శనివారం సాగిన ఈ కార్యక్రమానికి ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భరతనాట్యం, కూచిపూడి, మోహినీ అట్టం, కథక్, ఒడిస్సీ, ఆంధ్రనాట్యం లాంటి నృత్యరీతులకు చెందిన కళాకారిణులు ఒక్కో విభాగంలో 6 నుంచి 10 మంది చొప్పున తమ రీతులను ప్రదర్శించారు. అనంతరం కళాకారిణులందరూ కలిసి ఒకేసారి చేసిన జుగల్‌బందీ ప్రేక్షకులను కట్టిపడేసింది. విఖ్యాత నాట్యగురువులు కళాకష్ణ (ఆంధ్రనాట్యం), అనితాగుహ (భరతనాట్యం), చావలి బాల త్రిపురసుందరి (కూచిపూడి), సీనాప్రసాద్ (మోహినీ అట్టం), శామాభాటే (కథక్), బిచిత్రానంద స్వైన్ (ఒడిస్సీ), పేరిణి కుమార్ (పేరిణి నాట్యం-ఆంధ్రనాట్యం) తదితరుల సారథ్యంలో ఈ కళాకారులంతా తమ తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. అమ్రిత కల్చరల్ ట్రస్టును పగడాల రాజేష్, భార్గవి దంపతులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని యాజమాన్య కమిటీలో సీతాఆనంద్ వైద్యం, రేవతి పుప్పాల, సురేంద్రనాథ్ తదితర దిగ్గజాలున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్, ఆదాయపన్ను శాఖ మాజీ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పి.వి.రావు హాజరై నత్య ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారిణులందరికీ ఈ రంగంలో అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి టీవీ నరసింహారావు, పద్మశ్రీ పద్మజారెడ్డి, కోటి సూర్యప్రభ, శిల్పారెడ్డి, టీవీ-9 రజనీకాంత్, పద్మశ్రీ ఉమామహేశ్వరి, మాదాల రవి, ఆశ్రిత వేముగంటి, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఆదాయం పెంచేలా బడ్జెట్ ఉండాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- వాయిదా పడ్డ బడ్జెట్ ఆమోదం



నవతెలంగాణ-సిటీబ్యూరో

2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్రతిపాదనలలో వథా ఖర్చులను తగ్గించి ఆదాయం పెంచేలా బడ్జెట్ రూపొందించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్టాండింగ్ కమిటి ప్రత్యేక సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు రివైజ్డ్ బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ పై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఫైనాన్స్ అడిషనల్ కమిషనర్ గీతా రాధిక వివరణ ఇచ్చారు. పలు అంశాలపై స్టాండింగ్ కమిటీ సభ్యులు 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించి పలు అంశాల్లో బడ్జెట్ ప్రతిపాదనలు రియలిస్టిక్‌గా లేవని ఎస్టేట్, అడ్వర్టైజ్మెంట్ బడ్జెట్ ఆదాయం తక్కువ చూపించారని సభ్యులు ఆరోపించారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకొని బడ్జెట్ ప్రతిపాదనలో మార్పులు చేసి తిరిగి సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనల ఆమోదం వాయిదా పడింది. వచ్చే వారం లో సమావేశం నిర్వహించి ఆమోదం పొందనున్నట్టు మేయర్ తెలిపారు. బడ్జెట్ సమావేశం తిరిగి డిసెంబర్ 9 తర్వాత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా బడ్జెట్ ముసాయిదా ప్రతిపాదనలు సకాలంలో అధికారులు అందించకపోవడం మూలంగా స్టడీ చేయలేకపోయామని సభ్యులు ఆరోపించారు. రూపొందించిన ముసాయిదా బడ్జెట్ ప్రతిపాదనలు కూడా కొన్నిఅంశాలు రియలిస్టిక్‌గా లేనందున వాయిదా వేయాలని సభ్యులు కోరడంతో డిసెంబర్ 9 తర్వాత సమావేశం ఏర్పాటు చేస్తామని మేయర్ వాయిదా వేశారు ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.. ఆదాయ వనరులు పెంచుకున్నప్పుడు జీహెచ్ఎంసీలో అభివద్ధి పనులు కొనసాగుతాయని అన్నారు. జి.ఐ.ఎస్ సర్వే జోన్ వారిగా పూర్తయ్యిందని దాని ప్రకారం 24 లక్షలు గహాలు ఉన్నాయని తెలియజేశారు. అయితే 1.25 ఇండ్ల సర్వే పూర్తి చేశారని, సర్వేయర్లను ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడే తొందంగా ఫిజికల్ సర్వే పూర్తవుతుందని ఆ దిశగా ముందుకు పోతున్న నేపథ్యంలో పూర్తి వివరాలు. వచ్చే సమావేశంలో వివరించడం జరుగుతుందని సభ్యులకు కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, మహమ్మద్ ఖాదీర్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, పొదవు అర్చన, రఫత్ సుల్తానా, మహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబిహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు గీతా రాధిక, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, సరోజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, చంద్ర కాంత్ రెడ్డి, యాదగిరి రావు, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, చీఫ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, వెంటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, సిసిపి శ్రీనివాస్, సి.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కింది

- ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

శివ లాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తాలో నిరుపేదలకు 600 మందికి ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రతి సంవత్సరం సేవా భావంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ చైర్మెన్ మంగళారపు మహేష్ యాదవ్ ఎంతోమందికి ఆదర్శనీయమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని నాకు దక్కడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. చలికాలం, ఎండాకాలం, వర్షాకాలం ఇలా సంవత్సరం పొడుగునా ఉచిత వాటర్ క్యాంపులు, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ డ్రస్సులు, నోటు పుస్తకాలు, చలికాలంలో ఉచితంగా దుప్పట్ల పంపిణీ వంటివి గత 22 సంవత్సరాలుగా నిరంతరంగా చేపడుతున్న మహేష్ యాదవ్ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదాన్ని పాటిస్తూ తాను సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సేవ చేయాలని సంకల్పంతోనే ప్రతి సంవత్సరం ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ ప్రాంత వాసులకు తాను ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలను నిరంతరంగా చేపడతారని తెలిపారు. ఈ సందర్భంగా పేదల ఆరోగ్యం కోసం వాసవి హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కాటన్ నరసింహ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్, లక్ష్మణ్ యాదవ్, కే రాజు, గంగాధర్ యాదవ్, కమ్మరి వినయ్, మురళి, పూస అనిల్, శివ, రమాదేవి, ట్రస్టు సభ్యులు శ్రీధర్, సుజాత, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి



- దీపక్ విశ్వేశ్వరయ్య

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్లాట్‌ఫోరమ్ ఇంజినీరింగ్ వైస్ ప్రెసిడెంట్, పేగా సిస్టమ్స్, ఇండియా సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య అన్నారు. శనివారం పేగా టీచ్ ఫర్ ఛేంజ్ ద్వారా 56,780 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పండుగ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విజేతలకు ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు బహుమతి (NASDAQ,PEGA), ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను బిల్డ్ ఫర్ ఛేంజ్ అనే నినాదంతో సరికొత్త మార్పులకు ప్రోత్సహించే లో-కోడ్ ప్లాట్‌ఫారమ్ ప్రొవైడర్, టెక్ ఫర్ ఛేంజ్ అనే సామాజిక సేవా సంస్థతో కలిసి, ప్రభుత్వ పాఠశాల పిల్లల కోసం ఒక రాష్ట్ర స్థాయి పోటీని నిర్వహిచారు. ఈ పోటీ ద్వారా పిల్లల ప్రతిభను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందనీ అన్నారు. పేగా టెక్ ఫర్ ఛేంజ్ కార్యక్రమం దక్షిణాది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని సుమారు 56,780 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఒకచోట కలిపి ప్రతిభ, సాహిత్య పండుగతో పాటు చివరగా, పేగా సిస్టమ్స్ హైదరాబాద్ కార్యాలయంలో 200 మంది ఫైనలిస్టులతో గ్రాండ్ ఫైనలే నిర్వహించి, విద్యార్థుల సృజనాత్మకత, ఆంగ్లభాషా నైపుణ్యాలు, అభ్యాసంపై వారి నిబద్ధతను ప్రదర్శించేందుకు ఒక ప్రత్యేకమైన వేదికను అందించింది. ఇది ఉపేక్షిత సమాజాల్లో విద్యను చేరవేయడం ద్వారా వచ్చిన మార్పును నొక్కి చెబుతుందనీ దీపక్ విశ్వేశ్వరయ్యపేగా సిస్టమ్స్ వైస్ ప్రెసిడెంట్, సీఎస్ఆర్ కమిటీ సభ్యుడు, టెక్ ఫర్ ఛేంజ్ తో పేగా సిస్టమ్స్ కొనసాగుతున్న అనుబంధాన్ని చూసి గర్వపడుతున్నమని వారు తెలిపారు.

'జీఎస్ఐ'లో సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గురునానక్ ఇనిస్టిట్యూటషన్స్ (జీఎన్ఐ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోలారిస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ (ఎస్ఈఎస్పీఎల్)తో కలిసి ఇబ్రహీంపట్నం, జీఎన్ఐ క్యాంపస్‌లో 400 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇది జీఎన్ఐ మాజీ చైర్మెన్, దివంగత సర్దార్ తఫ్లీన్ కోహ్లీ 74వ జయంతిని పురస్కరించుకుని చేపట్టారు. ఈ సందర్భంగా గురునానక్ ఇనిస్టిట్యూషన్స్ వైస్ చైర్మెన్ గగన్ కోహ్లీ మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ ఇన్‌స్టిట్యూషన్స్ స్థిరత్వం, ఆవిష్కరణలపై ఉన్న అంకిత భావానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాజెక్ట్ తమ దూరదృష్టికి మాత్రమే కాకుండా, శుద్ధమైన పునరుత్పాదక శక్తి స్వీకరణలో ఒక మైలురాయి అని తెలిపారు. సోలారిస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ వర్మ మాట్లాడుతూ.. ఆపరేషన్ ఎక్స్పెండిచర్ మోడల్ కింద గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ తమ భవనాల పైకప్పులను సోలారిస్ ఎనర్జీ తమ సంస్థకు అద్దెకు ఇస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు కావాల్సిన పెట్టుబడిని ఎస్ఈఎస్పీఎల్ భరిస్తుందన్నారు. ప్రతిగా యూనిట్‌కు అంగీకరించిన ధరతో 15 ఏండ్లపాటు జీఎన్ఐకి విద్యుత్ సరఫరా చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, మాజీ డీఆర్డీవో ఛైర్మెన్, రక్షణ మంత్రి సలహాదారులు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్, పీజే-10 బ్రహ్మోస్ డీఆర్డీఎల్-డీఆర్డీవో డాక్టర్ జి.రాజాసింగ్ తంగదురై, ఐఐటీ హైదరాబాద్ మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అశోక్ కుమార్ పాండే, యునిస్టింగ్ టెక్ సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ సీఈవో కె.శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ మిషన్ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండర్ డాక్టర్ సారా తన దాతృత్వాని చాటుకుంటున్నారు. పేద విద్యార్థు లకు కాలేజీ ఫీజు చెల్లించడంతోపాటు వృద్ధులు, పేదలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 150కి పైగా హ్యాండ్ మిషన్లు ఉచితం గా అందజేసినట్టు సారా తెలిపా రు. శనివారం సనత్‌నగర్‌లో ఉండే వీరమణి అనే మహిళకు మరో హ్యాండ్ మిషన్‌ను అందజేశారు. వికలాం గురాలు కావడంతో కాలు తొక్కలేని పరిస్థితి ఉండటంతో ఈ హ్యాండ్ మిషన్‌ను అందజేసినట్టు సారా తెలిపారు. పేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంటుందనీ, భవిష్యత్‌లోనూ ఇలాగే సహాయ సహకారాలు అందజేస్తూ ఉంటానని డాక్టర్ సారా ఈ సందర్భంగా పేర్కొన్నారు.

నగరంలోని మాలలంతా కదలిరండి

- మన్నే శ్రీధర్ రావు



నవతెలంగాణ-బంజారాహిల్స్

హలో మాదిగ చలో హైదరాబాద్ అనే నినాదంతో మాలలా ఐక్యతను చాటేందుకు చేపట్టిన కార్యక్రమానికి నగరంలోని మాలలంతా సికింద్రాబాద్లోని పెరేడ్ గ్రౌండ్‌కు తరలి రావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మెన్ మన్నె శ్రీధర్ రావు పిలుపునిచ్చారు. నేడు జరిగే మాలల సింహగర్జన కార్యక్రమానికి నగర ప్రజలందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహం నుంచి జరిగే భారీ ర్యాలీలో భాగస్వాములు కావాలని నగర ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బలవంతరావు, పుల్కా రాజేష్ వైస్ చైర్మెన్, గోకుల్ కళ్యాణ్, శశ్రి ప్రవీణ్,

జలమండలి టెక్నికల్ డైరెక్టర్ పదవీ విరమణ



- ఘనంగా సత్కరించిన అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి టెక్నికల్ డైరెక్టర్ పీ.రవి కుమార్ పదవీ విరమణ పొందారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ హాజరై ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సాధారణమని, పనిని ప్రేమించే వారికి మాత్రం అది కష్టమైన పని అన్నారు. రవి కుమార్ నాలుగున్నరేళ్లుగా టెక్నికల్, ప్రాజెక్టు విభాగాలకు డైరెక్టర్‌గా పనిచేశారన్నారు. పనిలో నిబద్ధత, అంకితభావంతో ఉన్న ఆయన విపత్కర పరిస్థితులను సైతం అవలీలగా ఎదుర్కొన్నారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో జీవితం ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో రవి కుమార్‌ను సన్మానించారు. ఉద్యోగులు, సిబ్బంది ఆయనతో ఉన్న జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నారు. రవి కుమార్ 1987 ఏఈగా సర్వీసులో చేరారు. తర్వాత జలమండలిలో డీజీఎం, జీఎం, సీజీఎం, డైరెక్టర్‌గా వివిధ హొదాలో విధులు నిర్వర్తించారు. ఈ సమయంలో హడ్కో రిజర్వాయర్లు, మంజీరా, సింగూరు, కష్ణా, గోదావరి తాగునీటి పథకాల నిర్మాణంలో భాగస్వామ్యమయ్యారు. మొత్తం 38 ఏండ్ల బోర్డుకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్-1, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ అటామిక్ మెటల్ నానోక్లస్టర్స్: ఐసోలేషన్ అండ్ అప్లికేషన్స్ పై గెస్ట్ లెక్చర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "సూపర్ అటామిక్ మెటల్ నానోక్లస్టర్స్: ఐసోలేషన్ అండ్ అప్లికేషన్స్" అనే అంశంపై శనివారం గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్, నుంచి డాక్టర్ రాజేందర్ సింగ్ ధాయల్ ప్రధాన ప్రసంగకర్తగా హాజరయ్యారు. ఆయన నానోక్లస్టర్స్ రూపొందింపు, లక్షణాలు, వినియోగాలను వివరిస్తూ విద్యార్థులను పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రసాయనశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ బి. మనోహర్ స్వాగత ఉపన్యాసం ఇచ్చారు. ప్రొ. జె. రాంచందర్ , డాక్టర్ పి. మురళీధర్ రెడ్డిలు అతిథి గురించి పరిచయం చేస్తూ వారి పరిశోధన, కషిని ప్రశంసించారు. సమావేశం ముగింపులో డాక్టర్ రాజేందర్ సింగ్ ధాయల్‌ను గౌరవప్రదమైన రీతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నానోటెక్నాలజీ రంగంపై విద్యార్థులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలుచేయాలి



నవతెలంగాణ- ధూల్‌పేట్

ముస్లీం జనాభా దామాసా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ అన్నారు. ఎంపీజే రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసింతో కలిసి శనివారం బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లీం సమాజం అత్యంత వెనుకబాటుతనంలో ఉన్నాయని జస్టిస్ సచార్ కమిటీ, సుధీర్ కమిషన్లు కూడా వెల్లడించాయన్నారు. వచ్చే సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానిక ఎన్నికల్లో ముస్లింలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేసి అణగారిన ముస్లిం సమాజానికి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మెన్ ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని హామి ఇచ్చారని తెలిపారు.

ఆకట్టుకున్న హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారా హిల్స్ పార్క్ హయత్ హొటల్లో శని, ఆదివారాలు జరుగుతున్న హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ అందరిని ఆకట్టుకుంది. శ్రీ ఆదిత్య లగ్జరీ వాన్టేజ్ సమర్పణలో రెండు రోజుల ప్రదర్శనలో భాగంగా శనివారం మొదటి రోజు థీమ్లతో ప్రముఖ డిజైనర్ అర్జెంటుమ్ ఆర్ఫ్ రాజ్ దీప్ రణవ్ట్ తీర్చిదిద్దిన డిజైనర్ దుస్తులను మోడల్స్ ర్యాంపుపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ర్యాంపును



అత్యద్భుతంగా తీర్చిదిద్ది ప్రదర్శనలో భాగంగా డిజైనర్లు లక్ష్మీ రెడ్డి, వస్త్రలేఖ, మంగళగౌరి, ఆదరణ, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్, యక్షి దీప్తి రెడ్డి, అంజలీ, అర్జున్ కపూర్ ప్రముఖ డిజైనర్స్‌లకు చెందిన డిజైన్ కలెక్షన్స్ ప్రముఖ సినీ తారలు మానస వారణాసి, సీరత్ కపూర్, ప్రజ్ఞ అయ్యగారి, మాళవిక మోహన్, నేహా శెట్టి షో స్టాపర్స్‌గా మెరిచారు. దాదాపు 16 మంది డిజైనర్లు రూపొందించిన సరి కొత్త డిజైన్లను ఈ రెండు రోజుల ప్రదర్శనలో చూపనున్నారనీ, హైదరాబాద్‌తో పాటు ముంబై, ఢిల్లీ ప్రాంతాలకు చెందిన మోడల్స్ పలువురు ర్యాంపుపై సందడి చేశారు.

వర్క్ ఫ్రమ్ హెూం కోసం నగదు పోగొట్టుకున్న యువతి

నవతెలంగాణ-హాయత్ నగర్

పెన్సిల్ ప్యాకింగ్ పనికి వర్క్ ఫ్రమ్ హెూం కోసం వెళ్లి నగదు పోగొట్టుకుందో యువతి. ఈ మేరకు ఆమె ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పిర్యాదు చేసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 28న ఇన్‌స్టా రీల్ లో పెన్సిల్ ప్యాకింగ్ కోసం వర్క్ ఫ్రమ్ హెూం కోసం అవకాశాన్ని ప్రకటించారు. వాట్సాప్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి బాధితురాలికి ఫోన్ చేసి మొదటగా రిజిస్ట్రేషన్ కోసం రూ. 620 కట్టాలని చెప్పాడు. మరల అదనంగా మెటీరియల్ పంపడానికి రూ. 2000 వాపస్ ఇస్తామని హామీ ఇవ్వగా బాధితురాలు నమ్మి క్యూ ఆర్ కోడ్ ద్వారా అట్టి నగదు బదిలీ చేసింది. దుండగుడు కాలక్రమేణా బాధితురాలిని బెదిరించి మరింత నగదు లావాదేవీలు చేయించుకున్నాడు. బాధితురాలు మొత్తం 1,29,913నగదు తో మొసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- **కాంగ్రెస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్ గౌడ్**



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణలో రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, అందులో భాగంగా మొదటి విడతలో 1800కోట్ల రూపాయలు రైతు మాఫీ చేశామని హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్ గౌడ్ వెల్లడించారు. ఒకే సంవత్సరంలో 54వేల కోట్ల రూపాయలు రైతుల కోసం ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతుంటే ప్రతి పక్ష నేతలు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రైతులు ఏక విధానం పంటలు వేయకుండా సీజనల్ బట్టి పంటలు వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) ఆధ్వర్యంలో జల్ పల్లిలో యూపీఎచ్‌సీ హాస్పిటల్ , ఆర్‌సీఐ నుండి రోడ్డు విస్తరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా తుక్కుగూడలో డీసీపీ భవనానికి భూ కేటాయింపు, నేదునూరు రోడ్డు విస్తరణలో మొత్తం రూ.69 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను



నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని... దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అధికార యంత్రాంగం కొనుగోళ్లు చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం మంజూరైన నిధులతోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.

పార్టీలకతీతంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కిచ్చెన్న తెలిపారు. కందుకూరు మండల ఫోర్త్ సిటీలో భవిష్యత్ అవసరాలను తగ్గట్టు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్త పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని కే ఎల్ ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, యూసుఫ్ ఖాద్రి, జల్ పల్లి మున్సిపల్ ఛైర్మెన్ అబ్దుల్లా సాది, వైస్ ఛైర్మన్ యూసుఫ్ పటేల్, కమిషనర్లు వెంకట్రామ్, వాణిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ అఫ్జల్, కెంచె లక్ష్మీనారాయణ, బడంగ్పేట్ ,మీర్‌పేట్, జల్పల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు రామిరెడ్డి రామిరెడ్డి, కామేష్ రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ , జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఎం. ఏ. సమీర్, నాయకులు దీప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కార్పొరేటర్లు సూర్యగంటి అర్జున్,పి.శ్రీనివాస్ రెడ్డి,బి. మనోహర్, బాలు నాయక్,జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

వైరస్ వల్ల సంభవించే వ్యాధి హెచ్ఐవీ

- **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి**

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

ఎయిడ్స్ (అధికారహీనత వ్యాధి) హెచ్ఐవీ (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్) వల్ల సంభవించే వ్యాధి అనీ, ఈ వైరస్ మనిషి శరీరంలో ఇమ్యునిటీ వ్యవస్థపై దాడి చేస్తుందనీ, తద్వారా శరీరం సాధారణ సానుకూల వ్యాధులతో కూడా పోరాడ లేని స్థితికి చేరుకుం టుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి తెలిపారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు హెచ్ఐవీ/ ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం, వ్యాధి వ్యాప్తిని తగ్గించడంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైన అంశం అని తెలిపారు.

రక్త మార్పిడి ద్వారా (సురక్షితమైన రక్త పరీక్షలు చేయని సందర్భాల్లో) అజాగ్రత్తగా ఉపయోగించిన సూదులు, లేదా ఇతర వైద్య పరికరాల ద్వారా, హెచ్ఐవీ సోకిన వ్యక్తితో రక్షణ లేని శారీరక సంబంధం ద్వారా, హెచ్ఐవీ గల తల్లి నుంచి బిడ్డకు గర్భంలో, ప్రసవ సమయంలో, లేదా పాలు తాగించేటప్పుడు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఎయిడ్స్‌కి మందులేదనీ, నివారణ ఒకటే మార్గం అని తెలిపారు.

సురక్షిత రక్త మార్పిడి

1.రక్తాన్ని తీసుకునే ముందు హెచ్ఐవీ పరీక్షలు చేయండి

2.కండోమ్‌ల వాడకాన్ని పాటించడం ద్వారా వైరస్ వ్యాప్తి నుంచి రక్షణ పొందవచ్చు.

3.వాడిన సూదులను మళ్లీ ఉపయోగించకూడదు.

4.గర్భిణులు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం, వైద్య సలహాలు తీసుకోవడం అవసరం.

వివక్ష చూపడం సరికాదు : డాక్టర్ శ్రీదేవి



డాక్టర్ శ్రీదేవి

ఎయిడ్స్ సోకిన వారిని వివక్షతో చూడటం సరికాద"నీ, వారికి మానవత్వంతో సహాయం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హెచ్ఐవీ, కుష్టు రోగ కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. సమాజంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన పెంచడమే మన అందరి బాధ్యత అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ సందేశాన్ని గమనించి, వ్యక్తిగతంగా, సామూహికంగా హెచ్ఐవీ వ్యాప్తిని నివారించేందుకు కృషి చేయాలని కోరారు. ఏదైనా సందేహం ఉంటే సమీప బస్తీ/పల్లె దవాఖాన, ప్రాథమిక/పట్టణ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్/ఏరియా/జిల్లా కేంద్రం హాస్పిటల్స్‌లో రక్త పరీక్షలు చేయించుకోవాలనీ, లేదా 1097 టోల్-ఫ్రీ నెంబర్‌కు సంప్రదించి, ఎలాంటి సందేహాలు లేదా వైద్య సహాయం కోసం, సంబంధిత విషయాలపై స్పష్టత కోసం సహాయం పొందవచ్చు అనీ, వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం మనకు ఆరోగ్యవంతమైన జీవన విధానం పాటిస్తాం అని ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు.



సత్యనారాయణ పదవీ విరమణ వేడుకల్లో డీఎంఅండ్‌హెచ్ఓ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేస్తున్న భారత సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి హాజరై మాట్లాడారు. భారత సత్యనారాయణ ఆరోగ్యశాఖలో చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలు ప్రశంసనీయమనీ, ఆయన పనితనం స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు. అనంతరం పదవీ విరమణ పత్రం అందజేసి సన్మానం చేశారు. సత్యనారాయణ సమాజంలో మరింత సేవ చేయడానికి వీలు కల్పించేలా ఆయన అనుభవాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సత్యవతి, మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ దమయంతి, అబ్రహం, కాశీరాం, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

డేవిడ్ దంపతులకు ఘన సన్మానం

- **పాల్గొన్న టీఎన్జీవోస్ నేతలు రాజ్ కుమార్, భాస్కర్, నాయకులు**

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరిటెండెంట్‌గా పనిచేస్తున్న వి.డేవిడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జె.నర్సింగరావు వారి కార్యవర్గం, ఉద్యోగుల సమక్షంలో డేవిడ్ దంపతులకు శాలువ కప్పి మెమెంటో అందజేసి..పూలదండతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రుగేష్, జాయింట్ సెక్రటరీ ఎం.ఏ.ముక్తాదర్, జయంతి రెడ్డి ఆర్గ్. సెక్రటరీ ఫిరోజ్, ఈసీ ప్రియదేవ్ ఠాకూర్, ముజాహిద్, వారి కార్యవర్గంతో పాటు సచ్చిదానంద చారి, రమేష్, అరుణ, లావణ్య, అనురాధ, రవికాంత్, జి. రాజ్‌కుమార్, విజయలక్ష్మి, ప్రవీణ, సుగుణ రెడ్డి, డి.శ్రీకాంత్, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, రామకృష్ణా రెడ్డి, సయ్యద్ ఫరూక్ అలీ, సరళాదేవి, బెన్హర్, అర్చన, విలియం, కౌసర్, రాజేందర్, ఉమాదేవి, కనీస్ ఫాతిమా, యుగేందర్, బషీర్, జేమ్స్, మంజు, అజ్మత్, షోయిల్, ఫయాజ్, హేమావతి, మార్టిన్, రాణి, శ్రీధర్, మధుకర్, వెంకటేష్, పి.శ్రీకాంత్, నర్సింహ, గిరిజ, సురేష్, ఇమ్రాన్, శేఖర్, సుదర్శన్, దేవి ప్రసాద్, కిరణ్, విజయ్ కుమార్, శశాంక్, కృష్ణ, సూర్య, స్వాతి, దర్శన, గౌసియా, సౌభాగ్యమ్మ, వనజ శివ జ్యోతి, జంబయ్య, లక్ష్మిపతి, చైతన్య సుందర్, మధు, ప్రవీణ్, సుకన్య, సౌజన్య, పరమేష్, మహేందర్, రవి, మధు, సర్ఫరాజ్, బజాజ్, లక్ష్మి, రోషన్, సునీత, శశికళ, లత, పార్వతమ్మ, అర్జున్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్జేడీ కార్యాలయ ఏడీ లక్ష్మిపతి రెడ్డికి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మిపతి రెడ్డి శనివారం పదవి విరమణ పొందారు. డీఈవో కార్యాలయ ఏడీ బి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల కె.ఆర్.రాజ్‌కుమార్, ఎం.భాస్కర్, కార్యవర్గం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో లక్ష్మిపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రుగేష్, జేసీలు ఎంఏ ముక్తాధర్, జయంతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్, ఈసీ మెంబర్లు ప్రియాదేవ్ ఠాకూర్, ముజాహిద్, ఫోరమ్ సెక్రటరీ డి.సచిదానంద చారి, రమేష్, అరుణ, లావణ్య, మల్లికార్జున్, అనురాధ, జి. రాజ్‌కుమార్, విజయలక్ష్మి, ప్రవీణ, సుగుణ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శశికాంత్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, శ్రీనివాస్ , రాణి, శ్రీధర్, మధుకర్, వెంకటేష్, పి.శ్రీకాంత్, సురేష్, శేఖర్, సుదర్శన్, దేవీప్రసాద్, కిరణ్, విజయ్ కుమార్, శశాంక్, కృష్ణ, సూర్య, స్వాతి, జంబయ్య, లక్ష్మిపతి, సుందర్, మధు, ప్రవీణ్, పరమేష్, మహేందర్, రవి, మధు, సర్ఫరాజ్, లక్ష్మి పాల్గొన్నారు.

అంధుల పాఠశాలకు మూడు కంప్యూటర్ టేబుల్స్ వితరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంధుల ప్రాథమిక పాఠశాలకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభిరామి వెంకటేష్ వారి మామ కీర్తిశేషులు సెల్వరాజ్ కృష్ణమూర్తి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల కోసం మూడు కంప్యూటర్ టేబుల్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తమ తరఫున మరింత సహకారం అందిస్తామని విద్యార్థులు దానిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు జావీద్ రవీందర్ రెడ్డి , జానయ్య, విద్యార్థులు పాల్గొన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 14 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6,50,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎం. రాకేష్ కుమార్, కొండ శ్రీధర్‌రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఎస్‌డి సాయికుమార్, మాధవ్, శ్రీనివాస్, వల్లల రవి యాదవ్, రాజేష్, గాంధీనగర్ కిరణ్ కుమార్, టిల్లు, బాసం శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-అంబర్‌పేట

యాదాద్రి జిల్లా మోత్కూర్ మార్కెట్ కమిటీకి నూతన చైర్మెన్‌గా నూనెముంతల విమల వెంకటేశ్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా గోల్నాక డివిజన్ పరిధిలోని జైస్వాల్ గార్డెన్ మాజీ జెడ్పీటీసీ కొలుకొండ యాదగిరి, హజ్ కమిటీ సభ్యుడు షార్ఫుదున్, దశరథ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం విమల వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరి గౌడ్‌కు విమల వెంకటేశ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సెయింట్ జార్జెస్ స్కూల్ 190 ఏండ్ల వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే సెయింట్ జార్జెస్ స్కూల్స్ ఉద్దేశమని మెదక్ ఇన్‌చార్జి బిషప్ డయోసిస్ రైట్ రేవ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రియోబిన్ మార్క్ అన్నారు. అబిడ్స్ గ్రామర్ స్కూల్స్ ఆవరణలో ఆ విద్యా సంస్థల 190 ఏండ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైట్ రేవ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రియోబిన్ మార్క్ హాజరై మాట్లాడుతూ.. తమ విద్యా సంస్థల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. తమ విద్యాసంస్థల 190 ఏండ్ల వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 190 ఏండ్ల సావనీంతో పాటు మెదక్ చర్చి 2025వ సంవత్సరం క్యాలెండర్‌ను రైట్ రేవ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రియోబిన్ మార్క్, రేవ్ డాక్టర్ కె.ప్రై సిల్లా పర్విల్లా రియోబిన్ మార్క్, రేవ్ డాక్టర్ పి. సోలామాన్ రాజ్, జి.ఈబర్ జయపాల్, జాన్ జనార్దన్, ఉదయ్ కుమార్ మంత్రి సొలమాన్ రాజ్, జి.ప్రభుకిరణ్, జయానంద్, మినిస్టర్లతో పాటు పలువురు ఆవిష్కరించారు. పలువురుని సన్మానించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గాయని సుజాతకు 'ప్రాజిక- సీల్ వెల్' బహుముఖ మధుర గాయని అవార్డు ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా విజయం స్వతం అవుతుందని ప్రముఖ సంగీత దర్శకులు కేఎం.రాధాకృష్ణ అన్నారు. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రాజెక్ట్ ఫౌండేషన్-సీల్‌వెల్ కార్పోరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జీనకమ్మ స్వరవైభవం శీర్షికన ప్రముఖ సినీ నేపథ్య గాయని పువాత సుజాతకు సీల్ వెల్ బహుముఖ మధుర గాయనీ శ్రేష్ట అవార్డుతో ఘనంగా సత్కరించారు. సినీ కేపట్‌లో ప్రఖ్యాత గాయని సౌత్ ఇండియా నైటింగేల్ ఎస్.జానకి పాడిన పాటలు ఆమె సుశ్రావ్యంగా అలపించిన సుజాతకు మరిన్ని అవార్డులు వరిస్తాయని ప్రముఖ సినీ నేపథ్య గాయకులు సింహ అన్న ఆకాంక్షించారు. ప్రాజిక వ్యవస్థాపకులు గాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ.. సుజాత తన గళ మాధుర్యమే తనను ఈ స్థానానికి చేర్చిందని తెలిపారు. సంస్థ ప్రధానకార్యదర్శి సుజాతను ఆశీర్వదించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు, సిద్దు, సురేశ్ కడలి, వెంకీ, సింహ, ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై 2 నుంచి సర్వే



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్


కుష్టు వ్యాధి నిర్మూలనపై శనివారం గహన్ మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీబీఆర్ మిల్స్ పట్టణ ప్రాథమిక కేంద్రాలలో ఎఎన్‌ఎం, ఆశ వర్కర్లకు లెప్రసీ, అవగాహన, కేసుల నిర్ధారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 2 తేదీ నుండి 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించాలని కోరారు. ఒంటిపైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు, చెవి వెనక, ముంజేతులు కాళ్లు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గగన్ మహల్ పట్టణ ప్రాథమిక కేంద్రం డీఎల్ఓ డాక్టర్ మురళీధర్, డాక్టర్ రాజలక్ష్మి, ఎంపీహెచ్‌ఎస్ వై.కృష్ణ, అమృత, డీవీఆర్ మిల్స్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అవంతి, పిహెచ్‌ఎన్ విజయ, ఏఎన్‌ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సీపీఐ(ఎం) నిర్మాణంలో ఎన్‌వీబీ కృషి మరువలేనిది

- ఆదర్శ కమ్యూనిస్టు నాయకులు ఎన్.వి. భాస్కరరావు : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు
- 23వ మహాసభలు ప్రారంభించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఎన్.వి.భాస్కరరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు
- అట్టహాసంగా ప్రారంభమైన సీపీఐ(ఎం) 23వ నగర మహాసభలు









నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో సీపీఐ(ఎం) నిర్మాణంలో ఎన్.వీ.భాస్కరరావు కృషి మరువలేనిదనీ, ఆయన ఆదర్శ కమ్యూనిస్టు నాయకులని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొనియాడారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ 23వ మహాసభలు ఎస్‌ఆర్‌నగర్‌లోని శ్రీనివాస నగర్ కమిటీ హాల్‌లో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ చంద్రశేఖర రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం మహాసభలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించి మాట్లాడారు. పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హైదరాబాద్ కమ్యూనిస్టు కార్మిక, ఉద్యమ నిర్మాత ఎన్వీ భాస్కరరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి రఘుపాల్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమం తెలంగాణలో సాయుధ పోరాట స్థాయికి వెళ్లటం, ఆంధ్ర ప్రాంతంలో సాంస్కృతిక ఉద్యమం, కమ్యూనిస్టు ఉద్యమం చీలికలు పేలికలు కావడం.. సోషలిజం ప్రభావం చేత పబ్లిక్ సెక్టార్ కేంద్రంగా హైదరాబాద్ ఉండటం.. ఆ పోరాటాల్లో పార్టీ ఆఫీస్ సెక్రటరీగా కామ్రేడ్ ఎన్.వి.భాస్కరరావు కీలక పాత్ర పోషించారన్నారు. హైదరాబాద్‌లో కమ్యూనిస్టు ఉద్యమ, సీపీఐ(ఎం) నిర్మాతగా ఆయను ఎన్నో ఆటు పోట్లు చూశారన్నారు. ఆ సమయంలో ఎంతో మందిని ప్రభావితం చేశారన్నారు. ప్రపంచాన్ని, భారతదేశాన్ని, మతతత్వాన్ని, హిందూత్వాన్ని అన్ని రకాల వాటిని శాస్త్రీయంగా ఆలోచించి ముందుకు వెళ్లేగలిగే శక్తి కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఎన్‌వీబీ చెప్పారన్నారు. నూతన ఆర్థిక విధానాలతో నేడు కార్మికవర్గంపై దాడి జరుగుతుందన్నారు. మళ్లీ రక్షిత విధానాలపై అమెరికా చూస్తుందనీ, అక్కడి యువత సోషలిజం వైపు చూస్తున్నారన్నారు. కామ్రేడ్ ఎన్‌వీబీ ఎప్పుడూ నాయకుడిగా చలమణికాలేదన్నారు. క్యాడర్‌లోనూ, క్యాడర్ కుటుంబాలతోనూ సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం వారిదగ్గర నుంచి నేర్చుకోవాల్సి న సుగుణం అని తెలిపారు. వారికి ప్రతి కుటుంబంతోనూ సన్నిహిత సంబంధాలుండే వన్నారు. ఎన్‌వీబీ.. కామ్రేడ్స్ సామర్థ్యాన్ని బట్టి పనులు అప్పగిస్తూ.. వారి అభివృద్ధికి తోడ్పడేవారన్నారు. కామ్రేడ్ ఎన్‌వీబీ మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన ఎలాంటి పనివిధానాన్ని ఆచరించారో.. ఈ పుస్తకం నుంచి అధ్య యనం చేసి దానిని అలవర్చుకోవాల్సిన అవసముందన్నారు.

ఎన్.వి.భాస్కరరావు కుమార్తె నిర్మల మాట్లాడుతూ హైదరాబాద్ కార్మికోద్యమ దశ, దిశ మార్చిన కామ్రేడ్ ఎన్.వి.భాస్కరరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని సమిష్టి కృషితోనే తీసుకు వచ్చామన్నారు. రెండేండ్లుగా వివిధ వ్యక్తులు, పుస్తకాల నుంచి సేకరించిన అంశాలను ప్రామాణికత కోసం కామ్రేడ్లు గంగసాని రఘుపాల్, మోతుకూరి నరహరి, పీఎస్ఎన్ మూర్తి, పావన్, భాను ప్రసాద్ మొదలైన వాళ్లతో సంప్రదించి, చర్చించి పుస్తక రూపంలోకి తెచ్చామన్నారు. 1964, 68 చీలికల తర్వాత పార్టీ నిర్మాణానికి ఎంతో కష్టపడాల్సి వచ్చిందనీ, ఎన్‌వీబీ, పార్లమెంట్ సభ్యులు లక్ష్మీదాసు, ఎం.కే స్వామి మొదలైనవారు ఎన్నో అవహేళనలు ఎదుర్కొంటూ పార్టీ నిర్మాణాన్ని బలోపేతానికి ఎంతో పాటు పడ్డారనీ, ఆ తర్వాత నాయకత్వం కార్యకర్తల తో పాటు సమిష్టిగా కృషి చేసి నగర పార్టీని పటిష్టం చేశార న్నారు. కార్మిక ఐక్యతను కాంక్షించే ఎన్‌వీబీ తన సహచర కార్యకర్తలు, నాయకుల సహాయంతో అనుకూల మైన వ్యూహాలు ఎత్తుగడలతో నగర కార్మిక వర్గ ఉద్యమ దశను, దిశను మార్చగలిగారన్నారు.

నగర మాజీ కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కామ్రేడ్ ఎన్‌వీబీ చిన్నతనంలోనే ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం సాగిన కాలంలో పుచ్చలపల్లి సుందరయ్యతో పాటు పెద్దనాయకులకు కొరియర్‌గా పనిచేశారన్నారు. పోరాట విరమణ అనంతరం తర్వాత ఏపీ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీకి ఆఫీస్ కార్యదర్శిగా పనిచేశారన్నారు. సీపీఐ(ఎం), సీపీఐగా విడిపోయిన తర్వాత హైదరాబాద్ నగర సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 1964 నుంచి 1984 దాకా కొనసాగారన్నారు. నక్సలైట్, ఇతర ఉద్యమాలతో బలహీన పడిన పార్టీని.. తిరిగి హైదరాబాద్‌లో పార్టీని బలోపేతం చేశారన్నారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో కామ్రేడ్ ఎన్‌వీబీ ముద్ర ప్రముఖమైనదన్నారు. అప్పట్లో యూనియన్ ఉద్యమం ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, నాయ కత్వాల కింద అప్రజాస్వామిక పద్ధతిలో కొసాగేదనీ, ఉద్యమంలాగా ఉండేది కాదన్నారు. ట్రేడ్ యూనియన్‌లో ఎన్నికలు జరగకుండా నాయకులు, అనుచరులు అనే పద్ధతిలో ఉండేదన్నారు. ట్రేడ్ యూనియన్ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే సంస్థలుగా నగరంలో ఏర్పడ డానికి కామ్రేడ్ ఎన్‌వీబీ ఆద్యుడు అని, మన పని విధానం చూసి ఇతర ట్రేడ్ యూనియన్లు సైతం తమ ఆరాచక పద్ధతులను మార్చుకోక తప్పలేదన్నారు. అనేక సంస్థల్లో కార్మికులను నాయకులుగా తీసుకువచ్చారన్నారు. నేడు ట్రేడ్ యూనియన్ల దశ, దిశ మార్చాల్సిన అవసరముంద న్నారు. ఉపాధ్యాయ సీనియర్ సంఘం నాయకులు మోతుకూరు నరహరి మాట్లాడుతూ శ్యామల, నిర్మల, ప్రమీల సేకరించిన సమాచారాన్ని, నగర కార్యదర్శులుగా పనిచేసిన రఘుపాల్, పీఎస్ఎన్ మూర్తి అనుభవాన్ని రం గరించి వారితో కలిసి మెరుగులు పెట్టామన్నారు. ఈ పుస్తకాన్ని తీసుకురావడంలో తనకు అవకాశం కల్పించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు చేతుల మీదుగా 59 మంది వ్యాసకర్తలకు పుస్తకాలు అందజేశారు. ఈ మహా సభల ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. దశరథ్, నాగలక్ష్మి, ఎం.వెంకటేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నరసింహా రావు, ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ పార్టీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, కె.ఎస్. రాజన్న ఎం.మహేందర్, నగర కమిటీ సభ్యులు కుమారస్వామి, ఆర్.వెంకటేష్, మారన్న, అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని దళిత జన సమితి (డీజేఎస్) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ విద్యార్థులకు సూచించారు.దళిత జన కార్మిక విభాగం (డీజేకేవీ) ఆధ్వర్యంలో శనివారం 6వ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాల వెస్లీ స్కూల్ లో పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులను బొజ్జ రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధతో పాఠాలను బోధించాలని ఆయన కోరారు. దీంతో పేద విద్యార్థులు పలు రంగాల్లో రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్లీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కోటేశ్వర్, డీజేఎస్ ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ఇన్‌చార్జి సయ్యద్ మాజీద్, నాయకులు ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, రవి, మహేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కొనసాగుతున్న కుటుంబ సర్వే..

- జోనల్ కమిషనర్ టీ. వెంకన్న
- ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఇంటి వద్ద సర్వే



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శనివారం జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రి పురంలో నివాసముండే హైదరాబాద్ ఎంపీ అసదు ద్దీన్ ఓవైసీ ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సర్వేపై జోనల్ కమిషనర్ వెంకన్నతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఇప్పటి వరకు తమ జోన్ పరిధిలో 89.91 శాతం నమో దైయిందన్నారు. మలక్‌పేట, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నూమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సర్వే కొనసాగు తుందన్నారు. సర్వేపై అన్ని ప్రాంతాల్లో ప్రజ ల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ సర్వే కార్యక్ర మంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ

ఎఫ్‌సీఎస్ పీటర్, వీరాచారి ది అక్రమ కలయిక



నవతెలంగాణ-ముషీరాబాద్

నిన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న ఎఫ్‌సీఎస్ పీటర్, రాగి వీరాచారిల అక్రమ కలయిక వెనుక ఆంతర్యం ఏమిటని హెబ్రోన్ చర్చ్ సొసైటీ చైర్మెన్ కురియన్ ప్రశ్నించారు. గోల్కొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 30న పరస్పర అంగీకారం (ఎంఓయు)లో సంతకం చేసిన 8మందిలో ఎఫ్‌సీఎస్ పీటర్ ఒకరని, దీన్ని నిస్సిగ్గుగా పీటర్ ఉల్లంఘించారని ఆయన తెలిపారు. ఇద్దరు స్థానికేతరులు ఒకటై స్థానిక సంఘ సభ్యులపై పెత్తనం చేయడానికి వీరు అక్రమ సంబంధం కుదుర్చుకున్నారని తెలిపారు. రాగి వీరాచారి, ఎఫ్‌సీఎస్ పీటర్‌లు నిన్నటి వరకు ఒకరిపై ఒకరు 307 కేసులు నమోదు చేసుకున్నారని, ఇప్పుడు వీరిద్దరూ బెయిల్‌పై ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి కోశాధికారిగా ఉన్న వీరిద్దరూ భక్తులు సమర్పించిన కానుకలను ఖాళీ చేసిన ఘనులని పేర్కొన్నారు. మరోమారు ఇద్దరు ఒకటై సంఘాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి, ఖజానాను ఖాళీ చేయడానికి ఒకటయ్యారని విమర్శించారు. బ్రదర్ భక్త సింగ్ ఏర్పాటు చేసిన ట్రస్టుకు ప్రస్తుత వీరికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సొసైటీ కురియన్, జాన్ సుబ్బారెడ్డి, సాంసన్, జాన్ స్టీవర్ట్, ఏసు పాదం, పీటర్ రాయ్ తదితరుల నేతృత్వంలో బలంగా ఉందని తెలిపారు. వీరికి ఇందులో స్థానం లేదన్నారు. ఢిల్లీకి చెందిన కాంగ్రెస్ మైనారిటీ వింగ్ అనిల్ థామస్ అనే వ్యక్తి ఈ చర్చిలో వ్యవహారంలో తలదూర్చి పావులు కదుపుతున్నారని, అందులో ఎఫ్‌సీఎస్ పీటర్ పావుగా మారారని ఆరోపించారు.

ఇన్నోవిస్టా -2024 అదుర్స్.. ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



- సీఎస్ఐఆర్ - ఎన్జీవర్ఐ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఈవీఎస్.ఎస్.కె బాబు



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులు కనబరచిన ఇన్నోవిస్టా-2024 అదర హో అనేలా అబ్బురపరిచాయి.. ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు.. విద్యార్థులు కనబరచిన ప్రదర్శనలు ప్రతిభకు జీవమిచ్చాయి. వారి కలల సహకారంకు నిదర్శంగా నిలిచాయి. ప్రదర్శనలు తిలకిస్తున్న వారు ప్రతిభను అభినందించారు. విద్యార్థులలో అంతర్లీలంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ వైజ్ఞనిక ప్రదర్శనలు ఎంతోగానో దోహదం పడుతాయని సీఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఈవీఎస్.ఎస్.కెబాబు పేర్కొనారు. ఈ మేరకు శనివారం అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లోని ఇన్నోవిష్ట-2024 వైజ్ఞానిక ప్రదర్శనను (సైన్స్ ఎగ్జిబిషన్) బాబు, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ షాజహాన్ అంటోనీ, బ్రదర్ విలియమ్ డేమెల్, బ్రదర్ ఆపాలి డిసౌజా, బ్రదర్ జాకోబ్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సైన్స్, క్రీడలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో రాణించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం బ్రదర్ షాజహాన్ ఆంటోనీ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదులు, పుస్తలకు పరిమితం కాకుండా మానసిక స్థైర్యం పెరిగే క్రీడలు, విజ్ఞానాన్ని పెంపొందించే ఇలాంటి ఇన్నోవిస్టా వైజ్ఞానిక ప్రదర్శన పట్ల తమ అభిరుచిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు స్నేహ పూర్వకమైన వాతావరణాన్ని అలవర్చుకొని విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు సొంతంగా తయారు చేసిన రోబోటిక్, సౌరశక్తి, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, మానవాన్ని గుండె పనితీరు, బయోడైవర్సిటీ, నీటి శుద్ధి కేంద్రాలు, గాలిలో ఎగిరే విమానాలు, నేలపై నడిచే రోబోటిక్‌లు వాటి పనితీరును ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. నగరంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వైజ్ఞానిక ప్రదర్శన తిలకించి, ప్రతిభను ఆస్వాదించారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైన్స్ పరికరాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజిత్ కుమార్, బాల్‌రెడ్డి, సంపత్ కుమార్, బ్రిజ్ మోహన్, రమేష్, అక్షయ విలియమ్, సంధ్య రాణి, దీప్తి జైస్వాల్ , సునీత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గురజాడ మనకు వెలుగుజాడ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గురజాడ 109వ వర్ధంతి సందర్భంగా గురజాడ ఫౌండేషన్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో శనివారం 'మహాకవి గురజాడ ఆలోచనలు, ఆకాంక్షలు-నేటి ప్రాసణిత' అనే శీర్షికన విశ్వవిద్యాలయం సెమినార్ హాల్‌లో జాతీయ సదస్సును నిర్వహించారు. గురజాడ ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కావ్యలి గోపాలకృష్ణ సభాధ్యక్షత వహించగా మహిళా-విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్యధనంజయ్ ముఖ్యఅతిథిగా హాజరై అభినందించారు. గురజాడ మనకు వెలుగుజాడ అని ప్రశంసించారు. గురజాడ కవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయని కొనియాడారు. సదస్సుకు హెజురైన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాలు పాఠ్య ప్రణాళిక సంఘాధ్యక్షులు డాక్టర్.ఏలె విజయలక్ష్మి మాట్లాడుతూ.. గురజాడవారి 'కాసులు' నిజమైన ప్రేమభావనకు తార్కామన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన చేగిరెడ్డి రాధారాణి మాట్లాడుతూ.. గురజడ కావ్యాలనుండి ధైర్యం, సావాసం వంటి లక్షణాలను అందిపుచ్చుకోవాలన్నారు. కీలకోపన్యాసం చేసిన డాక్టర్.వాడేవు వీరలక్ష్మీదేవి ప్రసంగిస్తూ గురజాడ వారి పూర్ణమ్మ నివృస్వామ్యవ్యవస్థకు చెంపపెట్టులని, దేశభక్తి ద్వారా 'మేక్ ఇన్ ఇండియాకు స్ఫూర్తి నిచ్చాడని అభిప్రాయపడ్డారు. గురజాడ తరతరాలకు స్ఫూర్తి అని గోపాలకృష్ణ అన్నారు. డాక్టర్ బోటగద్ది అనిల్ కుమార్ సభాసమన్వయం చేయగా డాక్టర్ మోహన్‌రావు సదస్సు ఉవశ్యకతను తెలియజేసి, గురజాడ వారి 'మై థాట్స్' ను పంచుకున్నారు. నృత్యా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ అధ్యక్షురాలు డాక్టర్. ఎం.దేవేంద్ర, డాక్టర్. హంసమ్మ, డాక్టర్. ఎ. రాజుణుమూర్ డాక్టర్. ఎస్. జ్యోతి, డాక్టర్. వి. వెంకట్రామ్ రెడ్డి, డాక్టర్. ఎల్. విద్యుజు, డాక్టర్. అరవింద లు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు

లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం..

- సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి రేణుక యార



నవతెలంగాణ-ధూల్‌పేట్

మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, సివిల్, ఇతర కేసుల సత్వర పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 14న నిర్వహిస్తున్నామని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్ రేణుక యార అన్నారు. శనివారం సిటీ సివిల్ కోర్టులోని తన ఛాం బర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రతి కక్షిదారుడు డిసెంబర్ 14న లోక్ ఆదాలత్‌ను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ ఏడాది మార్చి, జూన్ అలాగే సెప్టెంబర్ నెలాలో యాక్సిడెంట్, సివిల్ కేసులు, ఇతర కేసులు 1643 పరిష్కరించి సంబంధిత కక్షిదారులకు వంద కోట్లకు పైగా నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. వివిధ ప్రమాదాల్లో చనిపోయిన వారి కేసులు సత్వ రమే పరిష్కారం అవుతుండగా, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఉస్మానియా ఆర్థో విభాగంలో ఉస్మానియా ఆస్పత్రి పర్యవేక్షకులు రాకేష్ సహాయంతో డిసెంబర్ 2,3,9,10 తేదీల్లో మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బోర్డ్‌లో అంగవైకల్యం ఉన్న వారి అర్హత మేరకు ధ్రువీ కరణ పత్రాలు జారీ చేస్తున్నామన్నారు. దీంతో కక్షిదారులకు నష్ట పరిహారం ద్వారా సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి సత్వరమే లబ్ధి చేకూరుతుందని తెలిపారు. యాక్సిడెంట్ కేసుల కై మెడికల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన పర్యవేక్షకులు, ఇతర ఉన్నతాధికారులకు జడ్జిని అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ హైదరాబాద్
మానవి
ఆదివారం
1 డిసెంబరు 2024
www.navatelangana.com

మంచి ప్రవర్తన...

ప్రియమైన వేణు గీతికకు..

నాన్న ఎలా ఉన్నావు? ఈ మధ్యనే 'ఆఫీసు పనులతో తీరుబడి లేదమ్మా' అన్నావు. కష్టపడుతున్నావు, చాలా సంతోషం నాన్న. నీకు ఈ రోజు మనిషి ప్రవర్తన గురించి వివరంగా చెప్తాను. ప్రవర్తనను ఇంగ్లీష్‌లో బిహేవియర్ అంటారు. దీన్నిబట్టి ఎదుటి వాళ్ళు నీ మీద ఓ అభిప్రాయాన్ని ఏర్పరుచుకుంటారు. చాలా మందిని చూస్తుంటాను. ఎలా ప్రవర్తించాలో తెలియదు. నలుగురిలో ఉన్నప్పుడు, ఒకరి ఇంటికి వెళ్ళినప్పుడు, ఉద్యోగం చేసేచోట ఎక్కడ అయిన సరే ఇది చాలా ముఖ్యం. ఒకరి ఇంటికి వెళ్ళినప్పుడు వాళ్లకు తగ్గట్టుగా మన ప్రవర్తన ఉండాలి. ఉదాహరణకి వాళ్ళు ఏ సమయానికి లేస్తే మనం అదే సమయానికి లేవటం, వాళ్ళతో పాటు బ్రేక్ఫాస్ట్, భోజనం చేయటం, వాళ్ళు పెట్టింది తినటం చేయాలి. వాళ్లకు పనిలో ఏమైనా సాయం చేయాలేమో అడగాలి. ఏదైనా వస్తువు తీసుకునేట ప్పుడు ఇది తీసుకోవచ్చా అని అడగాలి. ఉద్యోగం చేసే చోట నీ ప్రవర్తనను కూడా పరిగణలోకి తీసుకుంటారు. పై అధికారులతో మాట్లాడేట ప్పుడు వినయంగా మాట్లాడాలి. తోటి ఉద్యోగులతో కూడా మర్యాదగా మాట్లాడాలి.

అమ్మ లేఖ

కొందరుంటారు వయసులో ఎంత పెద్దవారైనా ప్రవర్తన బాగుండదు. ఎవరితో ఎలా ఉండాలో కూడా తెలియదు. అతి స్వతంత్రం చూపిస్తుంటారు. ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తారు. అడక్కుండానే ఇంట్లో వస్తువులన్నీ కదిలిస్తుంటారు. ఏదైనా అడిగి తీసుకోవాలి. కొందరు ఎవరింటికెళ్లినా ఆ ఇంటి విషయాలు ఇతరులకు పూస గుచ్చి చెప్తుంటారు. ఇది పెద్ద తప్పు. ఇంకొందరైతే స్వతంత్రం ఉంది కదా అని వాళ్ళ బట్టలు వేసుకోవడం, డబ్బులు వాడుకోవడం చేస్తుంటారు. అందుకే పిల్లల ప్రవర్తనపై తల్లి తండ్రులు ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచాలి. వాళ్ళను సరిదిద్దుతూ ఉండాలి. చిన్నప్పుడు సరిదిద్దక పోతే పెద్దయ్యాక వాళ్ళ ప్రవర్తనలో మార్పు ఉండదు. ఒక్కోసారి ప్రయాణాలు చేసేటప్పుడు తోటి ప్రయాణికుల ప్రవర్తన ఇబ్బంది కరంగా ఉంటుంది. ఇంట్లోలా బయట ఉండకూడదు. మనం ఎక్కడ ఉన్నామో గుర్తుపెట్టుకొని ప్రవర్తించాలి.

నాన్న చిన్న దానివి కాబట్టి చెప్తున్నాను. ఇటువంటి వాళ్ళు నీకు ఇప్పటికే తారస పడుంటారు. భవిష్యత్తులో ఇంకా చాలా మంది ఎదురౌతారు. పెద్దవాళ్ళు వచ్చినప్పుడు లేచి నిలబడాలి. వాళ్ళను గౌరవించాలి. ఈ రోజు వరకు నాకు నీ మీద, నీ ప్రవర్తన మీద ఎటువంటి ఫిర్యాదు రాలేదు. నీ మీద అందరికి మంచి అభిప్రాయం ఉంది. ఉద్యోగం చేసే చోట కూడా మంచి పేరు తెచ్చుకుంటున్నందుకు అభినందిస్తూ.. తల్లిగా సంతోషిస్తూ.. భవిష్యత్తులో కూడా ఇలాగే ఉండాలని ఆకాంక్షిస్తూ...



ప్రేమతో అమ్మ
- పాలపర్తి సంధ్యారాణి

మహిళా వ్యాపారవేత్తలకు వెన్నుదన్నుగా..

ప్రతి మహిళకు జీవితంలో ఏదో సాధించాలనే కోరిక ఉంటుంది. కేవలం కోరిక కుంటే సరిపోదు ఆశయం కూడా బలంగా ఉండాలి. అది ఉన్నా ఎన్నో అవాంతరాలు చుట్టుముడతాయి. అన్నింటినీ ధైర్యంగా, తెలివిగా ఎదుర్కోవాలి. ముఖ్యంగా వ్యాపారం ప్రారంభించాలంటే ఎంతో ఆలోచించాలి. అలాంటి వారి కోసమే అవనీత్ కోహ్లి ఎన్‌క్యూబే అనే సంస్థను ప్రారంభించారు. దీని ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలకు సహకరిస్తున్న ఆమె పరిచయం క్లుప్తంగా...



2012లో అవనీత్ కోహ్లి ఇమేజ్ కన్సల్టింగ్‌లో తన మొదటి వెంచర్‌ను ప్రారంభించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, రిలయన్స్ గ్రూప్, మోడ్ ఆర్ట్‌తో పాటు ఇతర పెద్ద బ్రాండ్‌లతో కలిసి పనిచేశారు. తన సొంత ఖర్చులతోనే ఆమె దాన్ని రెండున్నర ఏండ్ల పాటు నడిపించారు. తర్వాత కాలంలో దాన్ని మూసివేయవలసి వచ్చింది. అవనీత్ అబుదాబిలో పుట్టి పెరిగారు. ఆమె తల్లిదండ్రులు చాలా దశాబ్దాల కిందట అబుదాబి వలస వెళ్లారు. అవనీత్ తన పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత ముంబైలో మేనేజ్‌మెంట్ చదివి, మీడియాలో తన మొదటి ఉద్యోగాన్ని ప్రారంభించారు. అక్కడ ఏడేండ్లు యాంకర్‌గా పని చేశారు.



నాలుగేండ్లలో వారు ఆరు ప్రాజెక్టులను పూర్తి చేశారు. మహిళలు తమ ఆలోచనలు పంచుకోవడానికి, నెట్‌వర్క్ చేయడానికి బెంగుళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, పూణె, అహ్మదాబాద్, దుబాయ్‌లలో తమ సహాయకులను ఏర్పాటు చేశారు.

సవాళ్లను అర్థం చేసుకోవడం

'నేను మీడియా కెరీర్‌తో పాటు నా వ్యాపారాన్ని కూడా ప్రారంభించాను. అయితే వ్యాపారంలో నాకు బలమైన పునాది లేదు. అన్నింటినీ నేర్చుకునేందుకు చేసిన ప్రయత్నం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురయ్యాను. దాంతో నాకు నేనుగా ఆలోచించుకొని కెరీర్‌కి కొంత విరామం ఇచ్చి ఇంటికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నాను' అని ఆమె ఓ వెబ్‌సైట్‌తో పంచుకున్నారు. ఆ సమయం ఆమెకు మూడు సవాళ్లను అర్థం చేసుకునేలా చేసింది. అవి వ్యాపారంపై అవగాహన లేకపోవడం, సాంకేతికత నెట్‌వర్కింగ్, పెట్టుబడి. అటువంటి సమయంలోనే లైఫ్ అండ్ బిజినెస్ విజన్ కోచ్‌గా కూడా ఆమె సర్టిఫికేషన్ పొందారు.

అహుజా ఎంక్యూబే

బిజినెస్ విజన్ కోచ్‌గా ట్రెనింగ్ తీసుకునే సమయంలో ఆమె edtech కంపెనీని నిర్మిస్తున్న దీక్షా అహుజాను కలుసుకున్నారు. ఇద్దరూ ఒకే విధమైన అభిరుచులు కలిగి ఉన్నారు. అలాగే ఇద్దరూ ఎదుర్కొన్న సవాళ్లు కూడా ఒకేలా ఉన్నాయి. ఈ అనుభవాలే వారి మధ్య బంధాన్ని ఏర్పరిచాయి. ఇద్దరూ కలిసి అహుజా ఎంక్యూబేను వ్యాపారంలో అనుభవం లేని వారికి, పెట్టుబడి లేక ఇబ్బంది పడుతున్న వారికి సహకరించేందుకు ఓ వేదికగా మార్చాలనుకున్నారు. వివిధ కోణాలను అన్వేషించాలనుకున్నారు. ఆ ఆలోచనతోనే కోహ్లి ఎన్‌క్యూబేలో అవనీత్ సహ వ్యవస్థాపకురాలిగా చేరారు.

నైపుణ్య కార్యక్రమాలు

'మొదటి నుండి రెండు విషయాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మా సొంత అనుభవాల నుండి ఇతర మహిళలకు వారి వ్యాపార ప్రక్రియను సరళీకృతం చేయాలనుకుంటున్నాం. అయితే మేము కొన్ని అంతరాలను గుర్తించాము. వాటిని పరిష్కరించడం ప్రారంభించాము' ఆమె వివరించారు. మహమ్మారి సమయంలో నేర్చుకోవడం కోసం తపించే వ్యక్తులతో వారిద్దరూ కంటెంట్‌ను అప్‌లోడ్ చేసారు. వెబ్‌నార్లు, ఫోరమ్‌లు, అలాగే నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించారు. 2021 చివరిలో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో ఈవెంట్‌లను ప్రారంభించారు. మహిళా వ్యాపారవేత్తలకు పెట్టుబడులను అందించడానికి నిధులు సమకూర్చుకోవడం కూడా ముఖ్యమైన భాగంగా వారు భావించారు.

అంతరాన్ని తగ్గించడం

నాలుగేండ్లలో వారు ఆరు ప్రాజెక్టులను పూర్తి చేశారు. మహిళలు తమ ఆలోచనలు పంచుకోవడానికి, నెట్‌వర్క్ చేయడానికి బెంగుళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, పూణె, అహ్మదాబాద్, దుబాయ్‌లలో తమ సహాయకులను ఏర్పాటు చేశారు. 'గత ఏడాది మేము మహిళా వ్యవస్థాపకులను ఒకే చోట చేర్చడానికి బెంగళూరులో స్టార్టప్‌ల కోసం మైక్రోసాఫ్ట్‌తో కలిసి ప్రారంభించిన నెట్‌వర్క్ హర్ అనే ఈవెంట్‌ను ప్రారంభించాం. ఎన్‌క్యూబే గ్లోబల్ ఇమ్మర్షన్ వీక్ (ఈజీఐడబ్ల్యూ) అనేది మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో సహాయపడేందుకు నిర్వహించే కార్యక్రమం' అని ఆమె వివరించారు.

పెట్టుబడి పరిజ్ఞానం

బిజినెస్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్‌ల ద్వారా మహిళలు అక్కడ తమ అనుభవాలను పెంచుకుంటారు. పెట్టుబడిదారులతో సంబంధాలను ఏర్పరచుకోవడం, టెక్నాలజీపై అవగాహన కోసం వ్యక్తిగత వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాం. ఇవన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతాయి. ఏడాదికి ఓ సారి ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేస్తారు. 'పెట్టుబడికి సంబంధించిన పరిజ్ఞానంలో కూడా తీవ్రమైన అంతరం ఉందని మేము గ్రహించాము. మహిళలు మహిళలలో మళ్లీ పెట్టుబడులు పెట్టేలా చేయాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు, సెషన్‌లు నిర్వహిస్తున్నాం. అయితే మగవారితో కూడా కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాం' అని ఆమె చెప్పారు.



అహుజా ఎంక్యూబేను వ్యాపారంలో అనుభవం లేని వారికి, పెట్టుబడి లేక ఇబ్బంది పడుతున్న వారికి సహకరించేందుకు ఓ వేదికగా మార్చాలనుకున్నారు. వివిధ కోణాలను అన్వేషించాలనుకున్నారు.

మద్దతు కోసం ఒక ఫ్రేమ్‌వర్క్

మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను నిలబెట్టుకోవడానికి అనేక అవాంతరాలు ఉన్నాయని ఆమె నొక్కి చెబుతున్నారు. 'నేడు మహిళలు అనేక వనరులను కలిగి ఉన్నారు. చాలా ఫ్రేమ్‌వర్క్‌లు ఉన్నాయి. ఒకరు Canvaని ఉపయోగించి వ్యాపార ప్రణాళికను సృష్టించవచ్చు. ఇలా ఆధునిక టెక్నాలజీని మహిళలు సద్వినియోగం చేసుకోగలిగేంత పరిజ్ఞానం ఉంది' అని అవనీత్ అంటున్నారు. ఆ ప్రయత్నమే వారు చేస్తున్నారు. మహిళలు తమ ఇంటి నుండే వెంచర్లను నిర్మించడానికి ఇష్టపడుతున్నారు. దాంతో కొంత ఇబ్బందులు ఉంటున్నాయని ఆమె అభిప్రాయపడుతున్నారు.

మహిళలు సిద్ధంగా ఉన్నారు

'మహిళలు ఆలోచించడంలో, వ్యాపారాన్ని సరైన ప్రణాళికతో రూపొందించడంలో, పెట్టుబడి పెట్టగలిగేలా చేయడంలో ఇంక్యుబేటర్లు భారీ పాత్ర పోషిస్తాయి. అయితే వారి వ్యాపారం పెట్టుబడి పెట్టదగినదా లేదా అని నిర్ణయించుకోవడంలో కొంత గ్యాప్ వుంది. ఆలోచనలు విస్తృతంగా లేని మహిళల్లో విశ్వాసాన్ని పెంపొందించడం అతిపెద్ద సవాలు. వారిని అందుకు తగిన విధంగా సిద్ధం చేసేందుకే మేము ఉన్నాము. ఇప్పుడు వారు సిద్ధంగా ఉన్నారు' ఆమె వివరిస్తున్నారు. భవిష్యత్తులో వీరంతా స్కేలింగ్, బిల్డింగ్ స్ట్రక్చర్ సిస్టమ్‌లతో పాటు మార్కెట్‌లో తమ ఉనికిని బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నాం. 'ప్రారంభించడం సరైనదో కాదో తెలుసుకోవడానికి ఉత్తమ మార్గం ముందు ప్రారంభించడమే. చిన్న ప్రయోగాలతో ముందుకు వెళ్లండి. గతంలో ఆ పని చేసిన మార్గదర్శకులతో మాట్లాడండి. అన్నింటికంటే మించి మీరు లక్ష్యంగా పెట్టుకున్న కష్టమర్లతో స్వయంగా మాట్లాడండి. అతిగా ఆలోచించడం మానేయండి కచ్చితంగా విజయం మీదే' అంటూ ఆమె తన మాటలు ముగించారు. ■

టీజీపీఎస్సీ చైర్మెన్‌గా బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మెన్‌గా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ప్రస్తుత చైర్మెన్ మహేందర్‌రెడ్డి పదవీకాలం వచ్చేనెల రెండున (సోమవారం) ముగియనుంది. అదేరోజు టీజీపీఎస్సీ చైర్మెన్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయనకు ఇంకా సర్వీసు ఉండగానే స్వచ్ఛంధ ఉద్యోగ విరమణ (వీఆర్‌ఎస్)కు దరఖాస్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించినట్టు సమాచారం. బుర్రా వెంకటేశం నియామక దస్త్రంపై గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సంతకం చేశారు. ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసే అవకాశమున్నది. టీజీపీఎస్సీ చైర్మెన్ నియామకానికి సంబంధించి ఈనెల 20 వరకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. సెర్చ్ కమిటీ పరిశీలించి సీనియర్ ఐఏఎస్ అధికారిగా ఉన్న బుర్రా వెంకటేశాన్ని నియమించడం గమనార్హం. టీజీపీఎస్సీ సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనితా రాజేంద్ర, ఇండియన్ పోస్టల్ సర్వీస్‌లో రిటైర్డ్ అధికారి అమీర్ ఉల్లాఖాన్, జేఎన్టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ నర్రి యాదయ్య, యరబాది రామ్మోహన్‌రావు, పాల్వాయి రజనీకుమారి కొనసాగుతున్నారు. గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంతో టీజీపీఎస్సీ అభాసుపాలైన విషయం తెలిసిందే. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రతిష్ఠను మూటగట్టుకుంది. దీంతో నిరుద్యోగులు, రాజకీయ పార్టీల నాయకుల నుంచి తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేస్తామంటూ ప్రకటించింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో యూపీఎస్సీ చైర్మెన్‌తో భేటీ అయ్యారు.

మారుమూల గ్రామం నుంచి టీజీపీఎస్సీ చైర్మెన్ దాకా...

టీజీపీఎస్సీ చైర్మెన్‌గా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుతం జనగామ జిల్లా ఓబుల్ కేశవాపురం గ్రామంలో జన్మించారు. మారుమూల గ్రామం నుంచి టీజీపీఎస్సీ చైర్మెన్ స్థాయి వరకు ఆయన ఎదిగారు. వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలోనే పదో తరగతి వరకు చదివారు. ఇంటర్మీడియెట్ విద్య కోసం హైదరాబాద్‌కు వచ్చారు. ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చేస్తూ షేక్‌పేట పరిధిలో హోం ట్యూషన్ చెప్తూనే చదువుకున్నారు. 1990లో మొదటిసారి సివిల్స్ రాసి సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సంపాదించారు. 1995లో మరోసారి సివిల్స్ రాసి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టాపర్‌గా నిలిచారు. 1996లో ఆదిలాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005 నుంచి 2009 వరకు మెదక్, గుంటూరు జిల్లాల కలెక్టర్‌గా పనిచేశారు. తెలంగాణ ఏర్పడ్డాక హోంశాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2015 నుంచి 2019 వరకు పర్యాటక, యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా గవర్నర్ ముఖ్యకార్యదర్శిగా, జేఎన్టీయూ హైదరాబాద్ ఇన్‌చార్జ్ వీసీగా కొనసాగుతున్నారు. 65 రోజుల్లో డీఎస్సీ-2024ను నిర్వహించి 11 వేల మంది ఉపాధ్యాయులకు



నియామకపత్రాలను అందజేశారు. న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా 35 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, 22 వేల మందికి పదోన్నతులను కల్పించారు. ఆయనకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ భాషలపై పట్టుంది. స్పానిష్, పోర్చుగీసు, ఇండోనేషియా, అరబిక్, ఉర్దూ, తమిళం, మలయాళం, జపనీస్ భాషలపైనా అవగాహన ఉన్నది. ఆయన రాసిన సెల్ఫీ ఆఫ్ సక్సెస్ ఇంగ్లీష్ పుస్తకం, గెలుపు పిలుపు, జీవన ధన్యశతకం, బుద్ధ శతం వంటి పుస్తకాలు ప్రాచుర్యం పొందాయి. ఆయన మాతృమూర్తి కోరిక మేరకు స్వగ్రామంలో శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యుల పదవీకాలం 62 ఏండ్లు నిండే వరకు లేదంటే నియామకం నుంచి ఆరేండ్ల వరకు ఉంటుంది. అందులో ఏది ముందుగా వస్తే అప్పుడు వారు ఆ పదవి నుంచి వైదొలగాల్సి ఉంటుంది. అయితే టీజీపీఎస్సీ చైర్మెన్‌గా బుర్రా వెంకటేశం 2030 వరకు కొనసాగుతారు.

మహా సీఎం తేలకుండానే 5న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఏర్పాటుపై ప్రతిపక్షాలు నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

శిండే అసంతృప్తితో ఉన్నారా..?

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే అసంతృప్తితో ఉన్నట్టు శివసేన చీలకవర్గీయులు అంటున్నారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఆయన సొంతూరుకు వెళ్లిపోయారు. దీంతో సీఎం ఎంపిక, శాఖల కేటాయింపుల విషయంలో కూటమి నిర్ణయంతో ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలిసింది. మోడీ, అమిత్‌షా చెప్పినట్టు వింటానన్న శిండే అనారోగ్య సమస్యలతో ఊరికి వెళ్లినట్టు మరోపక్క ప్రచారం జరుగుతోంది. అక్కడి వైద్యబృందాలను పంపినట్టు కథనాలూ వస్తున్నాయి.

కీలక ప్రకటనతో సవాలా..లేక రాజీనా..?

తన భవిష్యత్తు కార్యాచరణపై శిండే కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో ఆయన మహాయుతి కూటమితో కలిసే ఉంటారా? లేదా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కొత్త సీఎంగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపు ఖాయమనే ప్రచారం జరుగుతున్నా.. రేసులో కొత్తగా మురళీధర్ మోహెూల్ పేరు తెరపైకి వచ్చింది. బీజేపీ పుణె ఎంపీ అయిన మురళీధర్ ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఈయన మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా ఆ పోస్టులపై మురళీధర్ స్పందించారు. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. సీఎం రేసులో తన పేరు ఉందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా కల్పితమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎవరనే విషయం బీజేపీ పార్లమెంటరీ బోర్డు తేలుస్తుందని, సోషల్ మీడియా కాదని వివరణ ఇచ్చారు. తమ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ నాయకత్వంలో మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ పోరాడి, అద్భుత విజయం సాధించిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇదంతా బాగానే ఉన్నా... మరి ఫడ్నవీస్ సీఎం క్యాండెట్ అయితే..ప్రమాణ స్వీకారోత్సవ ముహూర్తం ఖరారు చేసి పేరు ఎందుకు ప్రకటించలేదనే ప్రశ్న ఉదయిస్తోంది. అంటే అటు ఫడ్నవీస్, ఇటు శిండే కాకుండా మరొకరిని తెచ్చి సీఎం పీఠంపై కూర్చోపెట్టాలని బీజేపీ అధిష్టానం ఎత్తులు వేస్తుందా అని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు సీఎం రేసులో మురళీధర్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ, విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను అగ్రనాయకత్వం పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

నీటిపారుదల శాఖలో అవినీతి తిమింగలం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్టు ఏసీబీ సోదాల్లో స్పష్టమైంది. ఈనేపథ్యంలో శనివారం జలసౌధలో చర్చోపచర్చలు చోటు చేసుకున్నాయి. కార్యాలయంలోని అనేక విభాగాల్లో ఈ విషయమై గుసగుసలు వినిపించాయి. అమ్యామ్యాలకు అలవాటుపడిన కొందరు అధికారులు, ఇంజినీర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నీటిపారుదల శాఖ మరోసారి సోషల్‌మీడియాకు ఎక్కింది. సంబంధిత ఏఈఈపై పోస్టులు భారీగా వచ్చాయి. కేజీల కొద్దీ బంగారం, వ్యవసాయ భూములు, ఇతర భవనాలు సైతం ఏఈఈ అక్రమంగా కూడబెట్టినట్టు సమాచారం. అనేక భారీ ప్రాజెక్టులు ఈ శాఖ పరిధిలో ఉన్నాయి. నిరంతరం నిర్మాణ సంబంధ కార్యకలాపాలతో నీటిపారుదల శాఖ తీరికలేకుండా ఉంటుంది. ఎప్పుడో ఏదో ప్రాజెక్టుకు టెండర్లు పిలుస్తూనే ఉంటారు. బిల్లులు సైతం చెల్లిస్తారు. పెండింగ్ బిల్లులు సైతం కోట్లల్లోనే ఉంటాయి. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో అధికారులు, ఇంజినీర్లు కుమ్మక్కవుతారనే ప్రచారం ఇప్పటికే ఉంది. అధికార పలుకుబడితో నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు, ఇంజినీర్లు విలువైన ప్రజాధనాన్ని కొల్లగొడుతారనే విమర్శలూ ఉన్నాయి. ఆరు నెలల క్రితమే లంచం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లాలో ఈఈ బన్సీలాల్, ఏఈలు నిఖేష్, కార్తీక్ ఏసీబీకి చిక్కిన విషయం విదితమే. ఇప్పటికే ఏఈఈ నిఖేష్ సస్పెన్షన్‌లో ఉన్నారు.

రాజకీయాలకు స్వల్ప విరామం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయాలకు స్వల్ప విరామం ప్రకటించారు. శనివారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. "కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోడానికి వెళుతున్నాను. నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా కోల్పోతారేమో" అంటూ పోస్ట్ చేశారు. గత కొద్ది రోజులుగా రాజకీయాల్లో బిజీగా ఉన్న కేటీఆర్ అమెరికాలో ఉన్న తన కుమారుడిని చూసేందుకు రాజకీయాలకు స్వల్ప విరామం ప్రకటించారని భావిస్తున్నారు.

కేజ్రీవాల్‌పై ద్రవంతో దాడి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ద్రవంతో దాడి చేశారు. శనివారం దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోని సావిత్రినగర్‌లో కేజ్రీవాల్ పాదయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనపై ఓ వ్యక్తి ద్రవం చల్లాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పాదయాత్రలో అరవింద్ కేజ్రీవాల్ మద్దతుదారుల మధ్య నడుచుకుంటూ వెళ్తున్నారు. పాదయాత్రలో భాగంగా కేజ్రీవాల్ వెనుక నిలబడి ఉన్న వ్యక్తులను పలకరిస్తున్నప్పుడు, ఒక్కసారిగా గుంపులో నుంచి వచ్చిన వ్యక్తి బాటిల్‌ను తీసి.. అందులో ఉన్న ద్రవాన్ని కేజ్రీవాల్‌పై పోసేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆ సీసాలోని ద్రవం కొంచెం కేజ్రీవాల్‌పై పడింది. వెంటనే కేజ్రీవాల్‌తో పాటు అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది వారి ముఖాలు తుడుచుకోవడం కనిపించింది. భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని పట్టుకున్నారు. అయితే ఆ వ్యక్తి అదే ప్రాంతానికి చెందినవాడిగా భావిస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు పోలీసు అధికారి తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. సదరు వ్యక్తిని అశోక్ ఝాగా గుర్తించారు. అయితే, గతంలోనూ కేజ్రీవాల్‌పై ఇదే తరహాలోనూ ఇంక్ పోసిన సందర్భాలు ఉన్నాయి.

దేశ రాజధానిలో మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేదు : ఆప్

ఈ పరిణామంపై ఆప్ స్పందిస్తూ.. ' దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రి సురక్షితంగా లేకుంటే సామాన్యుడు ఎక్కడికి వెళ్తాడు? అని ప్రశ్నించింది. ఈ ఘటనపై బీజేపీ నేతృత్వంలోని కేంద్రంపై మండిపడింది. బీజేపీ పాలనలో ఢిల్లీ శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కలిగిస్తోందని పేర్కొంది. ఢిల్లీ పోలీసులు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కింద పని చేస్తున్నారని విమర్శించింది. ఈ దాడి వెనుక బీజేపీ హస్తం ఉందని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు కుప్పకూలాయని, కేంద్ర ప్రభుత్వం, హెూంశాఖ మంత్రి ఏం చేయడం లేదంటూ విమర్శించారు. అయితే ఫిబ్రవరిలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

తాకట్టుపెడుతున్న మురిపెం

నవ తెలంగాణ - బిజినెస్ డెస్క్



ఎన్నో ఆశలు, సంతోషాలతో కొనుక్కునే బంగారం తాకట్టు పడుతోంది. దేశంలో తగ్గిన ఆదాయాలు, భారీగా పెరిగిన ఖర్చులు పసిడి తనఖాకు దారీ తీస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఇటీవల ఏడాది కాలంలో అమాంతం పెరుగుతోన్న వ్యయాలను తట్టుకోవడానికి ప్రజలు ఉన్న బంగారాన్ని భారీగా కుదువ పెట్టేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ కాలంలో పసిడి అప్పులు ఏకంగా 50.4 శాతం ఎగిసి రూ.1,54,282 కోట్లకు చేరాయి. 2024 మార్చి ముగింపు నాటికి ఈ రుణాల విలువ రూ.1,02,562 కోట్లుగా ఉంది. వ్యక్తిగత లేదా ఏ ఇతర రుణాల్లోనూ ఒక్క అంకె శాతం కూడా పెరుగుదల లేకపోవడం విశేషం. విద్యా, వైద్యం, వ్యక్తిగత, వ్యవసాయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రజలు బంగారం రుణాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ)లు తమ కార్యకలాపాలను భారీగా విస్తరిస్తున్నాయి. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. పసిడి రుణాలకు డిమాండ్ పెరగడానికి ప్రజలు ఆర్థికంగా దెబ్బ తినడం ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా బంగారం ధర పెరగడంతో ఇతర రుణాల గ్రహీతలు తమ పాత రుణాల చెల్లింపునకు బంగారం తాకట్టుతో అప్పులు తీసుకుంటున్నారని బ్యాంకర్లు పేర్కొంటున్నారు.

పెరిగిన క్రెడిట్ కార్డు రుణాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో వ్యక్తిగత రుణాల్లో 5.6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గృహ రుణాలు 12.1 శాతం పెరిగి రూ.28.7 లక్షల కోట్లకు చేరాయి. ఇక క్రెడిట్ కార్డులపై రుణాలు 9.2 శాతం పెరిగి రూ.2.81 లక్షల కోట్లకు చేరాయి. ఆన్‌లైన్ లావాదేవీలు పెరగడంతో క్రెడిట్ కార్డుల రుణాలు కూడా పెరిగాయి. మరోవైపు అన్‌సెక్యూర్డ్ రుణాలు 3.3 శాతం తగ్గాయి. తొలి ఏడు నెలల్లో స్థూలంగా బ్యాంక్ రుణాల జారీ 4.9 శాతం పెరిగి రూ.172.4 లక్షల కోట్లుగా నమోదయ్యింది.

ఆర్‌బీఐ అప్రమత్తం..

బంగారం తనఖా వ్యాపారాలు ఇటీవల కాలంలో భారీగా పెరగడం, రుణగ్రహీతలను కుదువ సంస్థలు మోసానికి గురి చేస్తున్న ఘటనలు ఆర్‌బీఐ దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ రుణాల జారీలో అనేక లోపాలు ఉన్నట్లు ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు గుర్తించింది. వీటిని సరిదిద్దాలని ఆర్‌బీఐ ఇటీవల ఓ కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం తనఖా రుణాల్లో ఇప్పటి వరకు ఈఎంఐ (నెల వారి వాయిదాలు) చెల్లించే పద్ధతి లేక అనేక మంది ఏకకాలంలో అప్పులు చెల్లించలేక ఆ పసిడిని వదిలేసుకుంటున్న ఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీన్ని పరిగణలోకి తీసుకుని రుణగ్రహీతలకు నెలవారి వాయిదా చెల్లింపు (ఈఎంఐ)లకు అవకాశం ఇచ్చేలా ఓ విధానాన్ని రూపొందించుకోవాలని విత్త సంస్థలను ఆర్‌బీఐ ఆదేశించింది.

సంభాల్‌లో బయటి వ్యక్తులపై నిషేధం

లక్నో : షాహి జామా మసీదు సర్వే సందర్భంగా నవంబర్ 19న జరిగిన హింసలో నలుగురు ముస్లింలు మృతి చెందడం, అనేక మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ శాంతి భద్రతలను కాపాడేందుకు సంభాల్ జిల్లా యంత్రాంగం బయటి వ్యక్తులపై డిసెంబర్ 10 వరకు నిషేధం విధించింది. ఈ విషయాన్ని ఆ జిల్లా మెజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన 'బయటి వ్యక్తులు కానీ, సామాజిక సంస్థలు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఎవరైనా సరే కాంపిటెంట్ అథారిటీ (చట్ట ప్రకారం) అనుమతి లేకుండా ఈ నెల 10 వరకు జిల్లా సరిహద్దులోకి ప్రవేశించరాదని ఓ ప్రకటనలో తెలిపారు.కాగా, ఈ హింసపై నివేదిక సమర్పించడానికి సమాజ్‌వాద్(ఎస్పీ) పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సూచన మేరకు పదిహేను



మందితో ఆ పార్టీ ప్రతినిధి బృందం సంభాల్‌లో సందర్శించటానికి వెళ్లింది. వారిని భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. బాధిత కుటుంబాలను పరామర్శించటానికి వెళ్తే.. యోగి సర్కార్ అడ్డుకున్న తీరుపై అఖిలేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.



మహిళల్ని గౌరవించాలని తెలిపే సినిమా

ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, కేదార్ శంకర్, ప్రమోదినీ తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా 'నారి'. మహిళల్ని గౌరవించాలి, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్‌తో దర్శకుడు సూర్య వంటిపల్లి దర్శకత్వంలో శశి వంటిపల్లి నిర్మించారు.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈనెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఈ సినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'మహిళలు ఎన్నో రంగాల్లో ఎదుగుతున్నారు. అయినా వారి పట్ల వివక్ష, చిన్నచూపు తగ్గడం లేదు. సమాజ నిర్మాతలు మహిళలే అనే నిజాన్ని మనమంతా గుర్తుపెట్టుకోవాలి. ఆడ పిల్లలు ఎదిగేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలి. మహిళల్ని గౌరవించాలి. ఇలాంటి గొప్ప కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేసిన సూర్య వంటిపల్లికి అభినందనలు. ఈ సినిమా పోస్టర్, గ్లింప్స్ నా చేతుల మీదుగా విడుదల చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి' అని తెలిపారు.


ఇటీవల ఓ అమ్మాయి తన టీచర్‌తో అమ్మాయిగా తన కష్టాలు చెబుతూ, తాను మగవాడిగా మారాలని అనుకుంటున్నట్లు చెప్పిన వీడియో ఒకటి బాగా వైరల్ అయ్యింది. ఆ సన్నివేశం మా 'నారి' సినిమాలోనిది. ఆ అమ్మాయి పేరు నిత్యశ్రీ. మహిళల పట్ల మనం ఎలా వ్యవహరించాలి?, వారికి ఎలా సపోర్ట్ చేయాలనే మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను. ప్రతి మహిళ తమ ఇంట్లోని పురుషులను వెంట తీసుకెళ్లి ఈ సినిమాను చూపిస్తారని కోరుకుంటున్నా.

- దర్శకుడు సూర్య వంటిపల్లి

ఛత్రపతి శేఖర్, నాగ మహేశ్, సునైన, రామచంద్ర, రాజశేఖర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి డీవోపీ - వి రవికుమార్, భీమ్ సాంబ, ఎగ్జిక్యూటివ్ డీవోపీ - కృష్ణ, మ్యూజిక్ - వినోద్ కుమార్, లిరిక్స్ - భాస్కరభట్ల, ప్రసాద్ సాన, సింగర్స్ - రమణ గోగుల, ఆర్పీ పట్నాయక్, చిన్మయి శ్రీపాద, సి.షోర్, ఎడిటర్ - మాధవ్ కుమార్ గుల్లపల్లి.

నవచిత్రం

'క'.. ఆ నమ్మకాన్ని, ధైర్యానిచ్చింది


కిరణ్ అబ్బవరం

థ్రిల్లర్ జోనర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకున్న చిత్రం 'క'. కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్ నాయకానాయికలుగా నటించారు.

చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు.

దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ మూవీ ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీతో స్ట్రీమింగ్‌కు వచ్చి, అక్కడ కూడా గ్రాండ్ సక్సెస్ అందుకుంది. అతి తక్కువ టైమ్‌లో 100 మిలియన్ మినిట్స్ వ్యూయర్ షిప్ దక్కించుకుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'క' బ్లాక్ బస్టర్ ధమాకా ఈవెంట్‌లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'ఈ సినిమాకు మేం ఎంతగా ప్రమోషన్ చేశామో, ఈటీవీ విన్ టీమ్ కూడా అంతే ప్రమోషన్ చేసి, ఆడియెన్స్‌కు సినిమా బాగా రీచ్ అయ్యేలా చేస్తున్నారు. పైరసీ అనేది జరగకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రతి ఒక్కరి ఇంటికి ఈ సినిమాను చేర్చారు. మంచి సినిమా చేస్తే ప్రేక్షకుల ప్రేమను గెల్చుకోవచ్చు అనే ధైర్యాన్ని, నమ్మకాన్ని ఈ సినిమా ఇచ్చింది' అని తెలిపారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్, ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ ఈ సినిమా ఘనవిజయం సాధించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

భావోద్వేగ భరిత ప్రేమకథ



ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, జానకీరామ్ తనయుడు నందమూరి తారక రామారావు హీరోగా చిత్ర రంగంలోకి అడుగు పెడుతున్నారు.

వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ని న్యూ టాలెంట్ రోర్స్ ఏ బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన నందమూరి తారక రామారావు ఫస్ట్ దర్శన్‌కి వరల్డ్ వైడ్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ద్వారా టాలెంటెడ్ కూచిపూడి డ్యాన్సర్, తెలుగు అమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నారు. శనివారం వీణారావు ఫస్ట్ దర్శన్‌ని నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, స్వప్న దత్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన వీణారావు షో రీల్ గ్లింప్స్ అందరినీ అలరించింది.

నిర్మాత స్వప్న దత్ మాట్లాడుతూ, 'వైవీఎస్ చౌదరి మా కుటుంబ సభ్యుల్లో ఒకరు. అన్నయ్య అని పిలుస్తాం. ఆయన ఫస్ట్ సినిమా మా బ్యానర్‌లోనే చేయాల్సింది. ఆయనది అద్భుతమైన జర్నీ. వీణా మా విజయవాడ అమ్మాయి. చాలా అందంగా కనిపిస్తుంది. తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్‌గా రావాల్సిన సమయం ఇది' అని అన్నారు.

'మా అన్నపూర్ణ స్టూడియోస్ నుంచే చౌదరి డైరెక్టర్‌గా పరిచయమయ్యారు. ఆ సినిమాతో తాతయ్య (ఏఎన్నార్)ని డైరెక్టర్ చేశారు. 'సీతారాముల కళ్యాణం చూతము రారండి' సినిమా చూసిన తర్వాత తాతయ్య చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. వైవీఎస్ చౌదరి తన కెరీర్‌లో ఎంతోమంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేశారు. వీణారావు ఎంతో అదృష్టవంతురాలు. ఇలాంటి లాంచ్ దొరకడం మామూలు విషయం కాదు' అని నిర్మాత సుప్రియ యార్లగడ్డ చెప్పారు. నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ,'మా హీరోయిన్ ఫస్ట్ దర్శన్‌ని లాంచ్ చేసిన సుప్రియ, స్వప్నకి థ్యాంక్స్. మా హీరో ఎలా అయితే ప్రపంచ వ్యాప్తంగా హిట్ అయ్యారో, మా హీరోయిన్‌ని కూడా మనస్ఫూర్తిగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

అశ్వినీదత్, నాగార్జున కాంపౌండ్స్ నుంచి నేను వచ్చాను. వారి ఫ్యామిలీస్ నుంచి వచ్చి మహిళా శక్తులుగా ఎదిగిన సుప్రియ, స్వప్న చేతుల మీదుగా మా సినిమా కథానాయిక వీణారావు ఫస్ట్‌లుక్ దర్శన్‌ని లాంచ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. వీణా మన తెలుగమ్మాయి. మంచి కూచిపూడి డ్యాన్సర్. అందాల రాశి. ప్రస్తుత ట్రెండ్‌కి అనుగుణంగా సాగే భావోద్వేగ భరిత ప్రేమకథ ఇది.

- వైవీఎస్ చౌదరి

తెలుగులో 'పా.. పా..'


కవిన్, అపర్ణదాస్

తెలుగు తెరపైకి ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా రాబోతోంది. తమిళంలో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ 'డా..డా' సినిమాని తెలుగులో 'పా..పా..' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియాల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు.

కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన ఈ చిత్రం తమిళ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది.

అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి, బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. తండ్రీ కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కి, తమిళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజ కోట తెలిపారు. కామెడీ, ఎమోషన్స్, ప్రేమ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామాకి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతారు. తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారని ఆమె చెప్పారు. భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్ శక్తి తదితరులు నటించిన ఈ చిత్రానికి మ్యూజిక్: జెన్ మార్టిన్, సాహిత్యం: రవివర్మ ఆకుల.

ఆర్‌సి 16లో కీలక పాత్ర..


దివ్యేందు

రామ్ చరణ్ నయా సినిమా (ఆర్‌సి16) షూటింగ్ ఇటీవల మైసూర్‌లో ప్రారంభమైంది. తొలి చిత్రం 'ఉప్పెన'తో బ్లాక్ బస్టర్ సాధించిన దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను తెరకెక్కిస్తు న్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ సమర్పణలో ఈ భారీ పాన్ ఇండియా సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. శివరాజ్‌కుమార్ ఈ చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అలాగే బాలీవుడ్ యంగ్ సెన్సేషన్ దివ్యేందు కూడా ఇందులో కీలక పాత్రలో అలరించబోతున్నట్టు శనివారం చిత్ర బృందం తెలిపింది. 'మీర్జాపూర్'లో మున్నా భయ్యా పాత్రలో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించిన దివ్యేందు ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుండటం విశేషం. జగపతి బాబు సైతం ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తున్న ఈచిత్రానికి ఎ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

యూనివర్సల్ కాన్సెప్ట్


జో శర్మ, మోహన్ వడ్లపట్ల

జో శర్మ హీరోయిన్‌గా దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన పాన్ ఇండియా మూవీ 'ఎంఫోర్ఎం' (మోటీవ్ ఫర్ మర్డర్). ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, 'వరల్డ్‌వైడ్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్‌తో దీన్ని రూపొందించాం. 110 ఏళ్ల సినీ చరిత్రలో ఇంతవరకు ఎవరూ తీసుకోని కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేశాం. రాబోయే పదేళ్ల ఈ సినిమా గురించే మాట్లాడుకుంటారనే నమ్మకం ఉంది. ఈ చిత్ర హిందీ ట్రైలర్‌ను ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్‌లో ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేయడంతో సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అంచనాలు భారీగా పెరిగాయి. హీరోయిన్ జో శర్మ నటన సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. హాలీవుడ్ రేంజ్‌లో ఈ సినిమా ఉంటుంది. విడుదలైన ఫస్ట్ డే ఈ సినిమా చూసి, ఇందులో కిల్లర్ ఎవరో గెస్ చేస్తే ఒక్కొక్కరికి లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తాం' అని తెలిపారు.

'మోహన్ వడ్లపట్ల నాకు గాడ్‌ఫాదర్. నాకు మంచి అవకాశం ఇచ్చారు. ఈ సినిమా కోసం అమెరికా నుంచి హైదరాబాద్‌కు ఈ ఏడాదే ఆరు సార్లు వచ్చాను. నేను ఇందులో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా చేశాను. క్షణక్షణం ఉత్కంఠతో నడిచే ఈ సినిమా చూస్తున్నంత సేపు ఊపిరి బిగబట్టేలా ఉంటుంది. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లందరి ఫీలింగ్ ఇదే. సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందన్న నమ్మకం ఉంది' అని హీరోయిన్ జో శర్మ చెప్పారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో తెరకెక్కిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా త్వరలోనే విడుదల చేయబోతున్నారు.

ఆటలు

తొలి రోజు వర్షార్పణం

- కాన్‌బెర్రాలో ఎడతెగని వర్షం
- నేడు 50 ఓవర్ల వార్మప్‌కు అవకాశం

రెండు రోజుల టూర్ గేమ్‌లో గులాబీ బంతిపై సాధన చేయాలని ఆశించిన టీమ్ ఇండియాకు వరుణుడు అడ్డు తగిలాడు. మానుకా ఓవల్‌లో రోజంతా ఎడతెగని వర్షం కురవటంతో తొలి రోజు ఆట సాధ్యపడలేదు. నేడు వర్షం సూచనలు లేకపోవటంతో ఇరు జట్లు 50 ఓవర్ల ఫార్మాట్‌లో వార్మప్ మ్యాచ్ ఆడేందుకు అవకాశం ఉంది.



నవతెలంగాణ-కాన్‌బెర్రా

ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ ఇండియా ఆడాల్సిన ఏకైక వార్మప్ మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టు ముంగిట జరగాల్సిన అంతర్గత జట్టు వార్మప్ మ్యాచ్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ రద్దు చేయగా.. పింక్ బాల్ టెస్టుకు ముందు కాన్‌బెర్రాలో రెండు రోజుల టూర్ గేమ్ షెడ్యూల్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వార్మప్ మ్యాచ్‌లో తొలి రోజు వర్షార్పణం అయ్యింది. వార్మప్ మ్యాచ్‌లో ఆదివారం మాత్రమే మిగిలి ఉంది. దీంతో టెస్టు ఫార్మాట్‌లో కాకుండా.. వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఇరు జట్లు 50 ఓవర్ల చొప్పున ఆడేందుకు అవకాశం ఉంది. దీనిపై నేడు ఉదయం మ్యాచ్ అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. భారత్, ప్రధానమంత్రి ఎలెవన్ జట్ల మధ్య నేడు టాస్ కూడా సాధ్యపడలేదు.

ఆఖరు అవకాశం! : భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు అడిలైడ్‌లో జరుగనుంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్ డే నైట్ టెస్టు ఆరంభం కానుంది. చివరగా భారత్ ఇక్కడ ఆడిన డే నైట్ టెస్టులో దారుణ పరాజయం చవిచూసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 36 పరుగులకే కుప్పకూలి అత్యంత చెత్త రికార్డు మూటగట్టుకుంది. తాజా సిరీస్‌లో పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన టీమ్ ఇండియా.. అడిలైడ్ టెస్టులో సైతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. కానీ, పింక్ బాల్‌పై టీమ్ ఇండియాకు మంచి సాధన లేదు. వార్మప్ మ్యాచ్ సైతం వర్షం అంతరాయంతో ఒక్క రోజు మ్యాచ్‌కు మారనుంది. సోమవారం కాన్‌బెర్రా నుంచి అడిలైడ్‌కు వెళ్లనున్న టీమ్ ఇండియా అక్కడ నెట్స్‌లో పగలు సహా రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుతురులో పింక్ బాల్‌ను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు తయారు చేసింది. బొటనవేలు గాయంతో తొలి టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్, పితృత్వ సెలవులో ఉండటంతో పెర్త్ పోరులో ఆడలేకపోయిన రోహిత్ శర్మ.. వార్మప్ మ్యాచ్‌లో ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. పెర్త్ టెస్టులో ఓపెనర్‌గా మంచి ప్రదర్శన చేసిన కేఎల్ రాహుల్ బ్యాటింగ్ లైనప్‌లో మూడో స్థానంలో ఆడే అవకాశం కనిపిస్తోంది.

హాజిల్‌వుడ్ అవుట్ : సుదీర్ఘ విరామం తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తిరిగి సొంతం చేసుకోవాలని చూస్తున్న ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పెర్త్ టెస్టులో భారత బ్యాటర్లను నిలకడగా ఇబ్బంది పెట్టిన, బంతి అందుకున్న ప్రతిసారి వికెట్ వేటలో భయపెట్టిన పేసర్ జోశ్ హాజిల్‌వుడ్. భారత బ్యాటర్ల అసమాన బ్యాటింగ్ ప్రదర్శనతో హాజిల్‌వుడ్‌కు పెద్దగా వికెట్లు దక్కలేదు. కానీ హాజిల్‌వుడ్ ఒక్కడే ఆసీస్ పేసర్లతో గొప్పగా బంతులేశాడు. డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానున్న అడిలైడ్ డే నైట్ టెస్టుకు హాజిల్‌వుడ్ అందుబాటులో ఉండటం లేదు. పక్కటెముల కండరాల గాయంతో హాజిల్‌వుడ్ రెండో టెస్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో స్కాట్ బొలాండ్ టెస్టులో చోటు సాధించాడు. ఈ సీజన్‌లో బొలాండ్‌కు టెస్టుల్లో అవకాశాలు దక్కలేదు. కానీ పింక్ బాల్ టెస్టులో బొలాండ్‌కు మంచి రికార్డుంది. ఆడిన రెండు టెస్టుల్లో బొలాండ్ 13.71 సగటు కలిగి ఉన్నాడు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో బొలాండ్ బంతిని అద్భుతంగా సీమ్ చేయగలడు. దీంతో భారత్‌కు సవాల్ విసిరేందుకు ఆసీస్ జట్టు మేనేజ్‌మెంట్ బొలాండ్‌ను ఎంచుకుంది.

ఆక్రమణల్లో సంపన్నులే ఎక్కువ

త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు : కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, కబ్జా చేయడంలో ధనవంతులు, సంపన్నులే ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నారని, అన్ని రాజకీయ పార్టీల వారూ ఆక్రమణల్లో ఉన్నారని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలకు పాల్పడితే ఏ ఒక్కరినీ వదలబోమని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ లోని లోటస్ పాండ్‌లో ఏకంగా ఎకరం స్థలం కబ్జా చేయడానికి ఓ వ్యక్తి ప్రయత్నించగా హైడ్రా అడ్డుకుందని చెప్పారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో శనివారం 'అర్బన్ బయోడైవర్సిటీ' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. హైదరాబాద్ బేగంపేట్ తాజ్ వివంతా హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా యాక్షన్‌లోకి వచ్చాక చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల అంశాన్ని అందరూ చర్చించుకుంటున్నారని గుర్తు చేశారు. వారు కొంటున్న ఇల్లు, లేదా స్థలం చెరువులో ఉందా, ప్రభుత్వ స్థలమా అన్ని విధాలా సరైనదేనా అనే విషయాలను తెలుసుకుంటున్నారన్నారు. శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలూ చేపట్టొద్దని ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. నగరంలో 61 శాతం చెరువులు కబ్జాకు గురయ్యాయని, మనం పటిష్ఠ చర్యలు చేపట్టకపోతే, ఉన్న 39 శాతం చెరువులు కూడా వచ్చే 15 ఏండ్లలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఎస్ఏ, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ తదితర ప్రభుత్వ విభాగాలన్నింటి సహకారంతో చెరువుల లెక్కతోపాటు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తేల్చుతామన్నారు. పార్కులకోసం కేటాయించిన స్థలాలు, రహదారులు.. ఇలా అన్ని విషయాలపై పూర్తి సమాచారంతో డేటా తయారు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కూడా ఎంతో అవగాహనతో హైడ్రాకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. అసలు చెరువు ఎలా ఉంటుంది, చెరువుతో పర్యావరణం ఎలా మెరుగుపడుద్ది అనేది చేసి చూపెడతామన్నారు. చెరువులు కలుషితం కాకుండా ఇతర శాఖలతో కలిసి పని చేయాలని నిర్ణయించామని తెలిపారు. పొల్యూషన్ బోర్డుతో కలిసి పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల్లోకి రాకుండా చూస్తామని, అలాగే గేటెడ్ కమ్యూనిటీలన్నీ ఎస్‌టీపీలు పెట్టుకోవాల్సిందిగా సూచిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చడం కాదు.. చెరువులను పునరుద్ధరించి, అక్కడ చక్కటి వాతావరణం ఏర్పడేలా చేయడమని తెలిపారు. చక్కటి వాతావరణంలో మెరుగైన ప్రజాజీవనం కల్పిస్తామన్నారు. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన నీటి వనరులను పరిరక్షించి జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. చెరువుల్లో మంచినీరు పుష్కలంగా ఉంచి,పరిసరాల్లో మొక్కలను నాటి, పర్యావరణాన్ని కాపాడతామని తెలిపారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలు, పార్కులు, రహదారులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ కాకుండా చూడటం హైడ్రా ప్రధాన విధి అని తెలిపారు. దీనికి తోడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజల ప్రాణాలను పరిరక్షించడంతో పాటు ఆస్తినష్టం కాకుండా చూస్తామన్నారు. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసి ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెరువులను పరిరక్షించడం, పునరుద్ధరించడం లో హైడ్రా చర్యలను నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ చైర్మెన్ సి.అచలేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

టైటిల్ పోరుకు సింధు

సయ్యద్ మోడీ ఇండియా ఓపెన్



లక్నో (ఉత్తరప్రదేశ్) : సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ ఓపెన్‌లో భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు టైటిల్ పోరుకు చేరుకుంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో టాప్ సీడ్ సింధు 21-12, 21-9తో వరుస గేముల్లో అలవోక విజయం సాధించింది. సహచర భారత షట్లర్ ఉన్నతి హుడా నుంచి సింధుకు పెద్దగా పోటీ ఎదురు కాలేదు. నేడు ఫైనల్లో చైనా షట్లర్ వు యుతో సింధు తలపడనుంది. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జోడీ 18-21, 21-18, 21-10తో మూడు గేముల మ్యాచ్‌లో థాయ్‌లాండ్ జోడీపై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల డబుల్స్‌లో పృథ్వీ, సాయి ప్రతీక్ 21-17, 17-21, 21-16తో ఇషాన్, శంకర్‌లపై విజయం సాధించి టైటిల్ పోరులో అడుగుపెట్టారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల్, తనీశ క్రాస్టో జంట సైతం 21-16, 21-15తో వరుస గేముల్లో విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. పురుషుల సింగిల్స్‌లో సెమీస్‌లో ప్రియాన్షు రజావత్ 13-21, 19-21తో పరాజయం పాలయ్యాడు. టాప్ సీడ్ లక్ష్యసేన్ 21-8, 21-14తో జపాన్ షట్లర్‌పై విజయం సాధించి ఫైనల్లో అడుగుపెట్టాడు.

సీఎం కప్ రిజిస్ట్రేషన్లు షురూ

శాట్ చైర్మన్ శివసేనారెడ్డి వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్ : సీఎం కప్ 2024 పోటీల్లో పోటీపడే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకునే ప్రక్రియ శనివారం నుంచి మొదలైందని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మన్ కే. శివసేనారెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 7 నుంచి గ్రామ స్థాయిలో సీఎం కప్ పోటీలు ఆరంభం కానున్న నేపథ్యంలో శివసేనారెడ్డి శనివారం ఎల్బీ స్టేడియంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'సీఎం కప్‌ను ఈసారి పకడ్బందిగా నిర్వహిస్తున్నాం. ఒలింపిక్ సంఘం, రాష్ట్ర క్రీడా సంఘాలతో సన్నాహక సమావేశాలు నిర్వహించాం. క్రీడా పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. సీఎం కప్ పోటీల్లో పోటీపడే క్రీడాకారుల వివరాలను పొందుపరించేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. డిసెంబర్ 7-8న గ్రామ స్థాయిలో, డిసెంబర్ 10-12 వరకు మండల స్థాయిలో, డిసెంబర్ 16-21 వరకు జిల్లా స్థాయిలో, డిసెంబర్ 27- జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ పోటీలు ఉంటాయని' శివసేనా రెడ్డి తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అపర్ణ కంపెనీ ఆక్రమించిన భూములు తిరిగి గిరిజనులకే ఇవ్వాలి

- టీజీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అపర్ణా కంపెనీ ఆక్రమించిన భూములను తిరిగి గిరిజనులకే ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబాల్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు మోకిల మండలం,కొండకల్ తండాతో పాటు సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం పరిధిలోని వెలిమల తండా బాధిత లంబాడి గిరిజనుల భూసమస్యపై శనివారం విచారణ జరిగిందని తెలిపారు. ఈ విచారణకు బాధిత గిరిజన కుటుంబాలు, న్యాయవాదులు నలమాస కృష్ణ, కొండూరి వీరయ్య, ఆర్ శ్రీరాం నాయక్, మూడవత్ రాంబాల్ నాయక్, ఇస్లావత్ చందర్ నాయక్, సీపీఐ(ఎం) చేవెళ్ల డివిజన్ నాయకులు దేవేందర్, గ్రామ పెద్దలు శంకర్ నాయక్, రాథోడ్ రవి, లక్ష్మణ్ నాయక్, సురేష్, గ్రామ మాజీ ప్రస్తుత సర్పంచులు, నాయకులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 నుండి గిరిజనులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సీలింగ్ చట్టం కింద గ్రామ భూస్వాముల నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని 1975లో గిరిజనులకు రక్షిత కౌదారుల చట్టం కింద ఇచ్చిన పట్టా భూములను అపర్ణ హౌసింగ్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ దౌర్జన్యంగా 600 ఎకరాలను ఆక్రమించిందని పేర్కొన్నారు. ఆక్రమణకు గురైన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే మరో లగచర్ల లాగా గిరిజన సంఘాల అందరిని కలుపుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజనులపై మరోసారి దాడులు చేస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

317 జీవో బాధితులకు ఉపశమనం కలగలేదు : టీఆర్టీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధితులకు ఎలాంటి ఉపశమనం కలగలేదని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనంగా రివర్స్ స్పౌజ్ అన్నారని పేర్కొన్నారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల గురించి ఊసేలేదని తెలిపారు. 317 జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఎంకు ధన్యవాదాలు : స్పౌజ్ ఫోరం

దంపతుల బదిలీలకు అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పౌజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వివేక్, ప్రధాన కార్యదర్శి గడ్డం కృష్ణ, సహాయ కార్యదర్శి ఎన్‌వీసీఎస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి వర్గ ఉపసంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు. ఇది పోరాటాలతో సాధించుకున్న విజయమని వివరించారు.

ఆ దరఖాస్తులను ఆమోదించాలి : టీఎస్‌పీటీఏ

జీవో విడుదలైన నాటికి వచ్చిన పరస్పర, స్పౌజ్ దరఖాస్తులను కూడా ఆమోదించాలని టీఎస్‌పీటీఏ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పుడే 317 జీవో బాధితులకు కొంతమేరకైనా న్యాయం జరుగుతుందని తెలిపారు.

సీఎంకు విద్యాశాఖపై అవగాహన లేదు

- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కొండా సురేఖకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదంటూ వ్యాఖ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై ఏమాత్రం అవగాహన లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. అందువల్లే మతిస్థిమితం లేని మంత్రులతో తనపై లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... మంత్రి కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరించిందని అన్నారు. అయినా ఆమె సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సురేఖకు మంత్రి పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదంటూ ఘాటుగా విమర్శించారు. గురుకులాలపై సీఎంకు, మంత్రులకు ఎలాంటి శ్రద్ధ లేదని వాపోయారు. అందువల్లే ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్నా, పిల్లలు చనిపోతున్నా పట్టించుకోవటం లేదన్నారు. గురుకులాలు, పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనల్లో తన హస్తముందంటూ మంత్రి సురేఖ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. తాను తప్పు చేశానని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని తెలిపారు. మంత్రి సీతక్క కూడా మూలాలు మరిచిపోయి మాట్లాడుతున్నారంటూ ఆయన విమర్శించారు.

నీరు తాగండి

- కిడ్నీలో రాళ్ల సమస్య, బరువు తగ్గటానికి దోహదం
- పలు అధ్యయనాల ఆధారంగా పరిశోధకుల వెల్లడి



న్యూఢిల్లీ : సాధారణంగా చాలా మంది నీటిని తాగటంలోనూ నిర్లక్ష్యం వహిస్తారు. అలా చేయటం మంచిది కాదనీ, శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలని వైద్యులు, ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. పలు పరిశోధనలు సైతం ఇదే విషయాన్ని చెప్తున్నాయి. అంతేకాదు, నీటిని తాగటం ద్వారా అనేక ప్రయోజనాలుంటాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి కూడా. ఇలాంటి 18 అధ్యయనాలపై సమీక్ష జరిపిన కొందరు పరిశోధకులు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా, కిడ్నీలలో రాళ్లు ఏర్పడకుండా చేస్తుందనీ, బరువు తగ్గటానికి ఉపయోగపడుతుందని.. రెండు అంశాలకు సంబంధించిన బలమైన ఆధారాలను వీరు కనుగొన్నారు.

రోజుకు ఎనిమిది కప్పుల నీటిని తాగితే..కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ ఫ్రాన్సిస్కో పరిశోధకులు కనుగొన్నారు. అలాగే, ఆరు కప్పుల వరకు నీటిని తాగితే పెద్దల్లో బరువు తగ్గటానికి దోహదం చేసిందన్న పలు అధ్యయనాలను వారు ఉటంకించారు. రోజుకు ఎనిమిది కప్పుల కంటే కాస్త ఎక్కువ నీరు తాగితే ఎలాంటి ప్రభావమూ ఉండదని టీనేజర్స్‌కు సంబంధించిన ఒక అధ్యయనం వివరించింది.

మైగ్రేన్, మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్, డయాబెటిస్, హైపోటెన్షన్(తక్కువ రక్తపోటు) ఉన్న రోగులకూ ప్రయోజనాలుంటాయని జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (జామా) నెట్‌వర్క్ ఓపెన్‌లో ప్రచురితమైన అధ్యయనంలో రచయితలు వివరించారు. తల నొప్పి సమస్యను ఎదుర్కొంటున్న పెద్దలు నీటిని తాగటం ద్వారా మంచి ఫలితం ఉంటుందని గుర్తించారు. వరుసగా మూడు నెలలు ఎక్కువగా నీటిని తాగటం ద్వారా దీనిని గుర్తించినట్టు వివరించారు. రోజుకు నాలుగు కప్పుల నీటిని ఎనిమిది వారాల పాటు తీసుకుంటే డయాబెటిక్ రోగులు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అయితే, నీటిని తీసుకొనే పరిమాణం అందరిలో ఒకే విధంగా ఉండదని సీనియర్ రచయిత ఒకరు వివరించారు.

చలికి.. గజ గజ

అద్దె భవనాల కిటికీలకు రెక్కలు కరువు

- మహాత్మా జ్యోతిబాపూలే.. గురుకులాలకు పంపిణీకాని దుప్పట్లు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గురుకుల పాఠశాల, కళాశాల అంటే అన్ని వసతులతో అన్ని హంగులతో ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందిస్తారని తల్లిదండ్రుల ఆలోచన. కానీ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఈ విద్యాసంస్థల్లో కొన్నిచోట్ల కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కిటికీలు తలుపులు లేక.. సరైన దుప్పట్లు లేక విద్యార్థులు కటిక నేలపై చలికి వణుకుతూ ముడుచుకోవాల్సిన దుస్థితి ఉంది. కొన్నిచోట్ల దుప్పట్లు కూడా పంపిణీ చేయలేదు. ఇటీవల వసతి గృహాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ కావడం పట్ల, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు అధికారులకు మొట్టికాయ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురుకులాల, వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యమూ చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అయితే, లోపలికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదంటూ గేట్లకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గమనార్హం. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 33 జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మూసీ ప్రాంతానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలను శనివారం 'నవతెలంగాణ' పరిశీలించింది. అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి.

కటిక నేలపైనే విద్యార్థుల నిద్ర

ఒక నేతకు సంబంధించిన భవనంలో నాలుగు సంవత్సరాలుగా కళాశాలను కొనసాగిస్తున్నారు. ఈ భవనంలో మూసీ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలతో పాటు కనగల్‌కు చెందిన ఒకేషనల్ కాలేజీ కొనసాగుతోంది. కళాశాలలో మొత్తం 280 మంది విద్యార్థులు ఉన్నారు. 260 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు కాగా, 20 మంది కనగల్ మండలానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే ఒకేషనల్ కళాశాల విద్యార్థులు. ఈ భవనంలో పెద్ద పెద్ద 16 గదులు ఉన్నాయి. అందులో ఒక్క కిటికీకి కూడా రెక్కలు లేవు. కిటికీలకు గోన సంచులు ఉన్నాయి. నిర్వహణ బాధ్యతను సదరు భవన యజమాని పట్టించుకోకపోవడంతో ఇప్పటికే రెండు మార్లు అతనికి రాతపూర్వకంగా లేఖలు రాసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ మదనాచారి చెప్పారు. వాస్తవంగా నకరేకల్ సమీపాన ఉన్న మూసీ ప్రాంతంలో సొంత భవనం నిర్మాణ పనులు చేపట్టి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ పూర్తి కాలేదు. దీంతో తాత్కాలికంగా ఈ భవనంలో కొనసాగిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలికి గజగజ వణుకుతున్నారు. ఇప్పటికే కొంతమంది విద్యార్థులు శ్వాస కోశ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నట్టు తెలిసింది.



నేలపై విద్యార్థుల నిద్ర

విద్యార్థులు రాత్రిపూట నిద్రపోవడానికి ఇటీవల బీసీ గురుకులాలకు ప్రభుత్వం మంచాలను పంపిణీ చేసింది. కానీ, ఈ భవనంలో పూర్తిస్థాయిలో స్థలం లేదని ఈ కళాశాలకు సరఫరా కాలేదు. దీంతో విద్యార్థులు నేలపై చలికి వణుకుతూ పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది..

ఆరుబయటే స్నానాలు.

అసలే చలికాలం.. ఆపై ఆరుబయట స్నానాలు చేయాల్సిన దుస్థితి. అద్దె భవనంలో విద్యార్థులకు స్నాన గదులు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రతిరోజూ విద్యార్థులు బోరు నీటితో ఆరుబయట స్నానాలు చేయాలి వస్తోంది. ఒకవైపు చలి మరోవైపు.. ఆరు బయట కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పంపిణీ కాని దుప్పట్లు

మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాటు దుప్పట్లు కూడా పంపిణీ చేయాల్సి ఉంది. కానీ రెండు సంవత్సరాలుగా దుప్పట్లు పంపిణీ కాలేదు.

గురుకులాల్లో నో ఎంట్రీ

నల్లగొండ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులాల్లో తల్లిదండ్రులకు, మీడియా వారికి ఎవరికి అనుమతి లేదని ఆయా కళాశాలలు, పాఠశాలల గేటుకు బయట ఫ్లెక్సీలు పెట్టారు. లోపల పరిశీలించడానికి, విద్యార్థులను కలవడానికి వీల్లేదని, లోపలికి రావాలంటే జిల్లాస్థాయి అధికారుల అనుమతి పొందాలని మహాత్మ జ్యోతిబాపూలే నార్కట్‌పల్లి బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు చెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తామని వెళ్లిన మీడియాను అనుమతి లేదని వెనక్కి పంపించేశారు.

బీసీ గురుకులాల సెక్రెటరీ ఆదేశాలు ఉన్నాయని, ఎవరినీ లోపలికి అనుమతించబోమని ఆయన 'నవ తెలంగాణ'తో తెలిపారు.

సభ సజావుగా సాగేనా?

ప్రతిష్టంభనకు పరిష్కారం దక్కేనా?



- పార్లమెంటులో నాలుగు రోజులు వాయిదాల పర్వమే
- రాజ్యాంగంతో పాటు మరికొన్ని అంశాలపై చర్చకు కాంగ్రెస్ పట్టు
- నిరాకరిస్తున్న మోడీ సర్కారు
- ఏకాభిప్రాయం కోసం కేంద్రం, ప్రతిపక్షాల మధ్య చర్చలు?
- అది జరిగితే సాఫీగా సమావేశాలు
- విశ్వసనీయ వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఎలాంటి చర్చలూ లేకుండానే వాయిదాలతో ముగుస్తున్నాయి. రాజ్యాంగంతో పాటు మరికొన్ని అంశాలపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంటే.. కేంద్రం మాత్రం అందుకు నిరాకరిస్తున్నది. తాము తీసుకురాబోయే బిల్లుల ఆమోదం మీదనే మోడీ సర్కారు ప్రధానంగా దృష్టి సారిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. దీంతో, పాలక, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్టంభన నెలకొనీ, పార్లమెంటు ఉభయ సభల్లో సమావేశం ప్రారంభమైన కొద్ది సమయానికే వాయిదాల పర్వం కొనసాగుతున్నది.

ఈ నెల 25న పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచీ నాలుగు రోజుల పాటు ఇదే తీరు కొనసాగింది. రాజ్యాంగంతో పాటు అదానీ లంచం, ముడుపుల వ్యవహారం, యూపీలోని సంభాల్ హింస, మణిపూర్ అల్లర్లపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతుంటే.. కేంద్రం మాత్రం అందుకు ససేమిరా అంటున్నది. దీంతో ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో సభ నడవటం కష్టంగా మారుతున్నది. ఇటు లోక్‌సభ స్పీకర్, అటు రాజ్యసభ ఛైర్మెన్‌లు సభలను వాయిదా వేస్తున్న పరిస్థితులు పార్లమెంటు సమావేశాల్లో కనబడ్డాయి.

ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలికి, సమావేశాలు సజావుగా సాగేందుకు కేంద్రం, ప్రతిపక్షాలు కలిసి చర్చించే అవకాశం ఉన్నదని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ కోసం ప్రతిపక్షం పట్టుబడుతున్నది. ఒకవేళ దీనిపై ఇరు పక్షాలూ ఏకాభిప్రాయానికి వస్తే.. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. బ్యాంకింగ్ చట్టాలు, రైల్వే చట్టం వంటి బిల్లులు, వాటిపై చర్చ, ఆమోదం తొలుత జరగాలని ఒకపక్క కేంద్రం ప్రతిపాదిస్తున్నదనీ, అయితే వాటి కంటే ముందు రాజ్యాంగంపై చర్చ జరగాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని వివరించాయి. సభ సజావుగా జరగాలని కేంద్రం కోరుకుంటే.. తమ డిమాండ్‌కు ప్రభుత్వం ఆమోదిస్తుందని ప్రతిపక్షాలు అంటున్నాయని తెలిపాయి. ఇందులో భాగంగా, ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ కె.సి వేణుగోపాల్, లోక్‌సభలో చీఫ్ విప్ కొడికున్నిల్ సురేశ్‌లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆయన ఛాంబర్‌లో కలిసి, చర్చించినట్టు విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ జె.పి నడ్డా సైతం ఈ సమావేశంలో ఉన్నట్టు తెలుస్తున్నది. రాజ్యసభ బీఏసీ సమావేశంలో భాగంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవటానికి నడ్డా సమ్మతి తెలిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఉభయ సభల్లో ప్రతిపక్ష నాయకులైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు.. రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ నిర్వహించాలని స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మెన్ జగ్‌దీప్ ధన్కర్‌కు ఇప్పటికే లేఖ కూడా రాశారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు గౌరవ్ గొగోయ్, కె. సురేశ్, మాణిక్యం ఠాగూర్‌లు స్పీకర్‌ను కలిసి రాజ్యాంగంపై రెండ్రోజుల చర్చ డిమాండ్‌ను వినిపించినట్టు సమాచారం.

గుజరాత్ స్థానిక కోర్టుల్లో 15.61 లక్షల పెండింగ్ కేసులు

- జ్యుడీషియల్ ఖాళీలు 535 : కేంద్రం



గాంధీనగర్ : గుజరాత్‌లోని స్థానిక కోర్టులలో పెండింగ్ కేసులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మొత్తం 15.61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. కేంద్రం తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ ఏడాది నవంబర్ 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు 15,61,196గా ఉన్నాయి. ఇందులో 3,50,166 సివిల్ కేసులు, 12,11,030 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అలాగే, ఇదే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అదనంగా 50,128 కేసులు ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే ఏడాది జనవరి 1 నాటి వరకు చూసుకుంటే.. మొత్తం 15,89,468 పెండింగ్ కేసులు ఉంటే.. అందులో 3,72,162 సివిల్ కేసులు, 12,17,306 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే, 2023తో పోలిస్తే.. 2024లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గింది.

రాజ్యసభలో మరొక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్ కేసులకు సంబంధించి న్యాయ మంత్రిత్వ శాఖ సమాధానాన్ని వెల్లడించింది. దీని ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి గుజరాత్‌లో 50 ఫ్యామిలీ కోర్టులు ఉన్నాయి. ఈ కోర్టులలో 2023లో 27,194గా ఉన్న కేసుల సంఖ్య ఈ ఏడాదిలో 44,037కు పెరగటం గమనార్హం. గతేడాది 30,084 కేసులు పరిష్కారం కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 50,128గా ఉన్నది.

ఒకపక్క లక్షల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండగా.. గుజరాత్‌లోని న్యాయ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులు కూడా కలవరపెడుతున్నాయి. స్థానిక కోర్టులు జ్యుడీషియల్ అధికారుల కొరతను ఎదుర్కొంటున్నాయని కేంద్రం రాజ్యసభలో స్పష్టం చేసింది. గతనెల 21 నాటికి జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 535 జ్యుడీషియల్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటం గమనార్హం.

'మీగడ'కు గురజాడ విశిష్ట పురస్కారం

- ప్రదానం చేసిన సుప్రీంకోర్టు
- మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ



విజయనగరం : మహాకవి గురజాడ వెంకట అప్పారావు విశిష్ట పురస్కారాన్ని నంది అవార్డు గ్రహీత, రచయిత మీగడ రామలింగస్వామికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ ప్రదానం చేశారు. గురజాడ అప్పారావు 109వ వర్ధంతి సందర్భంగా శనివారం విజయనగరంలోని ఆనంద గజపతి కళాక్షేత్రంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలుత గురజాడ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రామలింగస్వామికి గురజాడ విశిష్ట పురస్కారాన్ని ఎన్‌వి రమణ అందజేశారు. సువర్ణ అక్షర గండ పిండేరం బిరుదును ప్రదానం చేశారు. అనంతరం ఎన్‌వి రమణ మాట్లాడుతూ గురజాడ తన రచనల ద్వారా ప్రశ్నించిన ఎన్నో సమస్యలు నేటికీ అలాగే ఉన్నాయన్నారు. గురజాడను ఆదర్శంగా తీసుకొని వాడుక భాషను అభివృద్ధి చేయాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో మాతృభాషకు, తెలుగు ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తెలిపారు. దీనిపై హైకోర్టులో కేసును కొట్టివేయడంతో గత ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లిందని, ఆ కేసు ఇంకా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తెలుగు భాషకు గౌరవం దక్కాలంటే గత సర్కారు పెట్టిన కేసును ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు యూనివర్సిటీని, మాండలికాలకు అనుగుణంగా అమరావతిలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవితా పోటీల్లో విజేతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గురజాడ వారసులు వెంకట అప్పారావు, ఇందిరా, కుటుంబ సభ్యులు, విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, గురజాడ సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేధం

- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

తిరుమల : తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని టిటిడి నిర్ణయించింది. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే రాజకీయ నాయకులలో కొంతమంది దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం ఇటీవల పరిపాటిగా మారింది. దీంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోందని, ఈ నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని టిటిడి బోర్డు ఇటీవల తీర్మానించింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతీసే ప్రసంగాలకు దూరంగా ఉండి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

ఈనెల 6న బీజేపీ బహిరంగ సభ !

నడ్డా, అమిత్‌షాలో ఒకరు హాజరయ్యే అవకాశం

- కాంగ్రెస్ ప్రజాపాలనపై నేడు చార్జిషీట్ విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓవైపు విజయోత్సవాలను నిర్వహిస్తుండగా...అదే సమయంలో ఆ ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి ప్రజల్లోకి వెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం కసరత్తు చేస్తున్నది. శనివారం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత ఎన్నికలపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఆ సమావేశ అనంతరం గ్రేటర్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, జిల్లాల నేతలతో కేంద్ర హెూంశాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవాలకు కౌంటర్‌గా ఈ నెల ఆరో తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ పెట్టాలనే నిర్ణయానికి ఆ పార్టీ వచ్చినట్టు తెలిసింది. సభ నిర్వహణ, జన సమీకరణ, ఏర్పాట్లు, సక్సెస్ చేయడంపై కిషన్‌రెడ్డి నేతలతో చర్చించనట్టు తెలిసింది. దానికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలలో ఒకరు ముఖ్యఅతిథిగా వచ్చే అవకాశముంది. అందులో భాగంగానే ప్రజాపాలన విజయోత్సవాలకు కౌంటర్‌గా ఈ నెల ఐదో తేదీ వరకు రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, మండల స్థాయిలో నిరసనలను బీజేపీ చేపట్టనున్నది. 2, 3 తేదీల్లో 119 అసెంబ్లీల్లో బైక్ ర్యాలీలు నిర్వహించనుంది. ప్రతి అసెంబ్లీలో కనీసం 100 మంది కార్యకర్తలు, రెండు రోజుల్లో 50 కిలోమీటర్ల దూరం బైక్ ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించింది. మండల కేంద్రాల్లో కార్నర్ మీటింగులు, కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై ప్రచారం చేయాలని ఆదేశించింది. ప్రతి అసెంబ్లీ కేంద్రంలో కనీసం 2 వేల మందితో సభ నిర్వహించి వైఫల్యాలను వివరించాలని సూచించింది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు..అమలుపై 'ఆరు అబద్ధాలు..66 మోసాలు' పేరుతో చార్జీషీట్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆదివారం విడుదల చేయనున్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ చార్జిషీట్‌లను విడుదల చేసి సభలు నిర్వహించనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ అంతా పూర్తిచేసినట్టు తెలిసింది. చార్జిషీట్ తో పాటు ఫిర్యాదు పత్రాలను సైతం పార్టీ సిద్ధం చేసుకుంది. వాటిని కరపత్రాల రూపంలో ప్రజలకు పంపిణీ చేసి వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించనుంది. ఫిర్యాదుల స్వీకరణకు 9240015247 నంబర్‌ను ప్రత్యేకంగా కేటాయించింది. చార్జిషీట్‌కు 'మారింది పాలకులే.. పాలన మాత్రం మారలేదు..ప్రజల బతుకులు మారలేదు' నినాదాన్ని జతచేసింది. మహాలక్ష్మి నుంచి మొదలుకుని రైతు, పింఛన్ సమస్యలు, సొంత ఇండ్లు, గృహజ్యోతి, యువతకు విద్యాభరోసా వంటి అంశాలను చార్జి షీట్‌లో పొందుపరిచింది. ఫిర్యాదు పత్రం ద్వారా రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, కౌలురైతులకు పెట్టుబడి సహాయం, వంటి అంశాలవారీగా గ్యారెంటీలు అందని బాధితుల వివరాలను తీసుకోనుంది. మూసీ, హైడ్రా, తెలంగాణ ఉద్యమకారులు, ఫార్మాసిటీ, పోలీస్ దౌర్జన్యాలు, ఆర్‌ఆర్ ట్యాక్స్ కమీషన్ల బాధితుల పేరుతో ఫిర్యాదులు అందుకోనుంది.

స్థానిక ఎన్నికలే టార్గెట్

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- నేడు కాంగ్రెస్ ప్రజాపాలనపై చార్జిషీట్ విడుదల : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా నిర్మాణాత్మకంగా ముందుకెళ్లాలనీ, ఉద్యమాలకు రూపకల్పన చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత ఎన్నికలపై వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలున్నాయనీ ప్రధాని మోడీ చెప్పారనీ, ఆయన ఇచ్చిన ధైర్యంతో ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ పదేండ్లు కేసీఆర్ కుటుంబపాలనలో దోపిడీకి గురైందనీ, రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన పోవాలని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆ ప్రభుత్వమూ బీఆర్ఎస్ బాటలోనే పోతున్నదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి, జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అందిస్తోందని వివరించారు. గ్రామపంచాయతీలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా నిధులివ్వడంలేదని విమర్శించారు. కేంద్రం ఇస్తున్న 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో పంచాయతీల్లో పాలన నడుస్తున్నదని చెప్పారు. బూత్ స్థాయి నుంచి మంచి నాయకత్వం రావాలనీ, మంచి కమిటీలు ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. నిరుద్యోగులకు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ ఏమైందనీ, కొత్త నోటిఫికేషన్లు ఏవని ప్రశ్నించారు. గత ప్రభుత్వ నోటిఫికేషన్లను చూపెట్టి తామే ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 9 నాడే అన్న రుణమాఫీ నేటికీ పూర్తికాలేదన్నారు. పింఛన్ల పెంపు హామీ ఏమైందని నిలదీశారు. రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల ఊసేలేదని విమర్శించారు.



బిజినెస్

నవంబర్‌లో రూపాయి అత్యంత పేలవం

- 0.5 శాతం క్షీణత



న్యూఢిల్లీ : తమ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రూపాయి విలువను అమాంతం పెంచుతామని.. డాలర్‌కు సమానంగా రూపాయి విలువ చేస్తామని.. రూపాయి కరెన్సీల కోసం విదేశాలు లైన్ కట్టాలని నరేంద్ర మోడీ 2013లో చేసిన ప్రచార అర్భాటాలకు ప్రస్తుత పరిస్థితికి పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో అయితే రూపాయి విలువ అత్యంత పేలవంగా నమోదయ్యింది. ఈ ఒక్క నెలలోనే 0.5 శాతం విలువ కోల్పోయింది. అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత డాలర్ విలువ మరింత పెరగడం, భారత మార్కెట్ల నుంచి భారీగా విదేశీ పోర్ట్‌ఫోలియో నిధులు తరలిపోవడంతో గడిచిన ఎనిమిది నెలల్లో ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి విలువ పడిపోయింది. శుక్రవారం నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.48కు పరిమితమయ్యింది. అక్టోబర్ ముగింపు నాటికి రూపాయి విలువ 82.71గా ఉంది. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు 2014లో డాలర్‌తో రూపాయి విలువ 60లోపే ఉండటం విశేషం.

మాస్టర్ ట్రస్ట్ నుంచి 'అగ్నిక్' ట్రేడింగ్ యాప్

హైదరాబాద్ : వినియోగదారులు సులభంగా ట్రేడింగ్ చేసుకునేందుకు వీలుగా యూజర్ ఫ్రెండ్లీ ట్రేడింగ్ యాప్ 'అగ్నిక్‌ను ఆవిష్కరించినట్లు మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ హోల్‌టైం డైరెక్టర్ సిఎ జషన్ అరోరా తెలిపారు. ఈ యాప్ ట్రేడింగ్, ఇన్వెస్టింగ్‌కు అత్యంత అనుకూలంగా ఉంటుందన్నారు. దేశంలో రిటైల్ ఇన్వెస్టర్ బేస్ వేగంగా వృద్ధి చెందుతుందన్నారన్నారు. ఎన్ఎస్ఇ రిపోర్ట్ ప్రకారం ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాల్లో ఇన్వెస్టర్లు 52 శాతం పెరిగారన్నారు. ఈ డిమాండ్ తమ అగ్నిక్‌కు ఉపయోగపడనుందన్నారు. ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ వివిధ రకాల పెట్టుబడి కోసం పేపర్‌లెస్ ఇకెవైసి ప్రక్రియ ద్వారా ఉచిత డిమ్యాట్ ఖాతాను అందిస్తున్నామన్నారు.

అవివా ఇండియాకు రూ.90 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో రూ.90 కోట్ల లాభాలు సాధించినట్లు బీమా సంస్థ అవివా ఇండియా తెలిపింది. అదే సమయంలో అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) 13 శాతం పెరిగి రూ.14,636 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గ్రాస్ రిటెన్ ప్రీమియం (జిడబ్ల్యుపి) రూ.548 కోట్లుగా నమోదయ్యింది. ఈ కాలంలో 98.98 శాతం క్లెయిమ్‌ల చెల్లింపులు చేసినట్లు వెల్లడించింది. గతేడాది ఇదే కాలంలో రూ.63 కోట్ల లాభాలు నమోదు చేసినట్లు పేర్కొంది.

నాలుగు శాతం తగ్గిన చమురు ధర

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మరింత దిగివచ్చాయి. గడిచిన ఐదు రోజుల్లోనే ఏకంగా 4 శాతం తగ్గి శనివారం బ్యారెల్ ధర 73 డాలర్లుగా నమోదయ్యింది. ఇజ్రాయిల్, హెజ్బుల్లా వివాదం నెమ్మదించడం, సరఫరా ప్రమాదాలపై ఆందోళన తగ్గడం, 2025 సరఫరాను పెంచనున్నట్లు పెట్రోలియం ఎగుమతుల ఆర్గనైజేషన్ ఒపెక్ సంకేతాలు చమురు ధర తగ్గడానికి కారణమని నిపుణులు భావిస్తున్నారు. వారాంతం రోజున చమురు ధర 34 సెంట్లు లేదా 0.46 శాతం తగ్గి 72.94 వద్ద ముగిసింది. వారంలో 3.1 శాతం తగ్గగా.. ఐదు రోజుల్లో 4.8 శాతం దిగివచ్చింది.

మల్లారెడ్డి విద్యాసంస్థలపై సీబీఐ విచారణ జరపాలి

- సీట్లను బ్లాక్ చేసిన యాజమాన్యాలను అరెస్టు చేయాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యాసంస్థలపై సీబీఐ, ఈడీ విచారణ జరపాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 12 ప్రయివేట్ మెడికల్ కళాశాల్లో పీజీ మెడికల్ సీట్లను బ్లాక్ చేసి మూడింతల ఫీజుకు అమ్ముకుని మనీ ల్యాండరింగ్‌కు యాజమాన్యాలు పాల్పడ్డాయని విమర్శించారు. 2022లో ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మట్వాడ పోలీస్ స్టేషన్‌లో కేసును స్వీకరించి ఈడీ కేసులు నమోదు చేసిందని తెలిపారు. మల్లారెడ్డి, చల్మెడ, ఎంఎన్ఆర్ ప్రయివేట్ మెడికల్ కళాశాలల ఆస్తులను అటాచ్ చేస్తూ ఈడీ నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. మరో తొమ్మిది ప్రయివేట్ కళాశాలపై కూడా విచారణ జరిపించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారి తరఫున ఏవోలను, సంబంధంలేని వారిని విచారణకు పంపుతున్నారని తెలిపారు. వారిని కాకుండా యాజమాన్యాలనే విచారించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీ కేటగిరీ ఎన్ఆర్ఐ సీట్లు, యాజమాన్య సీట్లకు వసూళ్లు చేసిన ఫీజులపై కూడా సీబీఐ, ఈడీలతో విచారణ జరిపించాలని కోరారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి యూజీసీ హోదా కల్పించాలని తెలిపారు. విశ్వవిద్యాలయంగా ప్రకటించి కాలేజీగా కొనసాగించడం వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశముందని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి మహిళా విశ్వవిద్యాలయానికి హోదా కల్పించాలని కోరారు.

మరో రైతుపై పులి దాడి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఆసిఫాబాద్-కుమురం భీం జిల్లాలో పులి ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పులి దాడిలో కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మొర్లే లక్ష్మి మృతిచెంది 24గంటలు గడవకముందే సిర్పూర్(టి) మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన రైతు రౌతు సురేష్‌పై దాడి చేసింది. రైతు పత్తి చేనులో ఎడ్లను కట్టేస్తుండగా వెనుక నుంచి పులి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం 9గంటల సమయంలో సురేష్ భార్య సుజాత పత్తి ఏరడానికి చేనులోకి వచ్చింది. సురేష్ కొంత సేపటికి ఎడ్ల బండి మీద వచ్చాడు. ఎడ్లను కట్టేస్తున్న సమయంలో ఎడ్లు బెదిరిపోయాయి. కొంత దూరంలో ఉన్న సుజాత అడవి పందులు వచ్చాయని అనుకుంది. కానీ సురేష్ గట్టిగా అరవడంతో వెనుక నుంచి పులివచ్చి మెడపై పంజా వేసింది. వెంటనే కింద పడ్డాడు. సుజాత బండరాళ్లను పులిపై విసరడంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది. పులి వెళ్లిపోయిన తర్వాత కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వగా, గ్రామస్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి సురేష్‌ను సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు పంపించారు. ఆయన ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పులి భయం ఉందని నియోజకవర్గ ప్రజలు గగ్గోలు పెడుతున్నా అధికారుల్లో ఎటువంటి చలనమూ లేకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులిని వెంటనే బంధించి తడోబా పులుల సంరక్షణ ప్రాంతానికి తరలించాలని కోరారు. పులి దాడిలో గాయపడిన రైతుకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

రైల్వే లైన్లలో మార్పులు.. చేర్పులు

ఫలించనున్న ఎంపీ రామసహాయం కృషి

- పాలేరు నియోజకవర్గం రెండు లైన్లూ చేంజ్
- ప్రత్యామ్నాయ మార్గాలను సూచించిన ఎంపీ
- డోర్నకల్- వెన్నారం, మన్నెగూడెం- మరిపెడ, మోతే లైన్‌కు ప్రతిపాదనలు
- రైల్వేబోర్డు చైర్మెన్ నుంచి సానుకూల స్పందన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ప్రతిపాదనలకు రైల్వేబోర్డు చైర్మెన్, సీఈవో సతీష్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుంచి వెళ్లే రెండు రైల్వే లైన్‌లను మార్చేందుకు అంగీకరించినట్టు తెలుస్తోంది. జిల్లా మీదుగా వెళ్లే మార్గాన్ని ఎంపీ సూచన మేరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్- వెన్నారం, మన్నెగూడెం- మరిపెడ, సూర్యాపేట జిల్లా మోతే మీదుగా ఏర్పాటు చేసేందుకు అంగీకరించినట్టు సమాచారం. పాలేరు నియోజకవర్గంలో స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ (సుడా) పరిధిలో సారవంతమైన, రూ.కోట్ల విలువ చేసే భూముల్లో నుంచి రైల్వే మార్గాలను ఏర్పాటు చేస్తే ప్రజలు ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుందని ఎంపీ వివరించారు. ఈ రైల్వే మార్గాలపై ఎప్పటి నుంచో అభ్యంతరాలు ఉన్నాయి. ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు ఉన్నప్పటి నుంచి ఈ మార్గాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే జాతీయ రహదారులు, గ్రీన్‌ఫీల్డ్ హైవే, మూడో రైల్వేలైన్, సీతారామ ప్రాజెక్టు కాల్వల కోసం విలువైన భూములను వేలాది ఎకరాలు సేకరించారు. ఈ క్రమంలోనే మరో రెండు రైల్వేమార్గాలను సైతం నియోజకవర్గం నుంచే ఏర్పాటు చేస్తే ఖమ్మం రూరల్ మండలంలోని విలువైన భూములను రైతులు కోల్పోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) పలుమార్లు ఆందోళనలు నిర్వహించింది. వినతిపత్రాలూ సమర్పించింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. డోర్నకల్- గద్వాల రైల్వేలైన్ పూర్తిగా నియోజకవర్గం నుంచే వెళ్లనుండటంతో ఈ మార్గాన్ని మార్చాల్సిందేనని ఎంపీ, స్థానికుల నుంచి డిమాండ్‌లు రావడంతో మార్పులకు ఓకే చెప్పినట్టు తెలుస్తోంది.

మరిపెడ- మోతె మీదుగా తగ్గనున్న దూరభారం

డోర్నకల్- మిర్యాలగూడ (జాన్‌పహాడ్) నూతన రైల్వేలైన్‌ను పాలేరు నియోజకవర్గం నుంచి కాకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపీ సూచించారు. దీన్ని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ మండల కేంద్రం నుంచి సూర్యాపేట జిల్లా మోతే మీదుగా ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల మొత్తం 124 కి.మీటర్లలో 19కి పైగా కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. భూసేకరణ వ్యయం తగ్గడంతోపాటు రైల్వేలైన్ నిర్మాణ ఖర్చు కూడా ఆదా అవుతాయి.

ఖరీదైన భూములు మిగులుతాయి

సుడా పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల్లో అత్యంత విలువైన భూముల్లో నుంచి ఈ రైల్వేలైన్‌లు వెళ్తే తీరని నష్టం జరిగేది. ఇక్కడ ఎకరం కోటి రూపాయల నుంచి మూడు కోట్లకు పైగానే ఉంది. ఈ మార్గాలను మార్చడం ద్వారా తక్కువ పరిహారం.. తక్కువ దూరంతో రైల్వేలైన్ ఏర్పాటు అవుతుంది. దీనివల్ల సారవంతమైన, ఖరీదైన భూములు మిగులుతాయి. రియల్ వ్యాపారం, ఉద్యాన పంటలకు నిలయంగా ఉన్న ఖమ్మం రూరల్ మండలంలోని భూములు మిగలడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రభుత్వానికి సైతం పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా అవుతాయని అధికారిక వర్గాల సమాచారం.

రైల్వేబోర్డు చైర్మెన్ సానుకూలత

కొత్త రైల్వేమార్గాలతో ప్రజలకు జరిగే ఇబ్బందులతో పాటు రైల్వేశాఖకు అధికంగా వ్యయం వచ్చే విషయమై రైల్వేబోర్డు చైర్మెన్, సీఈవోల దృష్టికి తీసుకెళ్లాను. వారు సానుకూలంగా స్పందించారు. కొత్త రైల్వేలైన్ ముఖ్యంగా పాలేరు నియోజకవర్గ వాసులకు తీరని నష్టం చేస్తుందని వివరించాను. పాలేరు ప్రజల అభ్యంతరాలనూ ఆయన దృష్టికి తీసుకుపోయాను. గతంలో ప్రతిపాదించిన రైలుమార్గంలో మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ లైన్‌కు బదులు నేను సూచించిన డోర్నకల్-వెన్నారం, మరిపెడ- మన్నెగూడెం లైన్‌లను నిర్మిస్తామని చైర్మెన్ చెప్పారు. ఈ హామీ నెరవేరితే ఖమ్మం జిల్లాలోని విలువైన భూములు, నివాస స్థలాలు, వెంచర్లు, ఇండ్లు, ప్లాట్లు మిగులుతాయి.

- రామసహాయం రఘురాంరెడ్డి, ఖమ్మం ఎంపీ

ఇటలీలో కార్మికవర్గం కన్నెర్ర

- మెలోనియా బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాపిత సమ్మె



రోమ్ : ఇటలీలో కార్మిక వర్గం అపూర్వమైన సమ్మె చేసింది. పచ్చి మితవాది మెలోనియా ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా ఇటలీలోని కార్మిక సంఘాలన్నీ కలసి శుక్రవారం 8 గంటల సార్వత్రిక సమ్మె చేశాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె వల్ల దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు స్తంభించిపోయాయి. స్కూల్స్, ఆస్పత్రులు, స్థానిక రవాణాకు తీవ్ర అంతరాయమేర్పడింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుండడం, తక్కువ వేతనాలు, ప్రజా సేవలను నిర్వీర్యం చేయడం వంటి చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. దేశంలో వేతనాలు తక్కువగా ఉండడం వల్ల చాలా మంది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారని, దీని వల్ల హెల్త్ కేర్ సెక్టార్‌లో నర్సుల కొరత తీవ్రంగా ఉందని రోమ్‌కు చెందిన కార్యకర్త అన్నా సల్నా చెప్పారు. సిబ్బంది తక్కువగా ఉన్నారని ఒకరికి రోజుకు రెండు మూడు షిఫ్టులు వేస్తున్నారని అన్నారు.

యువతులు, బాలికల్లో అధికంగా హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్లు !

- అందుబాటుల్లో లేని చికిత్సలు, ముందస్తు నివారణ చర్యలు
- యునిసెఫ్ నివేదిక వెల్లడి

న్యూయార్క్ : యువతులు, బాలికల్లో గతేడాది అత్యధికంగా హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్లు సోకడం పట్ల ఐక్యరాజ్య సమితి బాలల నిధి (యునిసెఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. వారికి చికిత్స అందుబాటులో వుండడం లేదని, పైగా ఈ ఇన్ఫెక్షన్లు సోకకుండా ముందస్తు నివారణ చర్యలు కూడా లేవని హెచ్చరించింది. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యునిసెఫ్ ఒక నివేదికను విడుదల చేసింది. 2023లో 15 నుండి 19ఏళ్ళ లోపు వయస్సు గల వారిలో 96 వేల మంది బాలికలకు, 41 వేల మంది బాలురకు హెచ్‌ఐవి సోకిందని ఆ నివేదిక పేర్కొంది. అంటే యుక్త వయస్సుకు వచ్చిన బాలికల్లో ప్రతి 10 మందిలో ఏడుగురు ఈ మహమ్మారి బారిన పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చింది. సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతంలో, ఈ సంఖ్య ప్రతి పది మందిలో 9గా వుంది. 2023లో దాదాపు 13 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడ్డారని యుఎన్ఎయిడ్స్ సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. వారిలో ఎయిడ్స్ కారణాలతో 6.3 లక్షల మంది మరణించారని తెలిపింది. 2030 కల్లా ప్రజారోగ్యానికి ముప్పుగా వున్న ఎయిడ్స్‌ను నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన దాని కన్నా మూడు రెట్లు ఎక్కువ మంది ఈ వ్యాధి బారిన పడ్డారని యునిసెఫ్ అసోసియేట్ డైరెక్టర్ అనురిత బెయిన్స్ తెలిపారు.

సాధించాల్సిన లక్ష్యాలు మిగిలేవున్నాయి ..

కొత్త హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్లను, ఎయిడ్స్ సంబంధిత మరణాలను తగ్గించడంలో భారత్ కొంత మేరకు పురోగతి సాధించినా సాధించాల్సింది ఇంకా చాలా ఉందని ఎయిడ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా పేర్కొంది. పురోగతి కనిపిస్తున్నప్పటికీ నిధులు, విరాళాలు తగ్గుతున్నందున ఈ కృషిని నిలకడగా కొనసాగించడానికి అవరోధాలు ఎదురవుతున్నాయని పేర్కొంది.

నీటిపారుదల శాఖలో ఎక్స్‌టెన్షన్లకు చెక్

- సీఎంకు సంఘాల కృతజ్ఞతలు

నవతెలంగాణ-హైదరాబాద్

నీటి పారుదల శాఖలో ఎక్స్‌టెన్షన్లకు చెక్ పెట్టినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి ఆయా ఉద్యోగ సంఘాల నాయకత్వం కృతజ్ఞతలు తెలియజేసింది. మాజీ ఈఎన్సీ నాగేంద్రరావుకు మళ్ళీ రెండో విడత ఎక్స్‌టెన్షన్ ఆపేసినందుకు అభినందనలు చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణ రాష్ట్రంలో గానీ తొలిసారిగా నీటి పారుదల శాఖలో ఎక్స్‌టెన్షన్‌లో ఒక్క ఉద్యోగి లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఎంతో కాలం నుంచి ఇంజినీర్లకు ప్రమోషన్లల్లో లబ్ది కలిగిస్తున్నందుకు, ప్రమోషన్లతో ఏర్పడ్డ ఖాళీలను తెలంగాణ నిరుద్యోగులతో భర్తీ చేసి హామీలను అమలు చేసినందుకుగాను ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి గోపాల్ కృష్ణ, తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఇరిగేషన్ డిప్లొమా ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

చట్టబద్ధంగా స్వచ్ఛంద మరణం !

- మరణ సహాయ బిల్లును ఆమోదించిన బ్రిటన్ ఎంపీలు

లండన్ : దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతూ, జీవించే ఇచ్ఛ లేక కుటుంబానికి భారంగా తయారయ్యామని బాధపడేవారు తమ జీవితాలను అంతమొందించుకోవడానికి సాయపడే మరణ సహాయ బిల్లు (కారుణ్య మరణాలు)ను బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు ఆమోదించారు. అయితే ఇది తొలి అడుగు మాత్రమే. ఈ బిల్లుకు సూత్రప్రాయ ఆమోదమే లభించింది. దీనిపై తుదిగా ఓటింగ్ జరగడానికి ముందుగా మరింత కూలంకష పరిశీలన జరగనుంది. ఈ బిల్లు 330-275 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. నైతిక విలువలు, విశ్వాసాలు, చట్టాలు, నిబంధనలు ఇలా పలు అంశాలపై సుదీర్ఘంగా గంటల తరబడి చర్చ సాగింది. అప్పుడప్పుడూ భావోద్వేగాలు కూడా చోటు చేసుకున్నాయి. శారీరక బాధలను నివారిస్తూ, గౌరవప్రదంగా చనిపోవడానికి ఈ బిల్లు మద్దతిస్తుందని దీన్ని సమర్ధించేవారు అంటున్నారు. కాగా ఈ చర్య వల్ల వికలాంగులు, వృద్ధులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ముప్పును ఎదుర్కొంటారని, తమపై భారాన్ని వదిలించుకోవడానికి లేదా డబ్బును ఆదా చేసుకోవడానికి కుటుంబ సభ్యులే వారిని అంతమొందిస్తారని ఈ బిల్లును వ్యతిరేకించే వారు వాదిస్తున్నారు. 18 ఏళ్ళు దాటి భయంకరమైన జబ్బులతో సుదీర్ఘంగా బాధపడుతున్నవారెవరైనా ఈ బిల్లు కింద స్వచ్ఛంద మరణాన్ని ఎంచుకోవచ్చు. తమ జీవితాలను అంతమొందించుకోవడమెలా అనే విషయంపై వీరికి సూచనలు అందించడమే ఈ బిల్లు లక్ష్యంగా వుంది. జీవన్మరణాల మధ్య గల చాయిస్ గురించి మనం మాట్లాడుకోవడం లేదని, బాధలతో చనిపోవాలనుకుంటున్నవారు ఎలా చనిపోవాలో చెప్పాలనుకుంటున్నామని ఈ బిల్లును ప్రతిపాదించిన కిమ్ లీడ్‌బీటర్ అన్నారు.

పాలస్తీనియన్లకు వెల్లివిరిసిన సంఘీభావం

- పాలస్తీనా అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవ సందర్భంగా పలు దేశాల్లో ర్యాలీలు



లండన్/టెహ్రాన్: పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియజేయడం కోసం ఐక్యరాజ్య సమితి నవంబరు29 వ తేదీని ప్రపంచ సంఘీభావ దినంగా 1977లో ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి యేటా ఈ సంఘీభావ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాపితంగా జరుపుకుంటున్నారు. ఈ ఏడాది సంఘీభావ దినోత్సవ సందర్భంగా క్యూబా, ఇరాన్, వెనిజులా, ఆఫ్రికా తదితర దేశాల్లో వేలాది మంది వీధుల్లోకి వచ్చి పాలస్తీనీయులకు సంఘీభావంగా నిలిచారు. సంఘీభావ దినం సందర్భంగా శాంతిని కోరుకునే వివిధ సంఘాలతో కూడిన కూటమి కార్యకర్తలు ప్రపంచ వ్యాపితంగా ర్యాలీలు, సభలు, సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఇజ్రాయిల్ గాజాలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని వారు దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. యుద్ధానికి వెంటనే నిలిపివేయాలని, బందీలను తిరిగి అప్పగించాలని కోరుతూ ఇజ్రాయిల్ అంతటా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలకు శాంతి ఒకార్యకర్తలతోబాటు ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ సారథ్యం వహించింది. క్యూబా అధ్యక్షుడు మిగుయెల్ డియాజ్ కానెల్ ఎక్స్‌లో పోస్టు పెడుతూ గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ చేస్తున్న ప్రతి దాడి అనేక మంది అమాయక పౌరుల ప్రాణాలను తీస్తుందని అన్నారు. ఐరాస చీఫ్ గుటెరస్ మాట్లాడుతూ, పాలస్తీనాకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. పాలస్తీనా శరణార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ప్రపంచం చాలా కాలంగా ఈ శరణార్థుల సంక్షోభాన్ని పరిష్కరించకుండా అలా వదిలేసిందని ఆయన వాపోయారు.

లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో విశ్వభారతి కళాశాల విద్యార్థిని ప్రతిభ

- రెండు బంగారు పతకాలు కైవసం



నవతెలంగాణ-హైదరాబాద్

విశ్వభారతి జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎంఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న వంగల కీర్తికా రెడ్డి లాన్‌టెన్నిస్‌లో తన ప్రతిభను చాటారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నవంబరు 28న జరిగిన లాన్ టెన్నిస్ టోర్నమెంట్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-17లో ఆమె రెండు బంగారు పతకాలను సాధించారు. డిసెంబర్ 3న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగే 68వ జాతీయ లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కూడా కీర్తికారెడ్డి చోటు సంపాదించారు. ఈ సందర్భంగా విశ్వభారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల చైర్మెన్, జీ.ఎస్ రాజు విద్యార్థిని కీర్తికారెడ్డిని సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీర్తికారెడ్డి జాతీయ టోర్నమెంట్‌లో గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, డైరెక్టర్ షణ్ముఖ, కళాశాల సిబ్బంది పాల్గొని కీర్తికకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

రైతు బంధు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర

- మాజీమంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాగుకు పెట్టుబడి సాయం అందించి, రైతులకు భరోసా కల్పించిన రైతు బంధు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ. 500 బోనస్సే మేలంటూ రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొనడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశారని చెప్పారు.

ఆ లెక్కన చూసుకుంటే రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ. 26 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు బీటీఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూటీఎస్ నుంచి పోటీ చేస్తున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) మద్దతు ప్రకటించింది. శనివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి వెంకట్‌రెడ్డి, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి సమక్షంలో బీటీఏ మద్దతు లేఖను పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డికి అందజేసింది. పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని బీటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె చైతన్య, ఎం గంగరాజు, వర్కింగ్ ఎం సంతోష్‌నాయక్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో జంగం శ్రీశైలం, బొంద రాజ్‌కుమార్, తిరుపతి, సాయి మౌర్య, చెవ్వ లింగం, నీరడి సాయిలు, సాగర్, బి పవార్ తదితరులు పాల్గొన్నారు.

టీ కన్సల్ట్ సదస్సులో 117 ఒప్పందాలు

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీ కన్సల్ట్ ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో వివిధ కంపెనీలు, స్టార్టప్‌ల మధ్య 117 ఒప్పందాలు కుదిరాయని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. "ఆవిష్కర్తలతో పెట్టుబడుదారులను కలిపే సహకార సదస్సు-2024" పేరిట గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన సెమినార్‌ను శనివారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలసీ మేకర్లు, ఆవిష్కర్తలు, పరిశ్రమ నేతలు ఒకే వేదికపైకి రావడం పరస్పర అవగాహనకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఐటీ రంగంలో పనిచేస్తున్న ప్రతిభావంతులను 63 దేశాల్లోని సంస్థలతో అనుసంధానం చేయడం గొప్ప కార్యక్రమమని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, మధ్యప్రదేశ్ పబ్లిక్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి, పరిశమల శాఖ జాయింట్ డైరెక్టర్ సురేశ్ సంగా, టీ కన్సల్ట్ సంస్థ వ్యవస్థాపకులు సందీప్ మక్తాల తదితరులు పాల్గొన్నారు.